ఈనాడు
పెద్దపల్లి
సోమవారం 28 ఆగస్టు 2017 16 పేజీలు

వసతిగృహాలకు మంచి రోజులొచ్చాయ్..!

- అయిదేళ్ల తర్వాత మౌలిక వసతుల కల్పన
- విద్యుత్తు వెతలు తీర్చేందుకు ఇన్వర్టర్ల పంపిణీ
- అంతర్జాలంలో వివరాల నమోదుకు కంప్యూటర్లు


సరఫరాకు సిద్ధంగా ఉన్న సామగ్రి

☛ స్నానాలు చేసేందుకు వరస క్రమంలో నిరీక్షణ.. .తెల్లారితే పరీక్ష ఉంటే రాత్రంతా విద్యుత్తు లేక జాగరణ...భోజనం చేసేందుకు ఇంటి నుంచే పల్లెం...గ్లాసు తీసుకురావడం.

- ఇది ఓ విద్యార్థి ఆవేదన

☛ సిబ్బంది ఊరురా తిరిగినా ప్రవేశాలు తీసుకునేందుకు వెనకడుగు. గత ఏడాది చేరిన విద్యార్థి తర్వాత ఏడాదిలో ఉండటం లేదు...తల్లిదండ్రులను కలిసి పంపించాలని ప్రాధేయపడినా ఫలితం లేదు... పెట్టెలు ఉంటే దుప్పట్లు ఉండవు.

-ఇది ఓ వసతి గృహం సంక్షేమ అధికారి అసంతృప్తి.

పెద్దపల్లి కలెక్టరేట్, న్యూస్‌టుడే: సంక్షోభంలో చిక్కిన వసతిగృహాలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం పకడ్బందీగా చర్యలు చేపట్టింది. ఒకప్పుడు విద్యార్థులతో అలరారిన వసతి గృహాలకు పూర్వవైభవం తీసుకొచ్చేందుకు కార్యాచరణ ప్రణాళికలు రూపొందించింది. తగ్గిపోతున్న విద్యార్థుల ప్రవేశాలను పెంచేందుకు సన్నబియ్యంతో పౌష్టికాహారం అందిస్తోంది. ఐదేళ్ల తర్వాత విద్యార్థులు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యల పరిష్కారానికి మోక్షం లభించింది. సమస్యలు లేని వసతి గృహాలుగా తీర్చిదిద్దేందుకు నిధులను కేటాయించింది. విద్యుత్తు వెతలు తీర్చేందుకు ప్రతి సంక్షేమ వసతి గృహానికి ఇన్వర్టర్లు పంపిణీ చేయనున్నారు. జిల్లా వెనకబడిన తరగతుల సంక్షేమ అధికారులు వసతి గృహాలకు సామగ్రి పంపిణీ చేసేందుకు రూ.16.93 లక్షలతో కొనుగోలు చేసి పంపిణీకి సన్నాహాలు చేస్తున్నారు.

అరకొర వసతులే

జిల్లా వ్యాప్తంగా 13 వసతి గృహాలు ఉండగా వీటిల్లో తక్కువ విద్యార్థుల నమోదు ఉన్న కమాన్‌పూర్ వసతిగృహాన్ని సమీపంలోని ఎస్సీ వసతి గృహంలో విలీనం చేశారు. జిల్లాలో మూడు నుంచి పదో తరగతి వరకు రామగుండం, జూలపల్లి, పోస్టుమెట్రిక్‌లో మంథని, గోదావరిఖని, పెద్దపల్లిలో బాలికలు, ప్రీ మెట్రిక్‌లో విభాగంలో ఓదెల, సుల్తానాబాద్, పెద్దపల్లి, ధర్మారం, పోస్టుమెట్రిక్ విభాగంలో గోదావరిఖని, పెద్దపల్లి, మంథని ప్రాంతాల్లో బాలుర వసతిగృహాల్లో సుమారు 1300 మంది వరకు విద్యార్థులు కొనసాగుతున్నారు. జిల్లాలోని పలు వసతి గృహాల్లో అరకొర సమస్యలతో విద్యార్థులు కాలం వెళ్లదీస్తున్నారు.

ఆర్థికభారం తప్పించేందుకు..!

వసతిగృహాల్లో చేరేందుకు విద్యార్థులు గచ్చునేల కావడంతో దుప్పట్లు లేక ఇక్కట్లు పడుతున్నారు. ఒకప్పుడు వసతి గృహాల్లో ప్రవేశం కావాలంటే అధికారులు, ప్రజాప్రతినిధుల పలుకుబడితోనే ఉండేది. అలాంటి రోజు రోజుకు ప్రవేశాలు పడిపోతుండటంతో ప్రభుత్వం మౌలిక వసతుల కల్పనపై దృష్టిసారించింది. విద్యార్థులకు ఆర్థికభారం తప్పించేందుకు అవసరమైన సామగ్రి కొనుగోలు చేసేందుకు నిర్ణయించారు. సమస్యలు పరిష్కరిస్తే ప్రయోజనం ఉంటుందనే ఆశయంతో నిధులను కేటాయించింది. సరిగ్గా ఐదేళ్ల తర్వాత విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు, పాఠశాలకు వెళ్లేందుకు సంచులు, చెప్పుల జతలు సమకూర్చేందుకు కొనుగోలు చేసి పంపిణీ చేసేందుకు సిద్ధం చేస్తున్నారు.

కరెంట్ వెతలు దూరం..పక్కాగా లెక్కల వివరాలు

వసతిగృహాల్లో బోగస్ విద్యార్థుల నమోదుతో ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగమవుతోంది. విద్యార్థుల నమోదులో వ్యత్యాసం ఉంటుంది. సరుకుల మిగతా2లో..

గోదావరిఖనిలో వ్యక్తి దారుణ హత్య


హత్యకు గురైన శ్రీనివాస్ (ఇన్‌సెట్‌లో) పాత చిత్రం

గోదావరిఖనిలో ఆదివారం ఓ వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. పట్టణంలో గతంలో జరిగిన పలు హత్య కేసుల్లో ప్రధాన నిందితునిగా ఉన్న ఆరుకోళ్ల శ్రీనివాస్(40) అలియాస్ బుగ్గల్ శీనును ప్రత్యర్థులు కత్తులు, వేట కొడవళ్లతో నరికి చంపారు. ఏడేళ్ల కిందట కానిస్టేబుల్ ఎర్రగోళ్ల రమేశ్ హత్య కేసులో ప్రధాన నిందితునిగా ఉన్న శ్రీనివాస్‌పై మరికొన్ని హత్య కేసులూ ఉన్నాయి. ఓ భూమికి సంబంధించిన వ్యవహారంలో తలదూర్చడం వల్లనే అతడు హత్యకు గురైనట్లు భావిస్తున్నారు.

-వివరాలు 7లో..

భూ మాఫియా@ కోల్‌బెల్టు


- పెరుగుతున్న దందాలు.. హత్యలకు దారి తీస్తున్న వివాదాలు

న్యూస్‌టుడే, గోదావరిఖని: భూ దందాలు హత్యలకు దారి తీస్తున్నాయి. కోల్‌బెల్టులో భూ వివాదాలు మాఫియా సంస్కృతిని పెంచి పోషిస్తున్నాయి. భూముల విలువ పెరగడంతో వాటిని అడ్డదారుల్లో స్వాధీనం చేసుకునేందుకు కొంత మంది గ్యాంగులుగా ఏర్పడి దందాలు సాగిస్తున్నారు. దీంతో నిజమైన భూ హక్కుదారుడు దందాలు చేసే వారికి భయపడి వదుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ముఖ్యంగా కోల్‌బెల్టు విస్తరించి ఉన్న గోదావరిఖనితో పాటు మంచిర్యాలకు సంబంధించిన భూముల వివాదాల్లో గోదావరిఖనిలో హత్యలు చోటు చేసుకుంటున్నాయి. ఏడాది క్రితం కాంగ్రెస్ సీనియర్ నాయకులు దార వీరస్వామిని భూమి వివాదంలోనే రౌడీషీటర్ హత్య చేశాడు. తాజాగా మంచిర్యాలకు సంబంధించిన భూవివాదంలో రౌడీషీటర్ హత్యకు గురయ్యాడు.

కోల్‌బెల్టు ప్రాంతంలో పలుకుబడి, పోలీసుల అండ ఉన్న కొంత మంది భూ వివాదాల్లో తలదూరుస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఎదుటి పార్టీ మిగతా2లో..


వడివడిగా భగీరథ!

- ఉమ్మడి జిల్లాలో 75 శాతం పనులు పూర్తి
- జనవరి 1న నీళ్లిచ్చేందుకు కసరత్తు



న్యూస్‌టుడే, పెద్దపల్లి

ముఖ్యమంత్రి ఆదేశాలకు అనుకూలంగా కరీంనగర్ ఉమ్మడి జిల్లా పరిధిలో మిషన్ భగీరథ పనులు వేగం పుంజుకోనున్నాయి. జనవరి 1 నాటికి మిషన్ భగీరథ ద్వారా చేపట్టే పనులను పూర్తి చేసి గ్రామీణ ప్రాంతాలకు నీరివ్వడానికి కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే 75 శాతం పనులు పూర్తయ్యాయి. గ్రామీణ నీటి పారుదల శాఖ చేపట్టే పనులతో సంబంధం లేకుండా రూ.6,170 కోట్లతో చేపట్టే భగీరథ పనులు మాత్రం వేగవంతం చేయనున్నారు. ఈ పనుల తీరుపై 'న్యూస్‌టుడే' కథనం..



బ్రాహ్మణపల్లిలో పూర్తయిన నీటి ట్యాంకు

"ప్రజలకు సురక్షిత తాగునీరు ఇవ్వడం.. మన రాష్ట్ర గౌరవానికి సంబంధించిన అంశం.. ఈ డిసెంబర్‌లోగా పనులు పూర్తి చేయాలి. 2018 జనవరి 1న కొత్త సంవత్సర కానుకగా గ్రామీణ ప్రజలకు తాగునీరు అందివ్వాలి."

- 24న అధికారుల సమీక్ష సమావేశంలో సీఎం కేసీఆర్




ముర్‌మూర్‌లో నిర్మాణం పూర్తయిన నీటిశుద్ధి కేంద్రం

కరీంనగర్ ఉమ్మడి జిల్లా పరిధిలో రూ. 6,170 కోట్లతో మిషన్ భగీరథ పనులు కొనసాగుతున్నాయి. ఆరు వాటర్‌గ్రిడ్‌ల పరిధిలో 2,247 గ్రామాల్లో పనులు కొనసాగుతున్నాయి. రూ.3,200 కోట్లతో పనులు చేపట్టేందుకు గుత్తేదారులతో ప్రభుత్వం ఒప్పందం కుదర్చుకోగా రూ.2100 కోట్లు ఖర్చు చేశారు. డిసెంబర్ నాటికల్లా మిగిలిన నిధులు ఖర్చు చేసి సీఎం కేసీఆర్ ప్రకటించిన లక్ష్యం చేరుకోవాల్సి ఉంది. మరో రూ.2970 కోట్లతో పైపుల కొనుగోలు, విద్యుత్తు సరఫరా పనులు, మోటార్ల కొనుగోలు వంటివి చేపట్టారు.

పైపులైను పనులపై దృష్టి

మిషన్ భగీరథ ద్వారా గ్రిడ్ పరిధిలోని పలు ప్రాంతాల నుంచి గ్రామాలకు పైపుల ద్వారా 5400 కి.మీ పరిధిలో నీరందించాల్సి ఉంది. దీనికి గాను ఇప్పటికే 4700 కి.మీ కోసం అధికారులు పైపులు కొనుగోలు చేసి 4 వేల కి.మీ మేర పైపులు వేయడం పూర్తి చేశారు. మరో 1000 కి.మీ పైగా పూర్తి చేయాల్సి ఉంది. ఈ పనులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించనున్నారు. ఇవి పూర్తయితేనే తాగునీరు సాఫీగా పంపించే మిగతా2లో

వడివడిగా భగీరథ!

(మొదటిపేజీ తరువాయి) అవకాశం ఉంది.

జలాశయాలు కీలకం

ఉమ్మడి జిల్లా పరిధిలోని 6 వాటర్ గ్రిడ్‌ల ద్వారా ఏటా 11 టీఎంసీల నీటిని తాగునీటికి పలు జలాశయాల్లో నుంచి వినియోగించుకుంటారు. వీటిలో కరీంనగర్, రామడుగు గ్రిడ్‌లోని 99 గ్రామాలు, ఎల్ఎండీ, హుజూరాబాద్ పరిధిలో 664 గ్రామాలకు దిగువ మానేరు జలాశయం నుంచి నీరందిస్తారు. మంథని, భూపాలపల్లి గ్రిడ్‌లో 347 గ్రామాలకు భీంపన్‌పూర్ రిజర్వాయర్ ద్వారా నీరందిస్తారు. పెద్దపల్లి, రామగుండం గ్రిడ్ పరిధిలో 248 గ్రామాలకు ఎల్లంపల్లి రిజర్వాయర్ నుంచి నీటిని వినియోగిస్తారు. సిరిసిల్ల, వేములవాడ, చొప్పదండి గ్రిడ్‌లో 466 గ్రామాలకు మధ్య మానేరు జలాశయం ద్వారా నీరు ఇస్తారు. కోరుట్ల, ధర్మపురి, జగిత్యాల గ్రిడ్ పరిధిలో 423 గ్రామాలకు శ్రీరాంసాగర్ ద్వారా నీరు అందివ్వడానికి పనులు జరుగుతున్నాయి.

ఇంటెక్ వెల్స్ నిర్మాణం పూర్తి

ముఖ్యమంత్రి పేర్కొన్నట్లుగా ఇంటెక్‌వెల్స్ నిర్మాణ పనులపై ప్రత్యేక దృష్టి సారించారు. సిరిసిల్లలోని ఆగ్రహారం, మంథనిలోని భీంపన్‌పూర్ వద్ద పనులు పూర్తయ్యే దశలో ఉన్నాయి. ఎనిమిది నీటిశుద్ధి కేంద్రాల పనుల్లో 80 శాతం ప్రగతిలో ఉన్నాయి. పెద్దపల్లిలోని ముర్‌మూర్, సిరిసిల్లలోని ఆగ్రహారం, మంథనిలోని కోలంపేట, కోరుట్లలోని డబ్బా, ధర్మారం, ఎలగందుల, ఎల్ఎండీ, కరీంనగర్ కార్పొరేషన్ల పరిధిలో పనులు జరుగుతున్నాయి. 41 సంపుల నిర్మాణం పనులకు 38 సంపులు పూర్తి కాగా మరో మూడు పనులు జరుగుతున్నాయి. ఉమ్మడి జిల్లాలోని 14 గుట్టల వద్ద భూమికి సమానంగా ట్యాంకుల నిర్మాణ పనుల్లో 14కు గాను 8 పూర్తయ్యాయి. పోరెడ్డిగుట్ట, వెలిచాల, బ్రాహ్మణపల్లి, రామప్పగుట్ట తదితర కొనసాగుతున్నాయి. 45 అతి పెద్ద రక్షిత నీటి రిజర్వాయర్ల పనులకు 24 పూర్తి కాగా, మరో 21 పనులు ప్రగతిలో ఉన్నాయి. ఈ వాటర్ గ్రిడ్ పనులకు విద్యుత్తు సరఫరాకు సంబంధించి 75 శాతం పనులు పూర్తికాగా 124 మోటార్లు అవసరం ఉన్నాయి. ఉత్పత్తి సంస్థలకు ఆర్డర్ చేశారు. వచ్చే నెలలో 12, ఆ తర్వాత దశలవారీగా నవంబర్ వరకు మోటార్లు తెప్పించి బిగించాలని కసరత్తు చేస్తున్నారు.



రుద్రారంలో పూర్తయిన ఇంటెక్‌వెల్

లక్ష్య సాధన దిశగా చర్యలు

- శ్రీనివాస్‌రావు, పర్యవేక్షక ఇంజినీరు

సీఎం ఆదేశాలకు అనుగుణంగా పనులు వేగవంతం చేస్తాం. భగీరథ ద్వారా అన్ని రకాల పనులు జరుగుతున్నాయి. నవంబర్ వరకు పూర్తి చేయించి డిసెంబర్‌లో తాగునీటి పైపుల ద్వారా ప్రయోగాత్మకంగా నీరు సరఫరా చేయడానికి చర్యలు తీసుకుంటాం.. గ్రామాల వరకు నీరందిస్తాం.

జిల్లా జట్ల ఎంపిక

సుల్తానాబాద్, న్యూస్‌టుడే: పెద్దపల్లి జిల్లా జూడో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 26న కరీంనగర్‌లో నిర్వహించిన జిల్లా జట్ల ఎంపికలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులు జిల్లా జట్లకు ఎంపికయ్యారని అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు రంజిత్‌కుమార్, మహేందర్‌లు తెలిపారు. వీరు సెప్టెంబర్ 1 నుంచి 3 వరకు సుల్తానాబాద్ శ్రీవాణి కళాశాలలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు.

బాలుర జట్టు: ఎస్.వంశీ, ఎస్.మహేందర్, కె.వినయ్, పి.రాజశేఖర్, దేవేందర్, ఎం.అనుదీప్, ఎం.మనోజ్ కుమార్

బాలిక జట్టు: పి.అనూష, ఎస్.సౌమ్య, కె.సోను, అశ్విత, కె.దీపిక, కె.శ్రావణి, ఎ.లావణ్య, బి.శ్రావణి, మైత్రి, ఆకాంక్ష, ఎం.హరికలు ఎంపికయ్యారు.

వసతిగృహాలకు మంచి రోజులొచ్చాయ్..!

(మొదటిపేజీ తరువాయి) పంపిణీలో అక్రమాలే. సంక్షేమ వసతి గృహానికి పంపిణీ చేసిన వస్తువులు, విద్యార్థుల నమోదు పారదర్శకంగా ఉండేందుకు అంతర్జాలంలో నమోదు చేయాలని నిర్ణయించారు. ప్రతి ఒక్క వసతి గృహానికి ఒక కంప్యూటర్, ప్రింటర్ అందించనున్నారు. విద్యుత్తు వెతలతో రాత్రి వేళల్లో దోమలు, పగటి పూట ఈగలతో సహవాసం చేస్తున్నారు. పరీక్షలులాంటి కీలక సమయంలో కరెంట్ కోతలతో విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతోంది. విలువైన పత్రాలు భద్రపరుచుకునేందుకు బీర్వాలు పంపిణీ చేస్తున్నారు. పచ్చళ్లు, అల్లం కోసం గ్రైండర్లను అందజేస్తున్నారు.

పౌష్టికాహారం..సమస్యల సాకారం

పురుగుల అన్నం..నీళ్ల చారు..ఉడకని కూరలతో అనారోగ్య సమస్యలతో విద్యార్థులు వెళ్లదీశారు. ఈ క్రమంలో వసతి గృహాల్లో ప్రవేశాలు క్రమక్రమంగా తగ్గిపోతున్నాయి. ఆదర్శ పాఠశాలలు, కస్తూర్బా పాఠశాలతో వసతి గృహాల పరిస్థితి అధ్వానంగా తయారైంది. తెరాస ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వసతి గృహాల విద్యార్థులకు సన్నబియ్యం సరఫరా చేస్తోంది. పౌష్టికాహారం అందించేందుకు బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తున్నారు. ప్రతిరోజు గుడ్డు, అరటి పండు, పాలు, మాంసాహారం అందిస్తున్నారు. ఒకవైపు పౌష్టికాహారం అందిస్తునే విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

పారిపోయిన భల్లూకం

కనుకుల(సుల్తానాబాద్), న్యూస్‌టుడే: కనుకుల రాముని పల్లి రామాలయంలో శనివారం రాత్రి భల్లూకం ప్రవేశించగా గ్రామ యువకులు, గ్రామస్థులు ధైర్యసాహసాలతో ఎంతో కష్టపడి దేవాలయంలో బంధించిన విషయం విదితమే. గ్రామస్థులు పోలీసులకు, అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. అయితే దేవాలయం పైకప్పు వద్ద ఉన్న ఖాళీ ప్రదేశం నుంచి భల్లూకం బయటకు గుట్టవైపునకు పారిపోయింది.

భూ మాఫియా @ కోల్‌బెల్టు

(మొదటిపేజీ తరువాయి) బలంగా తగిలితే ఇరు పక్షాల మధ్య పోటీ పెరిగి హత్యలకు దారి తీస్తోంది. హత్యలతో పాటు కొన్ని వివాదాల్లో తుపాకులతో బెదిరింపులకు పాల్పడటంతో పాటు కిడ్నాప్‌లు చేసిన సంఘటనలు కూడా కోల్‌బెల్టు ప్రాంతాల్లో నెలకొన్నాయి. 2016 సెప్టెంబరు 11న జనగామ గ్రామ శివారుకు సంబంధించిన భూమి వివాదంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు దార వీరస్వామిని రౌడీషీటర్ మడిపల్లి మల్లేశ్ దారుణంగా హత్య చేశాడు. భూమికి సంబంధించిన వివాదంలో వాటాల పంపకంలో తేడాలు రావడంతో చర్చించేందుకు ఇంటికి పిలిపించుకుని హత్య చేశాడు. ఎవరూ గుర్తుపట్టలేని విధంగా ముఖంపై ఉన్న చర్మాన్ని చెక్కి మృతదేహాన్ని చెట్లపొదల్లో పడేశాడు. సరిగ్గా ఏడాది తర్వాత మళ్లీ భూ వివాదానికి సంబంధించిన వ్యవహారంలోనే ఆరుకోళ్ల శ్రీనివాస్ అలియాస్ బుగ్గల శీను దారుణ హత్యకు గురయ్యాడు. గతంలోనూ గోదావరిఖని ప్రాంతంలో భూవివాదాలకు సంబంధించిన అనేక సంఘటనలు పోలీసుస్టేషన్లకు చేరుకున్నాయి. కొన్నింటిపై చీటింగ్ కేసులు నమోదు చేసినప్పటికీ అంతర్గతంగా భూవివాదాలు ఇంకా సాగుతూనే ఉన్నాయి.



వీరస్వామి హత్య ఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసు అధికారులు(దాచిన చిత్రం)

ధరలు పెరగడంతోనే వివాదాలు

ముఖ్యంగా గోదావరిఖని ప్రాంతంలోని భూముల ధరలు ఒక్కసారిగా పెరగడంతో భూదందాలు చేసే వారి సంఖ్య పెరిగింది. కొన్ని గ్యాంగులు ప్రత్యేకంగా వీటి కోసమే పని చేస్తున్నాయి. గతంలో స్థానిక మార్కండేయకాలనీలో భూ వివాదాలకు సంబంధించిన రెండు వర్గాలు కొంత మందిని పెంచి పోషించాయి. వారికి సంబంధించిన భూ వివాదాల్లో ఒక వైపు ఒక గ్యాంగు ఉంటే మరొకరి పక్షాన మరో గ్యాంగు అండగా ఉంటూ సెటిల్ చేసే పరిస్థితి ఉంది. భూముల కోసం గతంలో బెదిరింపు కేసులు కూడా నమోదయ్యాయి. అయితే ఏడాది క్రితం వరకు ఎక్కడ హత్యలకు దారి తీసిన సంఘటనలు లేకపోయినా తాజాగా వీటిపైనే హత్యలు నమోదవుతున్నాయి. ఒకే భూమిపై ఇద్దరికి రిజిస్ట్రేషన్లు చేయించుకోవడం, పహణీల్లో మార్పు చేసే కొన్ని వారి నుంచి బలవంతంగా లాక్కోవడం లాంటి సంఘటనలు ఎక్కువగా కోల్‌బెల్టు ప్రాంతంలోనే సాగుతున్నాయి. పట్టాదారు నుంచి కొనుగోలుదారులు రిజిస్ట్రేషన్ చేయించుకున్నా, పహణీలో ఉన్న వారితో అదే భూమిని మరో వ్యక్తికి రిజిస్ట్రేషన్ చేయించి భూ దందాలు సాగించే ముఠాలు కూడా కోల్‌బెల్టు ప్రాంతంలో ఉనికి చాటుకుంటున్నాయి.

మావోయిస్టుల పేరుతో బెదిరింపులు

విలువైన భూములను దక్కించుకునేందుకు కొన్ని ముఠాలు మావోయిస్టుల పేరును కూడా వాడుకుంటున్నారు. తమకు సంబంధించిన వారికి భూములు స్వాధీనం చేసుకునేందుకు మావోయిస్టుల పేరుతో బెదిరింపులకు పాల్పడుతున్న సంఘటనలు కూడా చాలా సార్లు వెలుగులోకి వచ్చాయి. భూముల విషయంలో మావోయిస్టుల పేరుతో బెదిరించి కేసుల్లో చిక్కుకున్న వారు కూడా కోల్‌బెల్టు ప్రాంతంలో ఉన్నారు. పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న గోదావరిఖని ప్రాంతంలో ప్రైవేటు భూములు తక్కువగా ఉండటంతో వాటిపై దృష్టి పెట్టిన కొంత మంది కేవలం సెటిల్‌మెంట్లతోనే కమీషన్లు దండుకుంటూ జీవిస్తున్నారు. ఒకే సర్వే నెంబరుపై ఇద్దరు ముగ్గురికి పట్టాలు చేయిస్తూ అసలు వ్యక్తికి ఎంతో కొంత ముట్టజెప్పి అతన్ని పక్కకు తప్పించి ఇతరులకు ఎక్కువ రేటుకు విక్రయిస్తున్న వారు కోల్‌బెల్టులోనే ఉన్నారు. ముఖ్యంగా ఇటు గోదావరిఖని, అటు మంచిర్యాల ప్రాంతంలో భూముల దందాలు సాగిస్తున్న గ్యాంగుల మధ్య వివాదాలు తలెత్తితే హత్యలకు దారితీసే పరిస్థితులు నెలకొంటున్నాయి.

చివరి ఆయకట్టుకు సాగునీరు అందించడమే లక్ష్యం



చిన్నకల్వలలో ఎస్సారెస్పీ కాలువ పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే దాసరి

చిన్నకల్వల(సుల్తానాబాద్), న్యూస్‌టుడే: ఎస్సారెస్పీ చివరి ఆయకట్టు రైతులకు సాగునీరు అందించడమే లక్ష్యమని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం చిన్నకల్వలలో ఎస్సారెస్పీ ఉపకాలువ మరమ్మతు పనులను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గంలో ఎస్సారెస్పీ డి-86 కాలువ మరమ్మతులకు రూ. 9 కోట్లు, డి-83 కాలువ మరమ్మతులకు రూ.13 కోట్లు మంజూరయ్యాయని, మరమ్మతు పనులు పూర్తిచేసుకొని చివరి ఆయకట్టులో ఉన్న ఓదెల, కాల్వశ్రీరాంపూర్ మండలాలకు సాగునీరు అందిస్తామన్నారు. ఉపసర్పంచి గండి శ్రీనివాస్, నాయకులు కల్వల నారాయణ, తిప్పారపు దయాకర్, ఏరుకొండ రమేష్, పొన్నం చంద్రమౌళి, గుర్రం శ్రీనివాస్ పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దుకు సమష్టిగా ఉద్యమం



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

పెద్దపల్లి కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ, ఉద్యోగులు పొట్టకొడుతున్న సీపీఎస్ విధానం రద్దుపై సమష్టిగా ఉద్యమిస్తామని డీటీఎఫ్ జిల్లా కార్యవర్గం వెల్లడించింది. స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం నిర్వహించిన జిల్లా స్థాయి సమావేశంలో జిల్లా అధ్యక్షుడు శ్యామ్, ప్రధాన కార్యదర్శి అశోక్‌రెడ్డి మాట్లాడుతూ సెప్టెంబర్ 1న తలపెట్టిన ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయడంతో డీటీఎఫ్ కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల కార్యవర్గాలు ఉద్యమ స్ఫూర్తితో పాల్గొనాలని సూచించారు. ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో భాగస్వామ్యంకావాలన్నారు. సీపీఎస్ విధానానికి వ్యతిరేకంగా దశలవారీగా ఉద్యమం చేస్తున్నామన్నారు. ఉపాధ్యాయులు సామూహికంగా పాల్గొనేందుకు ఏర్పాటు చేయాలని వివరించారు. బ్రాహ్మణపల్లి పాఠశాల ఉపాధ్యాయుల డిప్యూటేషన్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణరెడ్డి, రాజమౌళి, నరహరి, రాజ్‌కుమార్, వెంకటేశ్వర్లు, కోటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

ఇద్దరు యువతుల అదృశ్యం

పెద్దపల్లి, న్యూస్‌టుడే: పెద్దపల్లి మండలం రాంపల్లికి చెందిన ఇద్దరు యువతులు అదృశ్యమైన సంఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. పెద్దపల్లి ఎస్సై జగదీష్ వెల్లడించిన వివరాల ప్రకారం...గ్రామానికి చెందిన ఒక వివాహిత (25), ఒక అవివాహిత(24) ఇద్దరు ఈనెల 16 నుంచి ఇంటి నుంచి వెళ్లిపోయారు. వీరి కోసం బంధువుల ఇళ్లలో వెదికినా ప్రయోజనం లేకపోవటంతో ఆదివారం పోలీసులకు ఫిర్యాదుచేశారు. దీనిపై విచారణ చేపట్టిన పోలీసులు ఇద్దరు యువతుల అదృశ్యంపై కేసు నమోదు చేశారు. ఇద్దరు యువతులు మంచి స్నేహితులు కావడంతో వీరిద్దరు కలిసే వెళ్లారా..? ఎవ్వరైనా వెళ్లారా..? కిడ్నాప్‌కు గురయ్యారా..? అనే కోణంలో పరిశోధన చేపట్టారు.

తెరపై ఈనాడు



గోదావరిఖని

రాజేష్ : అర్జున్‌రెడ్డి

శ్రీనివాస : విఐపి 2

న్యూఅశోక్ : ఫిదా

ఊర్వశీ : జయ జానకి నాయక

పెద్దపల్లి

శ్రీనివాస: లై

సంగీత: అర్జున్‌రెడ్డి



పాత బజార్ మొదటి వినాయకుడి నిర్వాహకులను అభినందిస్తున్న సీపీ కమలాసన్‌రెడ్డి

న్యూస్‌టుడే, కరీంనగర్ సాంస్కృతికం

వినాయక నవరాత్రి ఉత్సవాలు అంటేనే సమాజంలో సంఘటిత భావన వెల్లివిరిస్తుంది.. స్వాతంత్ర్యోద్యమ సమయంలో ఈ వినాయక ఉత్సవాలు ప్రజలను ఏకతాటిపైకి తీసుకొచ్చేందుకు దోహదపడ్డాయి.. అనంతరం అప్పటి పురాతన కరీంనగర్, ప్రస్తుత పాతబజార్‌లో మట్టి వినాయకుని పూజతో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఆ తర్వాత మార్వాడి మందిర్ రాజస్థాన్ సమాజం వారు ముందుకు రావడంతో పాటు క్రమంగా గంజ్, టవర్ సర్కిల్ ఇలా. . అన్ని డివిజన్లకు విస్తరించాయి. మూడు, నాలుగు తరాల వారు ఉత్సవాలను నిర్వహిస్తూ వస్తున్నారు. ఏటా ఉత్సవాల సమయంలో వివిధ కాలనీల కుటుంబికులు సమష్టి భావనతో పూజలు, ఉత్సవాలు నిర్వహించడం చేస్తున్నారు. నగరంలో వినాయక ఉత్సవాల్లో ప్రత్యేకతలపై 'న్యూస్‌టుడే' కథనం..

సమైక్యత.. ప్రత్యేకత

- మూడు, నాలుగు తరాలుగా వినాయక ఉత్సవాలు
- విభిన్న అలంకరణలు, వైవిధ్యంగా కార్యక్రమాలు
- కాలనీవాసుల స్ఫూర్తితో వెల్లివిరిస్తున్న భక్తిభావం

దేశవ్యాప్తంగా ఏటా నిర్వహిస్తున్న గణేష్ ఉత్సవాల స్ఫూర్తితో కరీంనగర్‌లోని పాతబజార్‌లోని చిన్న హనుమాన్ దేవాలయంలో మొదటి వినాయకున్ని స్థాపించారు. పైడి వంశస్థులు చిన్న హనుమాన్ ఆలయం ఎదుట ఉన్న వేప చెట్టు కింద మొదట మట్టి వినాయకున్ని ప్రతిష్ఠించి పూజలు నిర్వహించారు. మొదట్లో ఇదే చివరగా ఉండేది. ఇప్పుడున్న గణేష్‌నగర్ ప్రాంతంలో పెద్ద పాత చెరువు ఉండేది. గణేష్‌నగర్ నుంచి కోతి రాంపూర్ వరకు కట్ట ఉండేది. వీధి దీపాలు కూడా సరిగాలేని సమయంలో ఈ ప్రాంతానికి రావడానికే భయపడేవారు. మొదటి వినాయకున్ని ఈ చెరువులోనే నిమజ్జనం చేశారు. దాదాపు 55 ఏళ్ల కిందట ఇక్కడ వినాయకున్ని ప్రతిష్ఠించినట్లు నగర పురోహితులు మంగళంపల్లి శ్రీనివాస శర్మ తెలిపారు. ఆ కాలంలో పులి మేర ఆలయాలు మార్కెట్ వేంకటేశ్వరాలయం, కోతి రాంపూర్ గిద్దె పెరుమాండ్ల దేవస్థానం ఉండేవి. ఆది దేవుని దర్శనం కోసం గిద్దె పెరుమాండ్ల దేవస్థానం, పెళ్లయిన కొత్త జంటలు వేంకటేశ్వర ఆలయం వెళ్లేవారు. మొదటి వినాయకుడి ఆనవాయితీగా ఇప్పుడు పాతబజార్ కాలనీ వాసులే నిధులు సమకూర్చుకొని ఉత్సవాలు నిర్వహిస్తున్నారు.

రాజస్థాన్ సమాజం వారిదే రెండో విగ్రహం



మర్వాడి మందిర్ వినాయకుడు

స్వాతంత్ర్యానికి ముందే మహారాష్ట్ర, గుజరాత్, రాజస్థాన్ ప్రాంతాల నుంచి వ్యాపార నిమిత్తం ఇక్కడికి వలస వచ్చినవారు ఉండేవారు.. రాజస్థాన్ సేవా సమాజ్ పేరుతో సిక్కువాడికి ఎదురుగా మార్వాడి మందిర్ నిర్మాణం చేశారు. పాత బజర్ తర్వాత వినాయకుడిని ప్రతిష్ఠించింది వీరి ఆలయంలోనే.. వలస వచ్చిన వ్యాపారులు అంతా కలిసి ఈ ఉత్సవాలను వైభవంగా నిర్వహించేవారు. మహిళలు భజనలు, సంప్రదాయ నృత్యాలతో భక్తి పూర్వకంగా పూజలు చేసేవారు. వీరు నగరంలోని ఉత్సవ కమిటీలకు స్ఫూర్తిగా నిలిచారు. సినిమా సెట్టింగ్‌లను తలపించేలా ఉండే అలంకరణలను నగరంలోని భక్తజనం అధిక సంఖ్యలో వీక్షించేవారు. రెండేళ్లుగా ప్రత్యేక అలంకరణలకు దూరంగా ఉన్నారు. మహారాష్ట్రలోని అలంకరణ కళాకారులకు కుదరకపోవడంతో వేయించలేకపోతున్నారు. కళాకారులకు కనీసం నాలుగు నెలల ముందే ఒప్పందం చేసుకుంటేనే అవకాశం ఉంది. అందుకే గత రెండేళ్లుగా సాదాసీదాగా నిర్వహిస్తున్నారు. నిమజ్జనంలో రెండో వినాయకునిగా ఈ మందిర్ వారిదే వెళ్తుంది.

మూడు తరాల ఆధ్వర్యంలో టవర్ సర్కిల్



టవర్ సర్కిల్‌లో వినాయకుడు

చారిత్రక కట్టడమైన టవర్‌సర్కిల్‌లో వరాల వంశస్తులు ఈ ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. తిలక్ యూత్ అసోసియేషన్ పేరుతో యువత ముందుకొచ్చి ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈ వరాల వంశస్తులు కూడా వ్యాపార రంగంలో స్థిరపడిన వారే.. ఏటా కలకత్తా నుంచి కళాకారులను, కార్మికులను రప్పించి మండప అలంకరణ చేస్తారు. లక్కీ కూపన్‌లు ఇవ్వడంతో పెద్ద ఎత్తున వివిధ డివిజన్ల భక్తులు దర్శనాల కోసం వస్తారు. చారిత్రక కట్టడమైన టవర్ దగ్గరనే అన్ని మండపాల వినాయకులకు నిమజ్జన పూజలు చేయడం ప్రత్యేకత.. నవరాత్రుల్లో బుధవారం రోజున ఇక్కడ మహా హారతి ఇవ్వడం ప్రత్యేకత.. తిలక్ యూత్ అసోసియేషన్‌లో జ్యువెల్లరీ దుకాణదారుల భాగస్వామ్యంతో ఉత్సవాలు పెద్దఎత్తున నిర్వహిస్తున్నట్లు అనిల్, వంగల రమేష్ తెలిపారు.

నాలుగు తరాల నాయకత్వంలో గంజ్ ఉత్సవాలు



గంజ్ మండపం

గంజ్‌లో నాలుగు తరాల యువకుల నాయకత్వంలో ఈ వినాయక ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. దాదాపు 45 ఏళ్ల క్రితం రాగి విజయ్, రాచర్ల అంజయ్య, పంపాటి అంజయ్య, రాగి రాజేశం ఆధ్వర్యంలో ఈ వినాయక ఉత్సవాలు నిర్వహించేవారు. వీరి తర్వాత రాగి రాములు ఆధ్వర్యంలో వేడుకలు చేశారు. ఇప్పుడు మూడో, నాలుగోతరం కలిసి గంజ్‌లో వినాయకుని ఉత్సవాలను చేస్తున్నారు. ఏటా వినాయక చవితి రోజు జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులు ఇక్కడ మొదటి పూజలు అందుకోవడం విశేషం. ఈ వినాయక ఉత్సవాల పరంపరలో భాగంగా గంజ్ వర్తకులు అదే ప్రాంతంలో వరసిద్ధి వినాయకుని మందిరం నిర్మించారు. నగరంలోని భక్తజనం కూడా గంజ్‌లోని వినాయకున్ని దర్శించుకొనేందుకు ఒక్కసారైనా వచ్చిపోతుంటారు. అందుకే ఇక్కడ రోజూ రూ.20 వేల విలువ చేసే ప్రసాద వితరణ చేస్తారు.

నవరాత్రులు.. కాలనీవాసులు ఉపవాసమే

వినాయక నవరాత్రులు ఆ కాలనీవాసులంతా నిష్ఠగా ఉపవాసాలు చేస్తారు. మంకమ్మతోట శ్రీ వేంకటేశ్వర కాలనీలో నివసించే కుటుంబాలు ఈ నవరాత్రులను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తారు. మహిళలు సమష్టిగా ఉదయం, సాయంత్రం వైవిధ్య పూజలు నిర్వహించారు. ఇంటిపెద్దలు వారికి పూజా సామగ్రి పంపిణీ చేస్తారు. మండపం దగ్గరే అందరూ అల్పాహారం తీసుకుంటారు. సంప్రదాయ దుస్తుల్లోనే పూజల్లో కూర్చుంటారు. శబ్ద కాలుష్యం లేకుండా మైకులు వాడరు. భజనలు, సాంస్కృత ప్రదర్శనలతో కుటుంబికులు అంతా ఆనందంగా గడుపుతారు. నిమజ్జన ఊరేగింపులోనూ శబ్దం చేసే డప్పు మేళాలు వాడరు.. కేవలం సన్నాయితోనే తెలుగు సంస్కృతి ఉట్టిపేడేలా దుస్తులతో, భక్తి పాటలు, భజనలు చేసుకుంటూ పోతారు. న్యాయవాది సజన్‌కుమార్, అనిల్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా నిర్వహిస్తారు.



సంప్రదాయ దుస్తుల్లో మంకమ్మతోట వేంకటేశ్వరకాలనీ కుటుంబీకులు

మట్టి వినాయకునితో మొదటిసారి ఉత్సవాలు



పూజల్లో గాయత్రీ అసోసియేషన్ కుటుంబికులు

మట్టి వినాయకునితోనే పూజలు చేయాలని నిశ్చయించుకొని 30 కుటుంబాలు కలిసి శ్రీ గాయత్రీ అసోసియేషన్ పేరుతో మొదటిసారి భాగ్యనగర్, సంతోష్ నగర్ కలిసే దారిలో మండపాన్ని ఏర్పాటు చేశారు. స్నేహభావంతో వీరంతా కలిసి మట్టి వినాయకున్ని తీసుకొచ్చి ఈ ఏడాది ఉత్సవాలు నిర్వహించాలని నిర్ణయించుకొని కొత్తగా మండపాన్ని ఏర్పాటు చేశారు. నిత్యం ఉదయం, సాయంత్రం కుటుంబికులు అందరూ కలిసి ఎవరికి వారే ప్రసాదాలు తయారు చేసుకొని వచ్చి దేవునికి నివేదన చేస్తారు. ఆ తర్వాత పరస్పరం తీర్థ ప్రసాదాల వితరణ చేసుకుంటారు. నిత్యం రకరకాల ప్రసాదాల వితరణ ఉంటుంది.

జిల్లా జూడో జట్ల ఎంపిక

కరీంనగర్ క్రీడావిభాగం, న్యూస్‌టుడే : జిల్లా జూడో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లాస్థాయి పోటీలలో ప్రతిభ చూపిన క్రీడాకారులను జిల్లా జట్లకు ఎంపిక చేసినట్లు అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కడారు అనంతరెడ్డి, గసిరెడ్డి జనార్దన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా జట్లకు ఎంపికైన క్రీడాకారులు సెప్టెంబర్ 1 నుంచి 3 వరకు సుల్తానాబాద్‌లో జరిగే రాష్ట్ర పోటీల్లో పాల్గొంటారని చెప్పారు. బాలికల విభాగంలో +20 కేజీల విభాగంలో హన్సిక, -30లో వైష్ణవి, +30లో పి.నవ్య, -35లో ఎ.లక్ష్మి, ప్రసన్న, -40లో బి.నవ్య, ఎ.అక్షయ, -44లో వి.కవిత, జె.రేఖ +44లో ఎం.రమ్య, ఆర్.శ్రావణి, -48లో బి.రాజేశ్వరీ, +48లో పి.రమ్య. బాలుర విభాగంలో +25లో వి.రాహుల్, -35లో పి.శివకుమార్, +35లో టి.శివకుమార్, -40లో వై.భానుచంద్ర, -45లో ఎ.ఆదికేశవ్, +48లో బి.జైదీప్, -50లో టి.అరుణ్, కె.శేఖర్‌రెడ్డి, -55లో సి.హెచ్.దీనేష్, కె.కళ్యాణ్, +55లో హర్షవర్ధన్, ఎ.వినోద్ ఎంపికైన వారిలో ఉన్నారు. జిల్లా జట్లకు ఎంపికైన క్రీడాకారులు ఈనెల 30న ఆధార్ కార్డులతో స్థానిక అంబేడ్కర్ స్టేడియంలోని జూడో శిక్షకులు రవిమాత్రేకు రిపోర్టు చేయాలని సూచించారు.

పెద్దపల్లి

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

ఓదెల, న్యూస్‌టుడే: ఓదెల మండలం గుండ్లపల్లెకు చెందిన పెద్దిరెడ్డి మధు ఏడాదిక్రితం అనారోగ్యానికి గురై ఆస్పత్రిపాలయ్యారు. ఈ మేరకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఆర్థిక సాయానికి దరఖాస్తు చేసుకోగా రూ.60 వేలు మంజూరయ్యాయి. బాధితునికి శాసనసభ్యులు దాసరి మనోహర్‌రెడ్డి సహాయనిధి చెక్కును అందజేశారు. కార్యక్రమంలో నాయకులు కొట్టె మహేందర్ ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

ఓదెల, న్యూస్‌టుడే: ఓదెల మండలం కొలనూరుకు చెందిన నిరుపేద మాటూరి లలిత ఇటీవల మృతిచెందారు. బాధిత కుటుంబాన్ని ఆదివారం కాల్వశ్రీరాంపూర్ ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్ పరామర్శించి బియ్యం వితరణగా అందించారు. అదే గ్రామానికి చెందిన సుభద్ర మృతిచెందగా వారి కుటుంబసభ్యులను ఆయన పరామర్శించి సానుభూతి వ్యక్తంచేశారు.

సేవా దృక్పథంతో పనిచేయాలి


మాట్లాడుతున్న ఎస్సై దేవేందర్

జూలపల్లి,న్యూస్‌టుడే: గ్రామాల్లోని ఆర్‌ఎంపీ, పీఎంపీ వైద్యులు సేవా దృక్పథంతో పని చేయాలని ఎస్సై దేవేందర్ పేర్కొన్నారు. జూలపల్లిలో ఆదివారం ఆర్‌ఎంపీ, పీఎంపీ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చిన రోగులను ప్రేమతో పలకరిస్తే సగం రోగం నయం అవుతుందన్నారు. వారికి సరియైన సూచనలిచ్చి వైద్యం చేస్తే మనస్సు కుదుట పడి ఏమి కాదనే దృఢ సంకల్పంతో ఉంటారని పేర్కొన్నారు. వచ్చిన రోగి పరిస్థితిని తెలుసుకొని కాలనుగుణంగా వైద్యం చేయాల్సిన అవసరముందన్నారు. అంతకుముందు వాసుదేవ ఆసుపత్రి వైద్యులు శ్రీనివాస్ వైద్యాన్ని ఎలా అందించాలో వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చిగురు రవీందర్‌రెడ్డి, ఆవుల పోచాలు, సత్యం, రాజిరెడ్డి, మహేందర్, రామస్వామి పాల్గొన్నారు.

నియామకం

పెద్దపల్లిపట్టణం, న్యూస్‌టుడే: పెద్దపల్లి జిల్లా తెలంగాణ విద్యార్థి యువజన సమితి అధ్యక్షుడిగా బాలసాని అషీశ్‌ను ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కర్రె శ్రీధర్‌రెడ్డి నియమించారు.

పీఎంపీల నూతన కమిటీ...


అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు చారి, నరేష్

సుల్తానాబాద్, న్యూస్‌టుడే: సుల్తానాబాద్ మండల పీఎంపీ వైద్యుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా అబ్బోజు చారి, ప్రధాన కార్యదర్శిగా పచ్చునూరి నరేష్, కోశాధికారిగా రామిడి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా రమేష్, లత, నాగబాబు, సహాయ కార్యదర్శిగా అజ్జులు ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఐల రమేష్, కందుకూరి నరసింహచారి, మైలారం నారాయణ, లెక్కల నగేష్ పాల్గొన్నారు.

మండల కమిటీ ఎన్నిక

ఎలిగేడు, న్యూస్‌టుడే: రెడ్డి సామాజిక వర్గం జాగృతి మండల నూతన కమిటీని నియమించారు. రెడ్డి జాగృతి మండల గౌరవాధ్యక్షునిగా ఏలేటి రాజేశ్వరరెడ్డి, సంఘం మండల అధ్యక్షుడిగా కొత్తిరెడ్డి శాంతిరెడ్డి, ఉపాధ్యక్షులుగా కాసర్ల రాంరెడ్డి, కల్వల సీతారాంరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కొత్తిరెడ్డి అశోక్‌రెడ్డి, కార్యదర్శిగా మూసాల మనోహర్‌రెడ్డి, రెడ్డి జాగృతి రైతు విభాగం అధ్యక్షునిగా కరివేద సుధాకర్‌రెడ్డి, యువజన విభాగం మండల గౌరవాధ్యక్షునిగా కొత్తిరెడ్డి శరత్‌రెడ్డి, అధ్యక్షునిగా గడ్డం తిరుపతిరెడ్డి, ఉపాధ్యక్షుడిగా కల్వల సంపత్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కొప్పెర మహిపాల్‌రెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికయినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎర్రం తిరుపతిరెడ్డి ఆదివారం ప్రకటించారు.

బీసీ సంఘర్షణ సమితి నాయకుని మృతి

ఓదెల, న్యూస్‌టుడే: ఓదెల మండలం కొలనూరుకు చెందిన బీసీ సంఘర్షణ సమితి నాయకులు పిల్లి మల్లయ్య(70) ఆదివారం అకస్మికంగా మృతి చెందారు. మల్లయ్య మూడు విడతలుగా కొలనూరు మత్స్యపారిశ్రామిక సంఘం అధ్యక్షులుగా పనిచేశారు. మల్లయ్య మృతిపట్ల మాజీ ఎంపీపీ గంట రాములు, సర్పంచి ఖైరున్నిసాతాజ్, నాయకులు సిరిసేటి సత్తిబాబు, రేగుల తిరుపతి తదితరులు సంతాపం వ్యక్తంచేశారు.

నీళ్లు రావు... మురుగు పోదు..!

19వ వార్డులో నెలకొన్న సమస్యలు

ప్రాంతం: ప్రగతినగర్, కొంతంవాడ
జనాభా: 1482
ఓటర్లు: 1114
ప్రధాన సమస్యలు: మురికి కాలువలు

కాలనీ కబుర్లు

పెద్దపల్లి, న్యూస్‌టుడే: తాగునీటి కోసం వార్డు వాసులు కళ్లు కాయలు కాసేలా ఎదురు చూశారు..చివరికి నీరు రాకపోవడంతో నల్లాల గుంతలను పూడ్చివేసిన పరిస్థితి పెద్దపల్లి 19వ వార్డులోనే మనకు కన్పిస్తుంది. ఇక మురికినీటి పారుదల వ్యవస్థ కూడా అధ్వానంగానే ఉంది. ఇళ్లిళ్లు తిరిగి చెత్తను సేకరించే పారిశుద్ధ్యం సిబ్బంది వారికి తీరిక దొరికిన సమయంలోనే విధులను నిర్వహిస్తున్నారు. దీంతో చేసేది లేకపోవడంతో సమీపంలోని ఎస్సారెస్పీ కాలువల్లోకి ప్రజలు చెత్తను వేస్తున్నారు. ఫలితంగా కాలువలో చెత్త పేరుకుపోవడంతోపాటు పందులకు ఆవసంగా మారింది. అదేవిధంగా వార్డులోని వీధుల్లో మురికి కాలువల్లో చెత్తను తొలగించడం కూడా సిబ్బంది నిర్వహించడం లేదనే ఆరోపణలున్నాయి. ఫలితంగా వార్డులో దోమల తీవ్రత కూడా ఎక్కువగానే ఉంది.


ఈ చేతిపంపునకు గద్దె నిర్మించకపోవడంతో రోడ్డెకుతున్న నీరు

పరిష్కరించాల్సిన సమస్యలివే

1. వార్డులో మురికి కాలువలు శిథిలమయ్యాయి. గతంలో అస్తవ్యస్తంగా నిర్మించిన కాలువలు ప్రగతికి ప్రతిబంధకంగా మారాయి.

2. వీధుల్లో చెత్తను తొలగించే పరిస్థితి లేకపోవడంతో కాలనీవాసులు ఎస్సారెస్పీ కాలువనే చెత్తకుండిగా వాడుతున్నారు. ఫలితంగా పరిసరప్రాంతాలో దుర్గంధం వ్యాపించి, దోమలు వృద్ధి చెందుతున్నాయి.


వార్డులో రోడ్డు మధ్యలో తవ్విన మురికి కాలువ

3. తాగునీటి వ్యవస్థ ఇక్కడ చెడిపోయింది. కొన్నివీధులకు ఏళ్లుగా నీరు రావడం లేదు.

4. ఎస్సీ వసతిగృహం-2 సమీపంలోని చేతిపంపునకు గద్దె నిర్మించకపోవడంతో నీరు రోడ్డెక్కుతుంది. పక్కనే మురికి కాలువ ఉన్నప్పటికి సమస్య తప్పడం లేదు.

5. ఎస్సీ వసతిగృహం ప్రాంతంలోని రహదారులు ఇరుకుగా ఉండడం, కాలువల్లో చెత్తను తొలగించకపోవడంతో వీధుల్లో దుర్గంధం సాధారణంగా మారింది.

నీళ్లు రాకపోవడంతో నల్లాను పూడ్చేశాం: రమాదేవి



నల్లాల నుంచి నీళ్లు వచ్చే పరిస్థితి లేకపోవడంతో నల్లా కోసం తవ్వించిన గుంతలను పూడ్చేశాం. కనెక్షన్ కూడా తొలగించాం. ఈ పరిస్థితి వార్డులో అందరికి ఉంది. ప్రతిరోజు కాకపోయినా రెండు, మూడు రోజులకొకసారైనా నల్లాల ద్వారా నీరందించాలి.

దోమల నుంచి కాపాడాలి: లక్ష్మీ



మురికి కాలువల్లో చెత్త తొలగించపోవడంతో దోమల బెడద ఎక్కువగా ఉంది. కాలనీలో దుర్గంధం వ్యాపించడంతో వీధుల్లో ఉండలేకపోతున్నాం. ఇంటి బయటకు రావాలంటేనే ఇబ్బందికరంగా మారింది.

చెత్త సేకరణ సరిగ్గా లేదు



కమల

మొదట్లో చెత్త తీసుకునేందుకు సిబ్బంది వచ్చే వారు. కానీ రానురాను రావడం మానేశారు. దీంతో ఇంట్లోని చెత్తను వీధుల్లో వేయలేకపోతున్నాం. చెత్త సేకరణకు సిబ్బంది రాకపోవడంతో ఇంట్లో చెత్త పేరుకుపోతుంది.

రూ.36 లక్షలతో అభివృద్ధి పనులు: ఉప్పు రాజు, వార్డు సభ్యుడు



మూడేళ్ల కాలంలో వార్డులో రూ.36 లక్షలతో అభివృద్ధి పనులు నిర్వహించాం. ఇవికాకుండా మరో రూ.15 లక్షలతో పనులు నిర్వహించేందుకు వేలం పాటలు పూర్తయ్యాయి. మరో రూ. 30 లక్షలు మంజూరు జరిగితే వార్డులోని సమస్యలన్ని పరిష్కారమవుతాయి. వార్డులో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. అదే విధంగా మురికి కాలువలు అధ్వానంగా ఉన్నాయి. వీటి పరిష్కారానికి ప్రయత్నిస్తున్నా.

భాజపాను అధికారంలోకి తేవడమే లక్ష్యం


పార్టీలోకి ఆహ్వానిస్తున్న గుజ్జుల

పెద్దపల్లిపట్టణం, న్యూస్‌టుడే: వచ్చే ఎన్నికల్లో భాజపాను అధికారంలోకి తేవడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుజ్జుల రామక్రిష్ణారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం పెద్దపల్లి పార్టీ మండలాధ్యక్షుడు పల్లె సదానందం ఆధ్వర్యంలో స్థానిక ఏఐటీయూసీ కార్యకర్త ముత్యం రామస్వామి ఆధ్వర్యంలో పలువురు, బంధంపల్లికి చెందిన పలువురు భాజపాలో చేరారు. ఈ సందర్భంగా స్థానిక ఎంబీగార్డెన్‌లో చేరికల కార్యక్రమం నిర్వహించి పార్టీలో చేరిన వారికి గుజ్జుల కండువాలు కప్పి స్వాగతం పలికారు. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ అభివృద్దే అజెండగా అధికారంలోకి వచ్చిన మోదీ ప్రభుత్వం దేశంలోని అన్నివర్గాల సంక్షేమానికి కృషి చేస్తోందన్నారు. ప్రధానంగా నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు ముద్ర అనే పథకం కింద బ్యాంకుల ద్వారా రాయితీ రుణాలు అందజేస్తూ ఉపాధికి బాటలు వేస్తోందన్నారు. ఇలా భారీ మొత్తంలో రాయితీపై రేషన్‌బియ్యం, కిరోసిన్, వంటగ్యాస్‌లు అందజేస్తూ నిరుపేదలను కేంద్రం ఆదుకుంటుందన్నారు. తెలంగాణవాదంతో అధికారంలోకి వచ్చిన తెరాస ప్రభుత్వం రాష్ట్రంలో వర్గాలను విభజించి పాలన సాగిస్తుందన్నారు. దీంతో నిరుపేదలైన అనేక వర్గాల ప్రజలు మరింత పేదరికంలోకి వెళ్తున్నారని తెలిపారు. భాజపాను బలోపేతం చేయాలని కోరారు. అలాగే వచ్చే ఎన్నికల్లో అన్ని ప్రాంతాల్లో భాజపా అభ్యర్థులను గెలిపించేందుకు క్షేత్రస్థాయిలో కృషి చేయాలని కోరారు. నాయకులు కాసర్ల జనార్దన్‌రెడ్డి, శిలివేరి ఓదెలు, ఆది కేశవరావు, పిన్నింటి రాజు, అక్కెపల్లి క్రాంతి, పల్లె ఓదెలు, మిట్టపల్లి తిరుపతి, జంగ శ్రీనివాస్‌రెడ్డి ఎల్లంపల్లి శ్రీనివాస్, ఫహీం, శివంగారిసతీశ్, శ్రీకాంత్, శ్రావణ్ పాల్గొన్నారు.

మున్నాళ్ల ముచ్చటగా 'మిషన్' పనులు


పగుళ్లుబారిన తూము

ఓదెల, న్యూస్‌టుడే: జలవనరులను సద్వినియోగం చేసుకోవడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం మిషన్ కాకతీయ పథకం కింద చెరువుల అభివృద్ధి పనులు చేపట్టింది. సంబంధిత అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో గుత్తేదారులు తమ ఇష్టారాజ్యంగా పనులు కానిచ్చారు. మొదటి విడతలో రూ.39 లక్షల వ్యయంతో ఓదెల మండలంలోని కొలనూరు అల్లిమాసాని చెరువు అభివృద్ధి పనులు చేశారు. పనులు చేసిన కొద్దిరోజులకే పగుళ్లు బారడంతో చెరువు కింద ఆయకట్టు రైతులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. కొత్తగా నిర్మాణం చేసిన తూము పూర్తిగా పగుళ్లుబారడమే కాకుండా పక్కనే బుంగ ఏర్పడి నీరు పోతుంది. అంతేకాక మత్తడి కింద లీకేజీలు ఉండి కొద్దిరోజులకే చెడిపోయే అవకాశం ఉంది. పాలకులు, ఉన్నతాధికారులు స్పందించి చెరువు అభివృద్ధి పనులు నాణ్యతతో చేసేలా చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు.

మల్లన్న ఆలయంలో పూజలు

ఓదెల, న్యూస్‌టుడే: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఓదెల శ్రీమల్లికార్జునస్వామి ఆలయంలో పొత్కపల్లి ఎస్సై బి.ఓంకార్ యాదవ్ ఆదివారం మల్లన్నను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. విధుల్లో చేరిన మొదటిసారి ఆలయాన్ని సందర్శించి మల్లన్న ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది ముద్దసాని కుమారస్వామి, అర్చకులు ఎస్సైని సన్మానించి మల్లన్న చిత్రపటంతోపాటు, తీర్థప్రసాదాలు అందజేశారు.

పెద్దపల్లి

29 నుంచి డివిజన్‌స్థాయి పాఠశాల క్రీడలు

సుల్తానాబాద్, న్యూస్‌టుడే: ఈ నెల 29 నుంచి సెప్టెంబర్ 1 వరకు సుల్తానాబాద్‌లో డివిజన్‌స్థాయి పాఠశాల క్రీడలు నిర్వహించనున్నట్లు డివిజన్ కార్యదర్శి పంజాల కొమురయ్య పేర్కొన్నారు. ఈ పోటీల్లో సుల్తానాబాద్, కాల్వశ్రీరాంపూర్, ఎలిగేడు, జూలపల్లి మండలాల క్రీడాకారులు పాల్గొంటారని, 29న వాలీబాల్, 30న అథ్లెటిక్స్, 31న ఖోఖో, సెప్టెంబర్ 1న కబడ్డీ పోటీలు నిర్వహిస్తామన్నారు.

పాడి పంటల అబ్బాపూర్..!

అధికంగా సింగరేణి ఉద్యోగులు.. పంటలు, పశువులే జీవనాధారం

జూలపల్లి,న్యూస్‌టుడే: జూలపల్లి మండలంలో ఏ గ్రామంలో లేని విధంగా అబ్బాపూర్‌లో పశుసంపద ఉంటుంది. పచ్చని పంట పొలాలు బాగా ఉంటాయి. వ్యవసాయం మీదనే ఈ గ్రామం ఆధారపడి ఉంది. ప్రజల జీవనాధారం పాడిపంటలే. ఈ గ్రామంలో 617 కుటుంబాలుండగా 2355 జనాభా ఉంది. ఉదయం లేస్తే వ్యవసాయ పనులు చేసుకుంటుంటారు. నిజాం కాలంలో 'అబ్బుభాయి' ఈ గ్రామాధికారిగా పని చేసేవాడు. దీంతో అబ్బాపూర్ గ్రామంగా పేరొచ్చిందని చెప్తుంటారు. సింగరేణి ఉద్యోగులు అధిక సంఖ్యలోనే ఉన్నారు. ఈ గ్రామానికి ఐదు కిలోమీటర్ల దూరంలో జాతీయ రహదారి ఉంటుంది. రహదారి, విద్యుత్తు సౌకర్యాలు మెరుగ్గానే ఉన్నాయి. అభివృద్ధి పనుల కోసం రాజకీయాలకతీతంగా ప్రజలు పనిచేస్తారు.



పశువులు, పంటలు

ఈ గ్రామంలో 450 గేదెలు, 200 ఆవులున్నాయి. రోజుకు రెండు వందల లీటర్ల పాల ఉత్పత్తి ఉంటుంది. ఇక్కడి రైతులు పశు పోషణపై ప్రత్యేక శ్రద్ధ చూపుతారు. నాలుగు మందలుగా మేతకు విడిపోతుంటాయి. డి-83 కాల్వతోపాటు పెద్దాపూర్ పెద్ద చెరువు, ఈదులకుంట, పోచమ్మకుంట, బొల్లారంకుంటల కింద సుమారుగా వెయ్యికి పైగా ఎకరాల్లో వరి, పత్తి, మొక్కజొన్న, వేరుశనగ, కూరగాయల్లోని మిర్చి, టమాట, బెండ వంటి పంటలను సాగు చేస్తుంటారు. పత్తి పంట పూర్తి కాగానే మిర్చి పంట పండిస్తారు. శ్రీవరిని ఎక్కువగా సాగు చేయడానికి మొగ్గు చూపుతున్నారు. రబీ కాలంలో హైబ్రీడ్ వంగడాలను ఎంపిక చేసుకొని సాగుచేసి ఎక్కువ మంది రైతులు లాభాలను గడిస్తారు. సీతాఫలాలను పండించి పెద్దపల్లి మార్కెట్‌కు తీసుకెళ్లి అమ్ముతుంటారు.

సింగరేణి ఉద్యోగులు ఎక్కువ

ఈ గ్రామంలో సింగరేణి ఉద్యోగులు ఎక్కువగా ఉంటారు. 20 మంది వరకు సింగరేణిలో పని చేస్తుంటారు. ఉపాధ్యాయులు అయిదుగురు, విద్యుత్తు శాఖలో ఇద్దరు, ఇంజనీరింగ్ శాఖలో నల్గురు, పోలీస్‌శాఖలో ముగ్గురు విధి నిర్వహణలో ఉన్నారు. ఈగ్రామానికి చెందిన ఒకరు ఎంపీడీవోగా, ఇద్దరు ఆరోగ్యశాఖ సిబ్బంది ఉద్యోగ విరమణ పొందారు. ముగ్గురు విదేశాలకు వెళ్లారు.

అభివృద్ధికి ఐక్యంగా: టెక్కం సుధాకర్



అభివృద్ధి పనుల కోసం పార్టీలకతీతంగా ఇక్కడి రాజకీయ నాయకులు పని చేస్తుంటారు. ఎన్నికల సమయంలో వేర్వేరుగా పని చేసినప్పటికీ ఐకమత్యంతో ఉంటారు. ఈ గ్రామ ప్రజలు వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తారు. రహదారి సౌకర్యం బాగానే ఉంది. మౌలిక వసతులు కల్పించడానికి మరిన్ని పనులు చేయాల్సి ఉంది.

వసతులపై దృష్టి పెట్టాలి: బోయిని నాగరాజు



గ్రామంలో వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలి. వేసవి కాలంలో ఎస్సారెస్పీ నీరు వస్తేనే సరిపడా తాగునీరు అందుతుంది. మిషన్ భగీరథ పనులు ఇది వరకు ఈ గ్రామంలో ప్రారంభమే కాలేదు. నీటి ట్యాంకు నిర్మాణం కోసం గొయ్యి తవ్వి వదిలేశారు. గొయ్యి ప్రమాదకరంగా ఉంది. నిర్మాణం త్వరగా చేసేలా చర్యలు తీసుకోవాలి.

ఎక్కడ చూసినా పంట పొలాలే: దండె వెంకటేశ్వర్లు



అబ్బాపూర్ గ్రామ శివారులో ఎక్కడ చూసినా పంట పొలాలే కనిపిస్తాయి. ఎస్సారెస్పీ నీరు, పెద్దాపూర్ పెద్ద చెరువు, ఈగ్రామానికి చెందిన మూడు కుంటలతో పంటలు పండుతున్నాయి. సీతాఫలాలు కూడా పండిస్తారు. ఇక్కడ నాణ్యమైన సీతాఫలాలు లభిస్తాయి. పెద్దపల్లి మార్కెట్‌కు తీసుకెళ్లి అమ్ముతుంటారు.

పాడి పశువులతో ఆదాయం: అట్ల మోహన్‌రెడ్డి, గోపాలమిత్ర



పాడి పశువులతో మంచి లాభాలను గడించవచ్చు. ఒక పాడి పశువు రెండెకరాల పత్తి పంటతో సమానం. పచ్చి గడ్డి, దాణా ఇచ్చి పోషిస్తే ఆరోగ్యంగా ఉంటాయి. పాల దిగుబడి ఉంటుంది. మా గ్రామంలో మిగతా గ్రామాల కంటే ఎక్కువగా పశువులు ఉంటాయి. పాలతో చాలా మంది ఉపాధి పొందుతున్నారు.

పోలీసుల నిర్బంధ తనిఖీలు



సుల్తానాబాద్ మార్కండేయకాలనీలో తనిఖీలు చేస్తున్న పోలీసులు

సుల్తానాబాద్, న్యూస్‌టుడే: సుల్తానాబాద్ మార్కండేయకాలనీలో ఆదివారం ఉదయం పోలీసులు నిర్బంధ తనిఖీలు నిర్వహించారు. పలువురు అనుమానితులను అదుపులోకి తీసుకొని ధ్రువీకరణపత్రాలు సరిగ్గా లేని పలు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఎస్సైలు రాజు, దేవేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

అందని తాగునీరు...ఇబ్బందుల్లో ప్రజలు

అబ్బాపూర్(జూలపల్లి),న్యూస్‌టుడే: అబ్బాపూర్ గ్రామంలోని కుర్మవాడలో కొద్ది రోజులుగా తాగునీరు అందకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. స్టార్టర్ పని చేయకపోవడంతో తాగునీరు ప్రజలకు అందడం లేదు. ఫలితంగా చేదబావులు, చేతిపంపులను ఆశ్రయించాల్సి వస్తున్నదని పేర్కొన్నారు. స్టార్టర్‌ను తీసుకెళ్లి ఆరు రోజులు అవుతున్నదని, అయినా బాగు చేయక తాగునీటి సరఫరాపై నిర్లక్ష్యం వహిస్తున్నారని తెలిపారు. తరుచుగా తాగునీటి సరఫరా సక్రమంగా ఉండడం లేదని ఆరోపించారు. ఈ విషయమై సర్పంచి సీపెల్లి శ్రావణిని వివరణ కోరగా సాంకేతిక లోపంతో అయిదు రోజులుగా తాగునీరు అందని విషయం వాస్తవమేనన్నారు. తాను శిక్షణలో ఉన్నందున ఆలస్యం అయిందని, త్వరగా తాగునీరు అందే విధంగా చూస్తానని చెప్పారు.



స్టార్టర్ లేని డబ్బా

వినాయక మండపాలు...పూజలకు నిలయాలు

పెద్దపల్లి, న్యూస్‌టుడే: పెద్దపల్లిలో గణపతి నవరాత్రోత్సవాలు కన్నుల పండుగగా సాగుతున్నాయి. జిల్లా కేంద్రంలోని వివిధ మండపాల్లో ఆదివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆర్యవైశ్యభవన్‌లో వినాయకుడికి తమలపాకులతో అలంకరణ చేశారు. అనంతరం హోమం నిర్వహించారు. 6వ వార్డులో గణపతి మండపంలో కౌన్సిలర్ ఉప్పు రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. అమర్‌నగర్‌లోని భారీ వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే విధంగా వివిధ మండపాలల్లోని వినాయకుడి విగ్రహాల వద్ద ప్రతిరోజు రాత్రి భజన కార్యక్రమాన్ని పెద్దఎత్తున నిర్వహిస్తున్నారు.

సుల్తానాబాద్, పూసాల, కనుకుల(సుల్తానాబాద్): గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం సుల్తానాబాద్ మండలంలోని పలు వినాయక మండపాల వద్ద భక్తులు కుంకుమపూజలు, ప్రత్యేక పూజలు, అన్నదానం నిర్వహించారు. శాస్త్రీనగర్ అభయాంజనేయ దేవాలయంలో తెదేపా జిల్లా అధ్యక్షులు చింతకుంట విజయరమణారావు పాల్గొని ప్రత్యేక పూజలు చేసి అన్నదానంలో పాల్గొన్నారు. సాయిరి పద్మ, మహేందర్ దంపతులు, పూల రాజు, భక్తులు పాల్గొన్నారు. స్థానిక వైశ్యభవన్‌లో గణేషుడిని ధ్రువ(గరక గడ్డి) అలంకరణ చేశారు. అనంతరం మహిళలు కుంకుమ, ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మాడూరి ప్రసాద్, రామిడి శ్రీనివాస్, జూలూరి అశోక్, చకిలం మారుతి, అల్లెంకి ఆనందం, పల్లా కిషన్, మహేందర్, ప్రశాంత్, రవి పాల్గొన్నారు. పూసాలలో మహిళలకు, యువతులకు ముగ్గుల పోటీ నిర్వహించి బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఎస్సై రాజు, టీటీఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు తానుపర్తి తిరుపతిరావు, ఉప సర్పంచి శ్రీనివాస్, ఎంపీటీసీ బుర్ర మౌనిక, నాయకులు పాల్గొన్నారు. కనుకులలో గణేష్ మండలి వద్ద సామల వంశీ అన్నదానం నిర్వహించారు.



సుల్తానాబాద్ వైశ్యభవన్‌లో ధృవ అలంకరణలో వినాయకుడు

పెద్దపల్లిపట్టణం: వినాయక నవరాత్రోత్సవాల్లో భాగంగా పెద్దపల్లి మండలం అప్పన్నపేటలోని గణపతి మండపంలో మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆ గ్రామ సర్పంచి మందల రమాదేవి ఆధ్వర్యంలో గణపతికి పూజలు చేశారు. నాయకులు మందల సత్యనారాయణరెడ్డి, శ్రీనివాస్, మహేందర్, కుమార్, సత్యం పాల్గొన్నారు.

పెద్దాపూర్(జూలపల్లి): పెద్దాపూర్‌లోని గణేశ్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మంటపం వద్ద ఆదివారం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కరీంనగర్‌లోని నేత్ర వైద్య నిపుణులు అనిల్‌కుమార్ అన్నదాన కార్యక్రమం నిర్వహించగా గ్రామస్థులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. అన్నదానంలో నాయకులు రాములుగౌడ్, జ్యోతిబస్, అశోక్‌గౌడ్, మహేశ్, నరేశ్ ఉన్నారు.



పెద్దపల్లి: పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు



పెద్దపల్లి: భారీ గణపతికి పూజలు చేస్తున్న యువకులు

కాల్వశ్రీరాంపూర్: గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని కాల్వశ్రీరాంపూర్‌లోని ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. సురుల పోచం, భాగ్యలక్ష్మి దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ గోపగొని సారయ్య గౌడ్, సర్పంచి మాదాసి సతీష్, ఎంపీటీసీ సభ్యుడు పొట్యాల మొండయ్య, గొర్రెల పెంపకం జిల్లా డైరెక్టర్ తాత రాజు యాదవ్, నాయకులు వోడ్నాల శ్రీనివాస్, ఆడెపు రాజు, బూర్ల రమ, రాజేష్, సామికిరణ్, సాయి, తరుణ్, మణిరాజ్, క్రాంతి పాల్గొన్నారు.



పెద్దపల్లి వైశ్య భవన్‌లో హోమం నిర్వహిస్తున్న దృశ్యం

ఓదెల: గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఓదెల మండలం గుండ్లపల్లెలో ఆదివారం మాజీ శాసనసభ్యులు సీహెచ్ విజయరమణారావు గణేశ్ మండపంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఉపసర్పంచి పూలుగు సమ్మిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. సర్పంచి పుప్పాల శంకర్, నాయకులు పెద్దిరెడ్డి కుమార్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, మారం పోశాలు, కేశవరెడ్డి, గుర్రాల రవీందర్‌రెడ్డి, ముక్కిస మల్లారెడ్డి, వి.మల్లయ్య తదితరులున్నారు.



సుల్తానాబాద్‌లో కుంకుమ పూజలు చేస్తున్న మహిళలు

ప్రాజెక్టుల నిర్మాణాలపై బహిరంగ చర్చకు సిద్ధం

కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్



కాళేశ్వరానికి నీళ్లు ఇస్తామని గతేడాది మంత్రి హరీశ్‌రావు పేర్కొన్న పత్రికల కథనాన్ని చూపుతున్న మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్

సుభాష్‌నగర్(కరీంనగర్), న్యూస్‌టుడే : ప్రాజెక్టుల నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ ఏనాడూ వ్యతిరేకం కాదని, 2014 సంవత్సరానికి ముందు ఎన్ని ప్రాజెక్టుల నిర్మించామో.. ఎన్ని లక్షల ఎకరాలకు నీళ్లిచ్చామో నిరూపించడానికి తాము సిద్ధమని, దీనిపై ప్రభుత్వం బహిరంగ చర్చకు రావాలని కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఆదివారం కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ప్రాజెక్టులకు అడ్డు వస్తోందని పదే పదే మంత్రి హరీష్‌రావు విమర్శలు మానుకోవాలని, లేదంటే తీవ్ర వ్యతిరేకత ఎదుర్కొనాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రాజెక్టుల నిర్మాణం చేత కాకపోవడంతోనే కాంగ్రెస్‌పై ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఎల్ ఎండీ, ఎస్‌ఆర్‌ఎస్‌పీ, మధ్య మానేరులో 70 శాతం పనులు, ఎల్లంపల్లి ప్రాజెక్టు ఎవరు కట్టారని ప్రశ్నించారు. వరదకాల్వకు 2004లో మంత్రిగా ఉండి తట్టెడు మట్టి పోయలేదన్నారు. మేడిగడ్డను మహారాష్ట్రలో తాకట్టు పెట్టారన్నారు. 2013 భూసేకరణ చట్టం అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని, భూములు కోల్పోయిన బాధితులు కోర్టులను ఆశ్రయిస్తే కాంగ్రెస్‌పై నెట్టివేయడం సరైంది కాదన్నారు. గౌరవెల్లిలో ఆ గ్రామానికి చెందిన నలుగురిలో తెరాసకు చెందిన వారే కోర్టుకు వెళ్లారని, అవసరమైతే నిఘా విభాగంతో తెలుసుకోవాలన్నారు. నీటి పారుదల శాఖ మంత్రి పూర్తిగా అబద్ధాల భజనమండలి శాఖగా మారారని ఎద్దేవా చేశారు. వచ్చే ఏడాదికి కాళేశ్వరం నీళ్లు ఇస్తామని 2016 ఆగస్టు 27న స్వయంగా విలేకరుల సమావేశంలో మంత్రి హరీశ్‌రావు ప్రకటించారని, ఏడాది పూర్తవుతున్నా నీళ్లు లేకపోగా పర్యావరణ అనుమతుల పేరుతో జాతర నడిపిస్తున్నారని మండిపడ్డారు. అనుమతులు రాకపోతే పనులు, శంకుస్థాపనలు ఎలా చేస్తారని నిలదీశారు.

మెడికల్ కళాశాల కావాలా? వద్దా? : కరీంనగర్‌కు వైద్య కళాశాల కావాలా? వద్దా? అనే విషయంపై 29న జరిగే జడ్పీ సమావేశంలో తీర్మానం చేయాలని మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ తెలిపారు. మెడికల్ కళాశాల అవసరమని గతంలో ప్రభుత్వం ఇచ్చిన వివరాలతో జడ్పీ అధ్యక్షురాలతో పాటు జడ్పీటీసీలు, ఎంపీపీలకు, కోఆప్షన్ సభ్యులకు లేఖలు పంపించడం జరిగిందన్నారు. 27 ఏప్రిల్ 2015లో రాజకీయ పార్టీలు అన్ని అఖిలపక్షంగా ఏర్పడి కరీంనగర్‌కు ప్రభుత్వ మెడికల్ కళాశాల సాధించుకునేందుకు ఏకగ్రీవంగా తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపించినా స్పందన లేదన్నారు. ఇప్పటికైనా మెడికల్ కళాశాలపై స్పష్టంగా తీర్మానం చేయాలని కోరినట్లు తెలిపారు. సమావేశంలో మాజీ మేయర్ డి.శంకర్, ఫ్లోర్ లీడర్ ఆకుల ప్రకాశ్, నాయకులు బుచ్చిరెడ్డి, సరిళ్లప్రసాద్, డి.మధు, మునీందర్, నాగిశేఖర్, శ్రీనివాస్, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లా బాస్కెట్‌బాల్ జట్ల ఎంపిక



బాస్కెట్‌బాల్ ఆడుతున్న విద్యార్థులు

జగిత్యాల క్రీడావిభాగం, న్యూస్‌టుడే: ఉమ్మడి కరీంనగర్ జిల్లా సబ్‌జూనియర్ బాస్కెట్‌బాల్ బాలబాలికల జట్లను ఆదివారం జగిత్యాలలో జరిపిన పోటీల్లో ఎంపిక చేసినట్లు జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి బి.అనంతరెడ్డి తెలిపారు. ఎంపికైనవారు సెప్టెంబరు 9, 10 తేదీల్లో జగిత్యాలలో జరిగే రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్ బాస్కెట్‌బాల్ పోటీల్లో పాల్గొంటారన్నారు. ఎంపికైన వారిలో బాలుర జట్టులో కె.రశ్మిత్ పాటిల్, కె.పవన్, ఇ.సిద్ధు, సీహెచ్.చందు, ఎన్.శ్రేయస్, వి.ముఖేశ్‌రెడ్డి, ఎం.ప్రవీణ్, సీహెచ్.విష్ణు, ఎం.జయవర్ధన్, ఎస్.శశాంక్, కె.హర్షిక్‌కుమార్, కె.వి.సాయిశ్రీవైష్ణవ్, జె.కార్తీక్, ఎ.విజయ్‌కిరణ్, జి.సాయికిరణ్, కె.వి.సాయిశ్రీవైభవ్ ఉన్నారు. బాలికల జట్టులో జి.సంధ్య, వై.హేమలత, హెచ్.రేణుక, ఎ.సరిత, కె.శిల్ప, ఆర్.హర్షిత, డి.శ్రీహాస, కె.శ్రీఖరి, మహిన్ అంజూమ్, జి.శ్రీవిద్య, బి.ప్రియచైతన్య, జి.వైష్ణవి, జి.సంతోషిణి, కె.హర్షిణి, ఎన్.మాసన, ఎం.నవ్య ఉన్నారు. ఎంపిక పోటీలను పీఈటీలు, పీడీలు పి.విశ్వప్రసాద్, జి.నిరంజన్, కె.రవికుమార్, జి.శ్రీధర్‌రావు, పి.కృష్ణప్రసాద్, అజయ్, ప్రేమ్, సాగర్, వేణు, సుధాకర్, ప్రశాంత్, సామంత్, శ్రీరామ్, సతీష్, సమిత్ సామ్రాట్, మంగ నిర్వహించారు.

జాతీయ క్రీడాదినోత్సవ క్రీడలు

జగిత్యాల క్రీడావిభాగం : హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ పుట్టినరోజయిన జాతీయ క్రీడాదినోత్సవం పురస్కరించుకుని ఈనెల 29న జగిత్యాలలోని మినీ స్టేడియంలో 17 ఏళ్ల విభాగంలోపు బాలబాలికలకు బాస్కెట్‌బాల్, కబడ్డీ, ఖోఖో పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా యువజన క్రీడల అభివృద్ధి అధికారి శ్యాంప్రకాశ్ తెలిపారు. ఈ క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులు తప్పనిసరిగా జనన ధ్రువీకరణ పత్రంతో ఈనెల 29న ఉదయం 9 గంటలకు మినీస్టేడియంలో రిపోర్ట్ చేయాలన్నారు. కబడ్డీలో పాల్గొనే బాలుర బరువు 57 కిలోల్లోపు, బాలికలు 54 కిలోల్లోపు ఉన్నవారు అర్హులన్నారు. ఇందులో గెలుపొందిన జట్లకు బహుమతులను అందించనున్నట్లు వివరించారు.



మాట్లాడుతున్న శ్రీనివాస్‌రెడ్డి

కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయండి

ముకరంపుర : తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేస్తూ.. పార్టీ పరంగా సెప్టెంబరు 11న కలెక్టరేట్ ఎదుట చేపట్టే ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భాజపా జిల్లా అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో జిల్లా పదాధికారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రం రాకముందు సెప్టెంబరు 17న విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని పిలుపునిచ్చిన కేసీఆర్, అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్వహించకపోవడం సిగ్గుచేటన్నారు. ప్రభుత్వ పరంగా నిర్వహించాలనే డిమాండ్‌తో ఈ ముట్టడి కార్యక్రమం చేపడుతున్నట్లు పిలుపునిచ్చారు. గ్రామ స్థాయిలో కార్యకర్తలు, నాయకులతో కలిసి సమావేశం నిర్వహించి ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా నిజామాబాద్‌లో నిర్వహిస్తున్న బహిరంగ సభకు కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ హాజరవుతున్నారని చెప్పారు. రాష్ట్ర నాయకులు వేణుగోపాల్, కన్నబొయిన ఓదలు శంకర్, జిల్లా నాయకులు నాగేశ్వర్‌రెడ్డి, గణపతి, మండల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రైవేటీకరిస్తే వినియోగదారులకే నష్టం

విద్యుత్తు కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పద్మారెడ్డి

గంగాధర, న్యూస్‌టుడే: విద్యుత్తు సంస్థల నిర్వహణ బాధ్యతలను ప్రైవేటుకు అప్పగిస్తే కార్మికులు, సిబ్బందికి నష్టం జరుగుతుందో లేదో గానీ వినియోగదారులకు మాత్రం తీరని నష్టం జరుగుతుందని విద్యుత్తు కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నిమ్మ పద్మారెడ్డి పేర్కొన్నారు. గంగాధరలో ఆదివారం విద్యుత్తు కార్మికులు, సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రైవేటీకరణ ద్వారా విద్యుత్తు సిబ్బందికి సకాలంలో జీతాలు అందవని, పారిశ్రామిక వేత్తలు లాభాపేక్షతో పనులు చేస్తారని, దీంతో అన్ని విభాగాల్లోనూ నష్టం వాటిల్లుతుందన్నారు. కొన్ని రాష్ట్రాల్లో నిర్వహణ చేతకాక ప్రైవేటు సంస్థలు చేతులెత్తేశాయని తెలిపారు. 24 వేల మంది కార్మికులను క్రమబద్ధీకరించాలని ఆందోళన చేస్తే ప్రభుత్వం అంగీకరించిందని చెప్పారు. మన రాష్ట్రంలో గతంలో ప్రైవేటీకరణ చేస్తామని నిర్ణయించడంతో అడ్డుకున్నామని, చివరకు అప్పటి సర్కారును కూడా గద్దె దింపామని పేర్కొన్నారు. 67 ఏళ్లుగా కార్మికుల సంక్షేమం కోసం తెలంగాణ విద్యుత్తు కార్మికుల సంఘం 1104 పోరాటం చేస్తోందన్నారు. గతంలో మన కార్మికులు చేసినట్లుగా ప్రస్తుతం చేస్తున్న పనుల్లో నాణ్యత ఉండటం లేదని చెప్పారు. పనులు పొందిన గుత్తేదారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుండటంతో విద్యుత్తు కార్మికులు, సిబ్బంది ప్రమాదాల బారిన పడుతున్నారని ఆరోపించారు. వచ్చే నెల 8న జరిగే ఎన్నికల్లో సంఘం అభ్యర్థులనే గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ, ఐఎన్‌టీయూసీ సంఘంతోనే నష్టం వాటిల్లుతోందన్నారు. క్షేత్రస్థాయిలో సిబ్బందిని నియమించకపోవడంతో అధిక పని భారంతో ఇబ్బందులు పడుతున్నారని, ఖాళీలను భర్తీ చేయాలని కోరారు. ప్రతి గ్రామానికి విద్యుత్తు సహాయకుడిని నియమించాలని డిమాండ్ చేశారు. విద్యుత్తు పనుల్లో నిమగ్నమైన సమయంలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, లేకపోతే ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని చెప్పారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.అంజయ్య, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి రమణారావు, డివిజన్ అధ్యక్షుడు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

భగత్‌నగర్, న్యూస్‌టుడే: తెలంగాణ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ కోర్సు ఉచిత శిక్షణ ఇస్తున్నామని, ఆన్‌లైన్‌లో సెప్టెంబరు 8లోగా దరఖాస్తు చేసుకోవాలని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు యాదయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర సర్వీస్ పరీక్షలతో పాటు, బ్యాంకింగ్, ఆర్ఆర్‌బీ, స్టాఫ్ సెలక్షన్ కమిషన్ తదితర పోటీ పరీక్షలకు ఉపయుక్తంగా ఉండేలా ఫౌండేషన్ కోర్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. www.tsstudycircle.in ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, గతంలో ప్రభుత్వ పరంగా శిక్షణ తీసుకొన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవద్దని పేర్కొన్నారు.

రౌడీ షీటర్ దారుణ హత్య

- హతుడు, హంతకుడు పాత నేరస్థులే
- భూ వివాదంలో కక్ష నేపథ్యంలో ఘటన
- మారణాయుధాలతో దాడి చేసి ఘాతుకం

గోదావరిఖని, న్యూస్‌టుడే: గోదావరిఖనిలో ఆదివారం ఉదయం జరిగిన పాత నేరస్థుడి హత్య సంచలనం సృష్టించింది. కత్తులు, వేట కొడవళ్లతో నేరుగా ఇంటికి వచ్చిన నిందితులు ఈ ఘటనకు పాల్పడ్డారు. గోదావరిఖని ఒకటో పట్టణ పోలీసులు, మృతుడి కుటుంబ సభ్యుల కథనం ప్రకారం పట్టణంలోని ఉదయ్‌నగర్‌కు చెందిన ఆరుకోళ్ల శ్రీనివాస్(40) అలియాస్ బుగ్గల్ భార్యా పిల్లలతో కలిసి నివాసం ఉంటున్నాడు. ఉదయం శ్రీనివాస్ తన గదిలో ఉండగా పెద్ది రవిశంకర్‌తో పాటు మరికొందరు గుర్తు తెలియని వ్యక్తులు ఇంటికి వచ్చి 'శ్రీను ఉన్నాడా!' అని అడిగారు. భార్య అంజలి విషయం శ్రీనివాస్‌కు చెప్పడంతో లోపలికి పిలిచారు. అప్పటికే వారి చేతుల్లో ఉన్న కత్తులను చూసిన అంజలి అడ్డుకునే ప్రయత్నం చేసింది. దీంతో ఆమె కుడి చేయి బొటన వేలు, చూపుడు వేలుపై కత్తితో దాడి చేయడంతో ఆమె కేకలు వేసింది. వెంటనే శ్రీనివాస్ ఉన్న గదిలోకి దూరిన వ్యక్తులు కత్తులు, వేట కొడవళ్లు, జంబియాతో అతడిపై దాడి చేశారు. తలపై దాడి చేయడంతో ఎడమ కన్ను పై భాగంలో తలపై తీవ్ర గాయం కావడంతో మెదడు బయటకు పడింది. వీటితో పాటు శరీరంపై కత్తిపోట్లు, తల్వార్ గాట్లు కావడంతో తీవ్ర రక్తస్రావమై అక్కడికక్కడే మృతి చెందాడు. శ్రీనివాస్ మృతి చెందినట్లు నిర్ధరించుకున్న తర్వాతనే ఇంటి నుంచి బయటకు వచ్చిన నిందితులు అక్కడి నుంచి పరారయ్యారు. అనంతరం తమకు అందిన సమాచారం మేరకు పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి విచారణ జరిపారు. నిందితులు ఆటోలో వచ్చినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల మేరకు విచారణ చేపట్టిన పోలీసులకు కొన్ని ఆధారాలు సేకరించారు. సంఘటన స్థలంలో మరిన్ని ఆధారాల కోసం క్లూస్ బృందం రంగంలోకి దిగి విచారణ చేపట్టింది. పోలీసు జాగిలంతో నిందితుల ఆధారాల కోసం ప్రయత్నించారు. ఘటనా స్థలాన్ని రామగుండం పోలీసు కమిషనర్ విక్రమ్‌జీత్ దుగ్గల్ పరిశీలించి కుటుంబ సభ్యులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. డీసీపీ విజేందర్‌రెడ్డి, ఖని ఏసీపీ అపూర్వరావు, ఒకటో పట్టణ సీఐ కృష్ణ సంఘటన జరిగిన తీరు ఆధారంగా విచారణ చేపట్టారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని విచారణ చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా హత్యకు గురైన శ్రీనివాస్‌పై గతంలో జరిగిన పోలీస్ కానిస్టేబుల్ రమేశ్ హత్య కేసుతో పాటు మరికొన్ని కేసులున్నాయి. దీంతో అతడిపై గోదావరిఖని పోలీసుస్టేషన్‌లో రౌడీషీట్ తెరిచారు. ప్రస్తుతం శ్రీనివాస్ ఓ దినపత్రికలో పాత్రికేయుడిగా పని చేస్తున్నాడు.


శ్రీనివాస్ భార్య నుంచి వివరాలు తెలుసుకుంటున్న సీపీ విక్రమ్‌జీత్ దుగ్గల్


హతుడి గదిలో లభించిన పత్రాలు, పుస్తకాలను పరిశీలిస్తున్న ఏసీపీ అపూర్వరావు


రోదిస్తున్న శ్రీనివాస్ కుటుంబ సభ్యులు

భూ వివాదమే కారణం!

భూ వివాదం విషయంలోనే ఆరుకోళ్ల శ్రీనివాస్ అలియాస్ బుగ్గల శీను హత్యకు గురైనట్లు భావిస్తున్నారు. మంచిర్యాలలో నివాసం ఉంటున్న గోదావరిఖనికి చెందిన పెద్ది రవిశంకర్ ఓ విశ్రాంత కార్మికుడికి మంచిర్యాలలో భూమి కొనిచ్చాడు. గోదావరిఖనిలో నివాసం ఉండే విశ్రాంత కార్మికుడు భూ వివాదాన్ని పరిష్కరించాలని.. లేదంటే తన డబ్బులు తనకు తిరిగి ఇవ్వాలని రవిశంకర్‌పై ఒత్తిడి పెంచాడు. రవిశంకర్ భూ వివాదాన్ని సెటిల్ చేసేందుకు ప్రయత్నించినా పరిష్కారం కాలేదు. ఈ క్రమంలోనే విశ్రాంత కార్మికుడు మంచిర్యాల పోలీసులకు అతడిపై ఫిర్యాదు చేశాడు. అయినా అక్కడ ఎలాంటి న్యాయం జరగకపోవడంతో గోదావరిఖనిలో కూడా పోలీసులను ఆశ్రయించాడు. భూమికి సంబంధించిన వివాదాలను కోర్టులోనే పరిష్కరించుకోవాలని పోలీసులు సూచించడంతో ఏం చేయాలో తెలియని విశ్రాంత కార్మికుడు ఆరుకోళ్ల శ్రీనివాస్‌ను ఆశ్రయించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే రవిశంకర్‌కు శ్రీనివాస్ వెంటనే భూమికి సంబంధించిన వివాదాన్ని పరిష్కరించాలని హెచ్చరిక చేసినట్లు భావిస్తున్నారు. లేదంటే అతనికి డబ్బులు ఇవ్వాలని ఒత్తిడి పెంచినట్లు ప్రచారం జరుగుతోంది. భూమి వివాదం పరిష్కరించకుంటే తీవ్రంగా ఉంటుందని రవిశంకర్‌ను హెచ్చరించిన నేపథ్యంలోనే అతను పగ పెంచుకున్నట్లు తెలుస్తోంది. ఏడాది కాలంగా విశ్రాంత కార్మికుడు, రవిశంకర్ మధ్య వివాదం నడుస్తున్నప్పటికీ ఇటీవలే ఈ విషయం శ్రీనివాస్ వద్దకు చేరింది. శ్రీను నుంచి ఒత్తిడి పెరుగుతుండటంతో అంతగా ఆర్థికంగా లేని రవిశంకర్ మరికొంత మందితో కలిసి హత్యకు పథకం వేసినట్లు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే రవిశంకర్‌తో పాటు గోదావరిఖని ఐబీకాలనీ, జీఎం కాలనీలకు చెందిన మరో ముగ్గురిని వెంట పెట్టుకుని ఆటోలో శ్రీనివాస్ ఇంటికి ఉదయం చేరుకొని కత్తులు, వేటకొడవళ్లతో దాడి చేసి చంపారు.

విశ్రాంత ఉద్యోగికి పరిహారం చెల్లించాలి

రాష్ట్ర ఫోరం తీర్పు

జగిత్యాల, న్యూస్‌టుడే: పదవీ విరమణానంతరం రావాల్సిన చెల్లింపుల్లో జాప్యం చేసినందుకు విశ్రాంత ఉద్యోగికి పరిహారం చెల్లించాల్సిందేనని రాష్ట్ర వినియోగదారుల ఫోరం స్పష్టం చేసింది. వివరాల్లోకి వెళితే... కరీంనగర్ వైద్య ఆరోగ్యశాఖలో 1967లో టైపిస్ట్‌గా చేరిన జగిత్యాల పురాణిపేటకు చెందిన టి.ప్రకాష్‌రావు వివిధ హోదాల్లో పనిచేసి 2005 డిసెంబర్ 31న సహాయ సంచాలకుడిగా పదవీ విరమణ పొందారు. పదోన్నతుల ప్రకారం ప్రత్యేక వేతనానికి సంబంధించి ప్రాథమిక చెల్లింపులు చెల్లించాలని మూడేళ్లు అధికారుల చుట్టూ తిరిగినా పట్టించుకోకపోవడంతో ప్రకాష్‌రావు కరీంనగర్ వినియోగదారుల ఫోరాన్ని ఆశ్రయించగా 2015 మార్చిలో వైద్య ఆరోగ్య శాఖలో సేవాలోపం ఉందని విశ్రాంత ఉద్యోగిని ఇబ్బంది పెట్టినందుకు రూ.50వేల పరిహారం, రూ.5వేలు ఖర్చుల కింద చెల్లించాలని తీర్పునివ్వగా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు రాష్ట్ర ఫోరం ఆశ్రయించారు. కేసు పూర్వాపరాలను పరిశీలించిన రాష్ట్ర వినియోగదారుల కమీషన్ న్యాయమూర్తి బి.ఎన్.రావు నల్లా జిల్లా ఫోరం ఇచ్చిన తీర్పును అమలు చేయాలని వైద్య ఆరోగ్య శాఖకు ఆదేశించారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరి దుర్మరణం

మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

కొండపాక: రహదారిపై నిలిపి ఉంచిన లారీని కారు ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు మృతిచెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన కొండపాక శివారులోని రాజీవ్‌రహదారిపై ఆదివారం ఉదయం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కరీంనగర్ జిల్లా గన్నేరువరానికి చెందిన బత్తిని రాజమల్లు(26) తన అన్న శేఖర్(28) విదేశం నుంచి వస్తుండడంతో గ్రామానికి చెందిన స్నేహితులు మహంకాళి అనిల్(28), కూర సంతోష్(27)తో కలిసి కారులో హైదరాబాద్ వెళ్లారు. నలుగురు స్వగ్రామానికి తిరిగి వస్తుండగా కొండపాక శివారులోని మెదక్ ఇంజినీరింగ్ కళాశాల సమీపంలో రాజీవ్ రహదారిపై నిలిపివున్న ఇనుపచువ్వల లారీని అదుపుతప్పి ఢీకొంది. లారీలోని ఇనుపచువ్వలు కారులోకి దూసుకుపోయాయి. ప్రమాదంలో సంఘటన స్థలంలోనే అనిల్, రాజమల్లు అక్కడికక్కడే మృతిచెందారు. శేఖర్, సంతోష్‌కు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న కొండపాక 108 అంబులెన్స్ సిబ్బంది మహేందర్, శ్రీనివాస్ క్షతగాత్రులను బయటకు తీసి సిద్దిపేటలోని ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. టోల్‌గేట్ అంబులెన్స్ సిబ్బంది బాల్‌రాజు తదితరులు పోలీసుల సహకారంతో లారీ కింది నుంచి కారును ఎంతో శ్రమించి బయటకు తీశారు. మృతదేహాలకు పంచనామా నిర్వహించి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై సంతోష్‌కుమార్ తెలిపారు.


ఘటన స్థలిలో కారు

ఆవిరైన ఆశలు

గన్నేరువరం, న్యూస్‌టుడే: ఇంటికి పెద్ద దిక్కుగా ఉంటున్న కుమారుల మృతి ఆ కుటుంబాల్లో తీరని శోకాన్ని మిగిల్చింది. అనుకొని మృత్యువు ఆశలు గల్లంతు చేసింది. సిద్దిపేట జిల్లా కొండపాక రాజీవ్‌రహదారిపై ఆదివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో మండలానికి చెందిన ఇద్దరు యువకులు దుర్మరణం పాలయ్యారు. మండలకేంద్రానికి చెందిన బత్తిని రాజమల్లు(27) సోదరుడు రాజశేఖర్ రెండేళ్ల క్రితం ఉపాధి కోసం గల్ఫ్‌కి వెళ్లాడు. స్వగ్రామానికి వస్తున్నట్లు సమాచారం ఇవ్వడంతో సోదరుడిని శంషాబాద్ విమానశ్రయం నుంచి తీసుకువచ్చేందుకు వెళ్దామని రాజమల్లు తన సమీప మిత్రులు అదే గ్రామానికి చెందిన కూన సంతోష్, చొక్కారావుపల్లికి చెందిన మాంకాలి అనిల్(26)కు సమాచారం ఇచ్చాడు. సంతోష్‌కు చెందిన కారులో శనివారం రాత్రి ముగ్గురు శంషాబాద్‌కు పయనమయ్యారు. ఆదివారం ఉదయం రాజశేఖర్‌ను కలుసుకొని కారులో తిరుగుపయనం కాగా సిద్దిపేట జిల్లా కొండపాక రాజీవ్‌రహదారిపై ప్రమాద ఘటన చోటుచేసుకుంది. రాజమల్లుకు ఏడాదిన్నర క్రితమే వివాహం కాగా కూలీ పని చేసుకుంటూ ఉపాధి పొందుతున్నాడు. చొక్కారావుపల్లికి చెందిన అనిల్ ఇంటికి పెద్ద దిక్కుగా ఉంటూ కూలీ పనితో ఆసరాగా నిలుస్తున్నాడు. వారిపైనే భారం మోపి బతుకుతున్న కుటుంబసభ్యులు కుమారుల మృతిని జీర్ణించుకోలేకపోతున్నారు. సాయంత్రం సమయంలో ఇరువురికి అంత్యక్రియలు పూర్తి చేశారు. ఈ ఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది.



క్షతగాత్రులు రాజశేఖర్, సంతోష్



మృతులు రాజమల్లు,అనిల్(పాత చిత్రాలు)

చెట్టుకు ఢీకొన్న కారు నలుగురికి గాయాలు

వేములవాడ గ్రామీణం, న్యూస్‌టుడే: వేములవాడ మండలంలోని పాజుల్‌నగర్ శివారులో మలుపు వద్ద ఆదివారం ప్రమాదవశాత్తు కారు చెట్టుకు ఢీకొన్న సంఘటనలో నలుగురు గాయపడ్డారు. హైదరాబాద్‌లోని కుషాయిగూడకు చెందిన వెంకట్, భాగ్యలక్ష్మీ, హన్మండ్లు, సురేఖలు వేములవాడ రాజన్న దర్శించుకొని కొండగట్టు అంజనేయస్వామి దైవదర్శనానికి కారులో వెళ్లారు. తిరుగు ప్రయాణంలో వేములవాడలోని పాజుల్‌నగర్ శివారులో మలుపు వద్ద కారు అదుపు తప్పి తాటి చెట్టును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు ముందు భాగం దెబ్బతిని కారులో ప్రయాణిస్తున్న నలుగురికి గాయాలయ్యాయి. వారిని చికిత్స కోసం 108లో రాజన్న సిరిసిల్ల జిల్లా ఏరియా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు విచారణ చేపట్టారు.


పాజుల్‌గన్ శివారులో చెట్టును ఢీకొన్న కారు

ఎలాంటి క్రీడా నేపథ్యం లేని కుటుంబాల నుంచి వచ్చిన గ్రామీణ విద్యార్థులు వివిధ ఆటల్లో రాణిస్తున్నారు. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో పతకాల పంట పండిస్తున్నారు. ఆడుకునేందుకు సరైన వసతులు లేకున్నా వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు ధర్మారం ఆదర్శ పాఠశాల విద్యార్థులు. ఈ పాఠశాల నుంచి మూడేళ్లుగా ఏటా కనీసం 40 మందికి పైగా విద్యార్థులు రాష్ట్ర స్థాయి, కనీసం నలుగురు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటున్నారు. వివిధ ప్రాంతాలు, పట్టణాల్లో ప్రత్యేక శిక్షణలు పొంది పోటీలకు వచ్చే క్రీడాకారులతో తలపడి అద్భుత విజయాలు సాధిస్తున్నారు. కన్నవారికి, చదివిన పాఠశాలకు, ఊరికి పేరు తెస్తున్న ధర్మారం పాఠశాల విద్యార్థుల నేపథ్యంపై 'న్యూస్‌టుడే' కథనం. -న్యూస్‌టుడే, ధర్మారం

ఆటల్లో సత్తా చాటుతున్న పల్లె విద్యార్థులు

జాతీయ స్థాయిలో ధర్మారం ఆదర్శ పాఠశాల క్రీడాకారులు



పల్లె నుంచి ఢిల్లీ వరకు



వివిధ క్రీడల్లో సత్తా చాటిన ఆదర్శ పాఠశాల విద్యార్థులు

రాష్ట్ర స్థాయిలో పలువురి సత్తా

● పాఠశాలలో పదో తరగతి చదువుతున్న సింగిరి ప్రత్యూష షాట్‌పుట్‌లో రాణిస్తోంది. గతేడాది పరుగుల్లో, కరీంనగర్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని 400 మీటర్ల పరుగులో మూడోస్థానంలో నిలిచింది. అంతకుముందు కరీంనగర్‌లో మొదటిస్థానంలో నిలిచి బంగారు పతకం సాధించింది. ● చామనపల్లికి చెందిన మండలి అనూష 800 మీటర్లు, 100 మీటర్ల పరుగులో రాణిస్తోంది. ● పదో తరగతి విద్యార్థి కొప్పుల నిఖిల్ టెన్నిస్‌బాల్ క్రికెట్‌లో గోదావరిఖనిలో నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ● తొమ్మిదో తరగతి చదువుతున్న కలవేని ప్రవళిక సాఫ్ట్‌బాల్, ఖోఖోలో సత్తాచాటుతోంది. ఆగస్టు 19 నుంచి 21 వరకు వరంగల్లులో రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంది. ఈమె సోదరి మాళవిక ఖోఖోలో రాణిస్తోంది. ● బాక్స శిరీష హ్యాండ్‌బాల్‌లో రెండుసార్లు రాష్ట్రస్థాయి పోటీల్లో ఉమ్మడి జిల్లా తరపున ఆడింది. ● కమ్మర్‌ఖాన్‌పేటకు చెందిన లావణ్య అఖిల అథ్లెటిక్స్‌లో పతకాలు సాధిస్తోంది. ఖేలో ఇండియా పోటీల్లో రాష్ట్రస్థాయిలో షాట్‌పుట్‌లో 6.6 మీటర్లు విసిరి నాలుగో స్థానంలో నిలిచింది. ● హ్యాండ్‌బాల్ పోటీల్లో ఆజ్మీరా శిరీష, ఎండీ. అయేషా వాలీబాల్ ఆటలో, సాఫ్ట్‌బాల్ పోటీల్లో గోళ్ల నందిని, అప్పాల అజయ్ రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్నారు.

రోల్‌బాల్‌లో మమత ప్రతిభ



ఇంటర్ రెండో సంవత్సరం చదువుతున్న జెట్టి మమత ఆటల్లోనూ తనదైన ముద్ర వేస్తోంది. గతేడాది పాఠశాలల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో కరీంనగర్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి రోల్‌బాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచింది. వరంగల్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లో రాణించి పుణేలో జరిగిన అండర్-19 కళాశాలల జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ పోటీల్లో మమత తెలంగాణ జట్టు తరపున కీలకంగా వ్యవహరించి మన్ననలు పొందింది. ప్రభుత్వ ఉద్యోగం సాధించడమే తన లక్ష్యమని ఆమె చెబుతోంది.

హ్యాండ్‌బాల్‌లో శిరీష సత్తా



ఇంటర్ రెండో సంవత్సరం విద్యార్థిని లావుడ్య శిరీష హ్యాండ్‌బాల్‌లో జాతీయ స్థాయిలో సత్తా చాటింది. గతేడాది హన్మకొండలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొని జాతీయ స్థాయికి ఎంపికైంది. దిల్లీలో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో రాష్ట్ర జట్టు రెండు విజయాలు సాధించింది. జట్టు సెమీస్‌కు చేరడంలో ప్రధాన భూమిక పోషించింది. శిరీష తరగతిలో అందరికంటే ముందే ఉంటోందని ప్రిన్సిపల్ దీనా వివరించారు.

రాజేశ్వరి పరుగెత్తితే పతకమే!



పదో తరగతి చదువుతున్న అజ్మీరా రాజేశ్వరి అథ్లెటిక్స్, సాఫ్ట్‌బాల్‌లో రాణిస్తోంది. వరంగల్లులో గతేడాది రెండు సార్లు రాష్ట్ర స్థాయి పరుగు పందెంలో 3 కిలోమీటర్ల పరుగులో నాలుగు, మూడో స్థానాల్లో స్థానంలో నిలిచింది. అదే సంవత్సరం హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్రాస్‌కంట్రీ పోటీల్లో కాంస్య పతకం కైవసం చేసుకుంది. వరంగల్‌లో నిర్వహించిన సాఫ్ట్‌బాల్ రాష్ట్ర స్థాయి పోటీల్లో ఉమ్మడి జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించింది.

శ్రావణ్ బహు క్రీడా ప్రావీణ్యం



పదో తరగతి చదువుతున్న లావుడ్యా శ్రావణ్‌కుమార్ గతేడాది మెదక్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో కరీంనగర్ జట్టు తరపున ప్రాతినిధ్యం వహించాడు. ఈ పోటీల్లో జిల్లా జట్టు రజత పతకం కైవసం చేసుకుంది. కరీంనగర్‌లో నిర్వహించిన క్రాస్ కంట్రీ, రెండు కిలోమీటర్ల పరుగు పందెంలో రెండోస్థానంలో నిలిచిన శ్రావణ్ కోహెడలో జరిగిన జిల్లా స్థాయి 2 కిలోమీటర్ల పరుగులో పోటీల్లో మొదటి స్థానంలో నిలిచాడు.

పరుగుల చిరుత అఖిల



ఆదర్శ పాఠశాల విద్యార్థిని అఖిల పరుగు పందేల్లో పతకాల పంట పండిస్తోంది. గతేడాది పాఠశాలల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో వరంగల్లులో నిర్వహించిన 600 మీటర్ల పరుగులో నాలుగో స్థానంలో నిలిచింది. హైదరాబాదులో ఖేలో ఇండియా పోటీల్లో 400 మీటర్ల పరుగులో నాలుగో స్థానంలో నిలిచింది. ఇటీవల గచ్చిబౌలిలో జూనియర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీలలో ఆమె పాల్గొంది.



అదిగదిగో అన్నపూర్ణ!

● ఎరువుల కర్మాగారం పునర్నిర్మాణంతో రైతులకు భరోసా

● రామగుండం పరిశ్రమతో తీరనున్న ఎరువుల కొరత

'రైతుల కల్పతరువు.. రామగుండం ఎరువు..' ఇది ఒకప్పటి మాట.. అంతటి పేరు కలిగిన కర్మాగారం రెండు దశాబ్దాల కిందట కనుమరుగవగా పునరుజ్జీవం పోసుకుంటోంది.. మళ్లీ రైతుల కష్టాలు తీర్చేందుకు వస్తోంది.. వచ్చే ఏడాది నాటికి ఉత్పత్తి దశలోకి చేరుకునే దిశగా పనులు సాగుతున్నాయి.. అన్నపూర్ణగా పేరున్న రామగుండం ఎరువుల కర్మాగారం పద్దెనిమిదేళ్ల కిందట ఒడిదొడుకులు ఎదుర్కొని ఉనికి కోల్పోయింది.. అన్నదాతకు భరోసా కల్పించిన పరిశ్రమ కళ్లముందే అవసాన దశకు చేరుకుంది. తెలంగాణకే తలమానికంగా నిలిచే ఆర్‌ఎఫ్‌సీఎల్ నిర్మాణంతో రైతులకు భవిష్యత్తులో ఎరువుల కొరత ఉండబోదన్న ఆశ వ్యక్తమవుతోంది.

2 వేల మందికి ప్రత్యక్ష ఉపాధి

రామగుండం ఎరువులు రసాయనాల కర్మాగారంతో ఈ ప్రాంతంలో ఉపాధి అవకాశాలు పెరగనున్నాయి. కొత్తగా వస్తున్న ప్లాంటులో 460 మంది శాశ్వత ఉద్యోగులతో పాటు 1500 మంది ఒప్పంద కార్మికులు పని చేసే అవకాశం ఉంది. దీంతో పాటు పరోక్షంగా మరో 2000 మందికి వివిధ రకాల ఉపాధి అవకాశాలు మెరుగుపడనున్నాయి. అంటే దాదాపు 4 వేల కుటుంబాలకు ఈ పరిశ్రమ ఆధారం కానుంది. రామగుండం ఎరువులు, రసాయనాల కర్మాగారంతో పెద్దపల్లి జిల్లాలో మరో పరిశ్రమ అందుబాటులోకి రానుంది. దీంతో జిల్లా ఆర్థిక పరిస్థితి కూడా మారిపోనుంది.



రామగుండం ఎరువులు రసాయనాల కర్మాగారం ముఖ ద్వారం

న్యూస్‌టుడే, గోదావరిఖని

1980లో ఉత్పత్తి మొదలు పెట్టిన రామగుండం ఎరువుల కర్మాగారం అనతి కాలంలోనే కష్టాలను ఎదుర్కొంది. నష్టాలను మూటగట్టుకుంది. దీంతో ఉత్పత్తి ప్రారంభమైన 19 ఏళ్లకే మూసివేతకు గురైంది. మళ్లీ అదే స్థానంలో నిలబడేందుకు 17 ఏళ్లు కష్టపడాల్సి వచ్చింది. ఈసారి యూరియాతో పాటు అమ్మోనియా ఉత్పత్తి చేసేందుకు రూ.5,200 కోట్లతో నిర్మాణం పనులను చేపట్టారు. 36 నెలల్లో నిర్మాణం పూర్తి చేసే లక్ష్యంతో కర్మాగారం పనులు సాగుతున్నాయి. సహజ వాయువును ఇంధనంగా వినియోగించి యూరియా ఉత్పత్తి చేసే ఆర్‌ఎఫ్‌సీఎల్ నిర్మాణంపై 'న్యూస్‌టుడే' సమగ్ర కథనం.

ఏటా 14 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా

రామగుండం రసాయనాలు ఎరువుల కర్మాగారంలో కీలకమైన యూరియా ఉత్పత్తి ప్లాంటు పునాదుల దశలో ఉంది. ఏటా 14 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో నిర్మాణం చేపడుతున్నారు. మన రాష్ట్రంలో ఒక పంటకు దాదాపు 8 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరముంటుంది. అంటే తెలంగాణకు సరిపడా యూరియా ఆర్‌ఎఫ్‌సీఎల్‌లోనే ఉత్పత్తయ్యేలా ఈ ప్లాంటును రూపొందించారు. ఒక్క ఖరీఫ్ సీజన్‌లోనే రాష్ట్రానికి 8 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరముంటుంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 80 నుంచి 90 వేల మెట్రిక్ టన్నుల యూరియా కావాలి. జిల్లాలో పంటల సమయంలో ఎరువుల కొరతతో రైతులు ఆందోళనలు చేసిన సందర్భాలున్నాయి. డిమాండ్‌కు సరిపడా యూరియా అందుబాటులో లేకుంటే పలుమార్లు ఇతర రాష్ట్రాల నుంచి తెప్పించారు. ఆర్‌ఎఫ్‌సీఎల్ నిర్మాణం పూర్తయితే జిల్లాకు యూరియా కొరత ఉండే అవకాశం లేదు. 2018 సెప్టెంబరు నాటికి పూర్తి చేసే లక్ష్యంతో ప్లాంటు పనులు సాగుతున్నాయి. రూ.240 కోట్లతో యూరియా ప్లాంటు నిర్మాణానికి వెచ్చిస్తున్నారు.

అమ్మోనియాతో ఆదాయం

కర్మాగారంలో తొలిసారిగా అమ్మోనియా ఉత్పత్తి చేపట్టేందుకు ప్లాంటు నిర్మాణం చేపడుతుండటంతో సంస్థకు ఆదాయం పెరగనుంది. గతంలో కేవలం యూరియా ఉత్పత్తి మాత్రమే చేసేవారు. ఈసారి యూరియాతో పాటు అమ్మోనియా ఉత్పత్తికి రూ.2,200 కోట్లతో నిర్మాణం పనులు చేపడుతున్నారు. అమ్మోనియాకు డిమాండ్ కూడా ఎక్కువగా ఉండటంతో సంస్థకు గతంలో కంటే లాభాలు అధికంగా వచ్చే అవకాశం ఉంది. పేలుడుకు వినియోగించే అమ్మోనియా ప్లాంటు ద్వారా ఉత్పత్తి చేసే ముడిసరకును సింగరేణి కొనుగోలు చేసే అవకాశం ఉంది. బొగ్గు ఉత్పత్తి చేపట్టేందుకు అమ్మోనియాను వినియోగించి పేలుళ్లు చేపడతారు. సమీపంలోనే వినియోగదారుడు లభించడంతో భవిష్యత్తులో ఈ ప్లాంటుకు ఎలాంటి ఢోకా లేకుండా కేవలం అమ్మోనియా ఉత్పత్తితోనే లాభం చేకూరే అవకాశం ఉంది. పేలుడుకు వినియోగించే అమ్మోనియాతో భారీగానే మార్కెట్ లభించనుంది. ఉత్పత్తికి సరిపడా మార్కెట్ ఉండే అవకాశం ఉండటంతో ఈ ప్లాంటుతో లాభసాటిగానే వ్యాపారం సాగనుంది.



సొంత విద్యుత్తు ఉత్పత్తి కేంద్రం

ఎరువులు రసాయనాల కర్మాగారం సొంతంగా విద్యుత్తు ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేసుకుంటోంది. ఆర్‌ఎఫ్‌సీఎల్‌లోనే 27.5 మెగావాట్ల సామర్థ్యం కలిగిన విద్యుత్తు కేంద్రాన్ని నిర్మించుకుంటోంది. ఫ్యాక్టరీకి అవసరమైన విద్యుత్తును సొంతంగా ఉత్పత్తి చేసి వినియోగించుకోవడం ద్వారా ఖర్చు తగ్గించుకునే దిశగా అధికారులు సొంతంగా విద్యుత్తు ఉత్పత్తి కేంద్రం నిర్మిస్తున్నారు. ఆర్‌ఎఫ్‌సీఎల్ ప్లాంటుకు సరిపడా నీటిని ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి ఒక టీఎంసీని కేటాయించారు. ఇందులో నుంచే విద్యుత్తు కేంద్రానికి అవసరమైన నీటిని తీసుకోనున్నారు. అదే విధంగా ప్లాంటు కోసం తీసుకొచ్చే సహజవాయువునే విద్యుత్తు ఉత్పత్తి కేంద్రానికి వినియోగించుకోనున్నారు. విద్యుత్తు కేంద్రం పూర్తయ్యేంత వరకు సింగరేణి జైపూర్ విద్యుత్తు కేంద్రం నుంచి 35 మెగావాట్ల విద్యుత్తును తీసుకోనున్నారు.



యూరియా ఉత్పత్తి ప్లాంటు నిర్మాణం

సర్వే దశలో సహజవాయువు పనులు

సహజవాయువు పనులు సర్వే దశలో ఉన్నాయి. తూర్పుగోదావరి జిల్లా మల్లవరం నుంచి రాజస్థాన్‌కు వెళ్లే సహజవాయువు పైపులైను మంథని నియోజకవర్గం మీదుగా వెళ్తుండటంతో అక్కడి నుంచి ప్లాంటు వరకు 20 కిలోమీటర్ల మేర పైపులైను పనులు చేపట్టాల్సి ఉంటుంది. ఇందుకోసం అధికారులు సర్వే చేపట్టారు. భూ సేకరణ జరిగిన వెంటనే మంథని నియోజకవర్గం నుంచి ప్లాంటు వరకు 20 కిలోమీటర్ల మేర పైపులైను నిర్మాణం ప్రారంభించనున్నారు. దీని కోసం గుజరాత్‌కు చెందిన గ్యాస్ సరఫరా కంపెనీతో 2016 జులైలో ఆర్‌ఎఫ్‌సీఎల్ ఒప్పందం చేసుకుంది. ఏటా 2 మిలియన్ మెట్రిక్ టన్నుల సహజ వాయువు సరఫరాకు గుజరాత్‌కు చెందిన సహజవాయువు రవాణా కంపెనీతో ఒప్పందం కుదుర్చుకుంది. ప్రస్తుతం పైపులైను నిర్మాణం కోసం సర్వే పనులు సాగుతున్నాయి. సర్వే పనులు పూర్తి కాగానే పైపులైను నిర్మాణం పనులు చేపట్టనున్నారు.

లెక్క తేలని భాగస్వామ్యం

రామగుండం ఎరువులు రసాయనాల పరిశ్రమకు ఇంకా భాగస్వామ్యం లెక్కలు తేలాల్సి ఉంది. కేవలం ఈఐఎల్, ఎన్‌ఎఫ్‌ఎల్, ఎఫ్‌సీఐఎల్ సంస్థలు 63 శాతం భాగస్వామ్యంతో పనులు చేపట్టాయి. రాష్ట్ర ప్రభుత్వం 11 శాతం భాగస్వామ్యం కింద రూ.74 కోట్లను అప్పగించింది. మిగిలిన 26 శాతం భాగస్వామ్యం కోసం ఆర్‌ఎఫ్‌సీఎల్ అధికారులు చర్చలు జరుపుతున్నారు. ప్రస్తుతం యూరియా, అమ్మోనియా ప్లాంట్లకు సాంకేతిక సహకారం అందిస్తున్న కంపెనీలు మిగతా భాగస్వామ్యానికి ఆసక్తి చూపుతున్నాయి. వారితో సంప్రదింపులు జరుపుతున్న ఆర్‌ఎఫ్‌సీఎల్ అధికారులు, సానుకూలత లభిస్తే మిగతా భాగస్వామ్యాన్ని వారి నుంచి తీసుకోనున్నారు. లేకుంటే ఈఐఎల్, ఎన్‌ఎఫ్‌ఎల్ సంస్థలే మిగతా భాగస్వామ్యాన్ని అందించనున్నాయి.

హరిత.. ఉప కేంద్రం



సప్తగిరి కాలనీ లోని ఉపకేంద్రం ఆవరణలో ఏపుగా పెరుగుతున్న మొక్కలు



విద్యుత్తు ఉప కేంద్రంలో రహదారికి ఇరువైపులా మొక్కలు

ఉప విద్యుత్తు కేంద్రం అనగానే గజిబిజిగా ఉన్న విద్యుత్తు తీగలు, ఎక్కడపడితే అక్కడ పడేసిన విద్యుత్తు ఉపకరణాలు, కాలు పెడితే గుచ్చుకునేలా కంకర.. లేదంటే పిచ్చిమొక్కలు, గడ్డి కనిపిస్తూ ఉంటుంది. కానీ, నగరంలోని సప్తగిరి కాలనీలోని 33/11 కేవీ విద్యుత్తు ఉప కేంద్రం దీనికి విరుద్ధంగా పచ్చదనంతో కళకళలాడుతోంది. కార్మికుల కృషి, అధికారుల చేయూత.. వెరసి పచ్చదనం సంతరించుకుంది. ప్రభుత్వం మూడేళ్లుగా హరితహారం పేరిట మొక్కలను పెంచాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా నగరంలోని సప్తగిరి కాలనీలోని 33/11 కేవీ విద్యుత్తు ఉప కేంద్రంలో కార్మికులు తమ వంతుగా మొక్కలను పెంచుతున్నారు. ఫోర్‌మెన్ మల్లేశం మొక్కలు నాటి హరితహారానికి అంకురార్పణ చేశారు. దీనికి తోటి సిబ్బంది చేయూతనివ్వటంతో ఈ కేంద్రం మొక్కలతో చిట్టడవిగా మారింది. పండ్లమొక్కలు, కరివేపాకు, మునగ కాయ, టేకు మొక్కలు నాటారు. ఇప్పుడు అవి ఏపుగా పెరిగాయి. సాయంత్రం వేళల్లో ఉద్యోగులు కార్యాలయ ఆవరణలోని చెట్ల కింద సేద తీరేందుకు ఏర్పాట్లు చేసుకొన్నారు.



చెట్ల కింద సేద తీరేందుకు ఏర్పాట్లు



నలువైపులా ఏపుగా పెరిగిన మొక్కలు

-న్యూస్‌టుడే, కరీంనగర్ విద్యుత్తు విభాగం

బూడిద బంగారమే!

● పరిసర జిల్లాల పరిశ్రమల్లో పూర్తి స్థాయిలో వినియోగం

● ఎన్టీపీసీ నుంచి తరలిస్తున్న బూడిద వంద శాతం వాడుక



బూడిద ఇటుకలు తయారు చేస్తున్న దృశ్యం

న్యూస్‌టుడే, జ్యోతినగర్

విద్యుత్తు ఉత్పత్తి అనంతరం బూడిద వెలువడుతుంది. వృథాగా పోయే ఇది ఇప్పుడు ఓ వనరుగా మారింది. ఎన్టీపీసీ పరిశ్రమలో బొగ్గును మండిస్తుండగా వెలువడే బూడిద వినియోగం రోజురోజుకూ పెరిగిపోతోంది. వివిధ అవసరాలకు బూడిద వినియోగం పెరుగుతుండటంతో వంద శాతం వాడకంలోకి వచ్చింది. పరిశ్రమలోని 7 విద్యుత్తు యూనిట్లలో విద్యుత్తు తయారీకి సుమారు 40 వేల టన్నుల బొగ్గును వినియోగిస్తారు. దాన్ని మండించటంతో వెలువడే బూడిదను ఈఎస్పీలు, సైలో బంకర్ల ద్వారా సేకరిస్తుంటారు. నిత్యం 8 వేల టన్నుల బూడిదను బయటకు పంపిస్తుంటారు. ఇందులో దాదాపు 5 వేల టన్నుల పొడి బూడిదను భారీ వాహనాల ద్వారా వివిధ పరిశ్రమలకు తరలిస్తున్నారు. ఎక్కువగా ఇటుకల తయారీ సంస్థలు దీన్ని దిగుమతి చేసుకుంటాయి. ఇటుకల తయారీ సంస్థల యాజమాన్యాలకు సంస్థ ఉచితంగా బూడిదను అందిస్తుంది. మరికొంత పొడి బూడిదను ఎన్టీపీసీ ఆధ్వర్యంలో నిర్వహించే రెండు బూడిద ఇటుకల తయారీ పరిశ్రమలకు పంపిస్తుంటారు.

మార్చి నాటికి ఫలితం

రామగుండం పరిసర ప్రాంతాల్లోని కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల పరిధిలో 100కు పైగా చిన్నతరహా బూడిద ఇటుకలు, బ్లాక్స్ తయారీ పరిశ్రమలున్నాయి. అలాగే హైదరాబాద్ చుట్టుపక్కల దాదాపు 100 చిన్నతరహా ఇటుకలు, హాలోబ్లాక్స్, బ్లాక్స్ తయారీ పరిశ్రమలున్నాయి. ఆయా ప్రాంతాలకు ఎన్టీపీసీ నిత్యం వివిధ మార్గాల ద్వారా బూడిదను పంపిస్తుంది. ప్రస్తుతం 90 శాతం వినియోగంలో ఉండగా, వచ్చే మార్చి నాటికి వంద శాతానికి తేవడానికి యాజమాన్యం ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసింది. ఇంటి ప్రహరీలు, పరిశ్రమలో కట్టడాలు, భారీ కట్టడాలకు బూడిద ఇటుకలను వినియోగిస్తున్నారు. బూడిదను వినియోగంలోకి తేవటంతో పాటు చుట్టుపక్కల ఇటుకల తయారీతో చిన్నతరహా పరిశ్రమలకు ఎన్టీపీసీ వెన్నుదన్నుగా నిలిచి పరిసర ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను కూడా పెంచుతుంది.



ఎన్టీపీసీ పరిశ్రమలో బూడిద వెలువరించే ఈఎస్పీలు

ఇటుక తయారీ ఇలా..

55 శాతం బూడిద, 9 శాతం సిమెంట్, 36 శాతం ఇసుకను కలిపి బూడిద ఇటుకలను రూపొందిస్తారు. 21 రోజులు నీళ్లు పట్టిస్తారు. అనంతరం వినియోగంలోకి తీసుకుంటారు.

మొక్కలకు ఎరువుగా వినియోగం

పచ్చని మొక్కల పెరుగుదల సంరక్షణకు, మానవ నివాసాలకు, ఎక్కువ భాగం నీటి నిల్వలు, స్ప్రింక్లింగ్ ద్వారా నేలను తడపడం, సమీప గ్రామాల్లో బూడిద చెరువులపై మట్టిని కప్పడం, మొక్కలు నాటడం చేపట్టారు. పోర్ట్‌లాండ్ సిమెంట్ తయారీ, హైవాల్యూమ్ ఫ్లైయాష్ కాంక్రీట్, బూడిద ఇటుకల తయారీ, రహదారి, రైలు మార్గాల్లో ఎత్తు పెంచటం, లోతట్టు ప్రాంత అభివృద్ధి, భూగర్భ గనుల్లో బూడిదను నింపుతున్నారు. అదేవిధంగా వ్యవసాయంలో సూక్ష్మపోషకంగా భూసార మార్పిడిలో వాడుతున్నారు. పింగాణీ వస్తువులు, రంగులు, సింథటిక్‌వుడ్ లాంటివి తయారీలో ఉపయోగిస్తున్నారు.

ప్రతి నెలా 600 టన్నులు తీసుకెళ్తాం
రవిశంకర్, మేనేజర్, హైదరాబాద్



హైదరాబాద్ చుట్టుపక్కల కట్టడాలు అధికంగా జరుగుతున్నాయి. ఏకోటెక్ ఇండస్ట్రీస్ సంస్థలో మేనేజర్‌గా పని చేస్తున్నాను. ప్రతి నెలా ఇక్కడ నుంచి 600 టన్నుల ఫ్లైయాష్ తీసుకెళ్తుంటాం. 9 అంగుళాల ఇటుకలు తయారు చేయిస్తుంటాం. హైదరాబాద్ ప్రాంతంలో కట్టడాలు ఎక్కువగా బూడిద ఇటుకలతో జరుగుతాయి. బూడిద వాడకంతో ఇటుకల తయారీ లాభసాటిగా ఉంటుంది.

ఇటుక తేలికగా ఉంటుంది
వై.సతీష్, కరీంనగర్



బూడిదతో తయారు చేసిన ఇటుక బరువు తక్కువగా ఉండి, తేలికగా ఉంటుంది. విరిగిపోదు. మూడు సంవత్సరాలుగా ఇటుకలను తయారు చేస్తున్నాం. రూ.30 లక్షల రుణంతో ఇటుకల తయారీ పరిశ్రమను నెలకొల్పా. మరికొందరికి ఉపాధి కూడా కల్పిస్తున్నా. 2 అడుగుల సీఎల్‌సీ ఇటుకను తయారు చేస్తున్నాం. పూర్తి అవగాహన ఉంటేనే ఈ పరిశ్రమను నెలకొల్పవచ్చు. పర్యావరణాన్ని కాపాడుకోవటానికి బూడిద ఇటుకను ఉపయోగించాలి.

మరో 15 మందికి ఉపాధి
సీహెచ్.బొడ్డయ్య, మంచిర్యాల




నేను స్థాపించిన ఫ్లైయాష్ బ్రిక్స్ యూనిట్ ద్వారా మరో 15 మందికి ఉపాధి కల్పిస్తున్నా. 10 సంవత్సరాలుగా సాలిడ్ బ్రిక్స్ తయారు చేస్తున్నాం. నెలకు 400 టన్నుల బూడిదను తీసుకెళ్తున్నాం. గనుల్లో గాలి చొరబడకుండా గోడల నిర్మాణానికి మేం తయారు చేసే ఇటుకలు వినియోగిస్తున్నారు. ఇసుక వినియోగం కూడా ఈ ఇటుకలో తక్కువగా ఉంటుంది. ఇటుకలు బలంగా కూడా ఉంటాయి.

నెలకు 300 టన్నుల వినియోగం
కె.రాజు, కుక్కలగూడూర్



మా గ్రామ సమీపంలో ఇటుకల తయారీ పరిశ్రమను నెలకొల్పా. నెలకు 300 టన్నుల బూడిదను ఇక్కడి నుంచి తీసుకెళ్తుంటాం. 10 మందికి ఉపాధి కూడా ఇస్తున్నా. అయిదేళ్లుగా బూడిద ఇటుకలను తయారు చేస్తున్నాం. చుట్టుపక్కల జరిగే అభివృద్ధి పనులకు మా ఇటుకనే వినియోగిస్తున్నారు. జీఎస్టీ ప్రభావం మా చిన్నతరహా పరిశ్రమలపై కూడా పడింది. ఇటుకల ధరలపై జీఎస్టీ ప్రభావం పడే అవకాశం ఉంది.



ఎన్నికల్లో ఒంటరిగానే హెచ్‌ఎంఎస్ పోటీ

గోదావరిఖని, న్యూస్‌టుడే: సింగరేణి ఎన్నికల్లో హెచ్‌ఎంఎస్ ఒంటరిగానే పోటీ చేస్తుందని ఆ సంఘం నాయకులు సత్తయ్య వెల్లడించారు. కొంతమంది తమ యూనియన్‌పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ఇతర సంఘాలతో కలిసి పోటీ చేస్తున్నట్లు వస్తున్న ప్రచారాన్ని ఖండించారు. సింగరేణి ఎన్నికల్లో ఏ సంఘంతో పొత్తు లేకుండా ఒంటరిగానే బరిలో దిగుతామని వెల్లడించారు.

పొత్తులు.. ఎత్తులు

- కూటమిగా విప్లవ సంఘాలు.. జాతీయ పక్షాల జోడీ
- గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో కొత్త ఒరవడి

న్యూస్‌టుడే, గోదావరిఖని

సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు అన్ని సంఘాలకు ప్రతిష్టాత్మకంగా మారాయి. ఇప్పటికే ఉనికి కోల్పోయే పరిస్థితిని ఎదుర్కొంటున్న పలు సంఘాలు ఈ ఎన్నికల ద్వారా ఎంతో కొంత గుర్తింపు దక్కించుకోవాలని చూస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే భావ సారూప్యత ఉన్న సంఘాలు కూటమి కడుతున్నాయి. పలు జాతీయ సంఘాలు కూడా పొత్తుతో పోటీ చేసేందుకు అగ్ర నాయకత్వం సానుకూలంగా నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

సింగరేణిలో ఒక దశలో 70 సంఘాలకు పైగా కార్యకలాపాలు నిర్వహించేవి. గుర్తింపు సంఘం ఎన్నికల అనంతరం వాటి సంఖ్య 16కు చేరుకుంది. వచ్చే అక్టోబరు 5న జరిగే ఎన్నికలకు కేవలం 16 సంఘాలు మాత్రమే అర్హత సాధించాయి. సభ్యత్వ నమోదుతో పాటు వార్షిక నివేదికలను సమర్పించిన ఆ సంఘాలు గుర్తింపు సంఘం ఎన్నికల్లో పోటీ చేసేందుకు కార్మిక శాఖ గుర్తించింది. ఇప్పటికే విప్లవ కార్మిక సంఘాలు ఒక కూటమిగా ఏర్పడి ఐక్యంగా పోటీ చేయాలని నిర్ణయించాయి. జాతీయ కార్మిక సంఘాల్లో కూడా కొన్ని ఒకే బ్యానర్‌పై పోటీ చేసి గెలిచిన తర్వాత ఆయా ప్రాంతాల్లో ప్రాతినిధ్యం కల్పించే అంశాలపై అంతర్గతంగా చర్చలు సాగుతున్నట్లు తెలుస్తోంది. ఇక ప్రాంతీయ కార్మిక సంఘాల విషయంలో స్పష్టత లేకపోయినా ఎవరికి వారు ఒంటరిగా పోటీ చేస్తారా, లేక ఉమ్మడిగా బరిలో దిగుతారా! అన్న విషయంలో ఇంకా స్పష్టత రాలేదు. ప్రస్తుత ఎన్నికల్లో అయిదు జాతీయ కార్మిక సంఘాలతో పాటు రెండు ప్రాంతీయ కార్మిక సంఘాలు, మరో ఆరు వాటికి భావసారూప్యత కలి



గిన సంఘాలున్నాయి. వీటితో పాటు మరి కొన్ని సంఘాలు కూడా పోటీలో ఉండే అవకాశం ఉంది. సెప్టెంబరు 14 నుంచి నామినేషన్ల స్వీకరణ ఉండటంతో అప్పటి వరకు పోటీ చేసే సంఘాల జాబితా వెలువడే అవకాశం ఉంది. అయితే దానికి ముందుగానే కొన్ని సంఘాలు ఇప్పటి నుంచే పొత్తుల అంశంపై చర్చించుకుంటున్నాయి.

ఈసారి తప్పితే ఉనికి గల్లంతు

ఆరో విడత జరిగే గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఉనికి చాటుకోకుంటే భవిష్యత్తులో పూర్తిగా కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడుతోంది. ఇదే అంశం అన్ని కార్మిక సంఘాలను ఆందోళనకు గురి చేస్తోంది. ప్రతిసారీ గుర్తింపు ఎన్నికల్లో కొన్ని సంఘాలు మాత్రమే గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలుగా గెలుస్తూ వస్తున్నాయి. కొన్ని సంఘాలు ఇప్పటివరకు అసలు ఖాతాలు తెరవలేదు. 1998లో తొలిసారి జరిగిన ఎన్నికల నుంచి ఇప్పటివరకు అసలుకే గెలవని సంఘాల ఉనికి ఇప్పటికే దాదాపు కనుమరుగయ్యే పరిస్థితికి చేరుకుంది. కార్మికుల్లో పట్టు లేకపోవడంతో యాజమాన్యం వద్ద ప్రాతినిధ్యం వహించే అవకాశం లేకుండా పోతుంది. దీంతో ఆయా సంఘాలు ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాయి. దీని కోసం అవసరమైతే ఐక్యంగా పోటీ చేయడానికి మొగ్గు చూపుతున్నాయి. బలహీనంగా ఉన్న సంఘాలన్నీ ఒక్కటిగా పోటీ చేయడం వల్ల కార్మికుల్లో పట్టు సాధించే అవకాశం ఉంటుందని భావిస్తున్నాయి. అనుకూలంగా ఉన్న సంఘాలతో సంప్రదింపులు జరుపుతున్నాయి. ముఖ్యంగా విప్లవ కార్మిక సంఘాలకు చెందిన ఒక సంఘానికి మాత్రం ఒకే ఒకసారి ప్రాతినిధ్యం దక్కింది. ఆ తర్వాత పూర్తిగా ఆదరణ కోల్పోయింది. సంఘాల మధ్య భిన్నాభిప్రాయాలను పక్కన పెట్టి ఎన్నికల వరకు మాత్రం ఐక్యంగా పోటీ చేయాలని విప్లవ కార్మిక సంఘాలు నిర్ణయించాయి. దీని ద్వారా తమ ఉనికి చాటుకోవడానికి అవకాశం ఉంటుందని భావిస్తున్నాయి. అయితే జాతీయ కార్మిక సంఘాల్లోని రెండు సంఘాలకు ఇప్పటివరకు ఎక్కడా ప్రాతినిధ్యం దక్కలేదు. ఐదు ఎన్నికల్లో ప్రతికూల ఫలితాలనే ఎదుర్కొన్న సంఘాలు ఈసారి కొంత పట్టు సాధించాలన్న ఆలోచనతో పావులు కదుపుతున్నాయి. అయితే దీనికి మిగతా సంఘాలను కలుపుకుని పోటీ చేస్తే తమకు కొంత లాభం చేకూరుతుందని ఆలోచిస్తున్నాయి.

ఆచితూచి అడుగులు

పొత్తుల విషయంలో కార్మికుల్లో పట్టున్న సంఘాలు ఆచితూచి అడుగులు వేసే అవకాశం ఉంది. పొత్తు పెట్టుకోవడం ద్వారా లాభమా! నష్టమా! అన్న అంశాలను బేరీజు వేసుకుని ముందుకు అడుగులు వేసే అవకాశం ఉంది. ఇదివరకు జరిగిన ఎన్నికల్లో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలుగా అవకాశం దక్కించుకున్న సంఘాలు పొత్తు వల్ల మేలు జరిగితే అడుగు ముందుకు వేసే అవకాశం ఉంది. ఒకవేళ నష్టం జరిగే పక్షంలో పొత్తులకు దూరంగా ఉండాలన్న ఆలోచన చేస్తున్నాయి. ఇదివరకు గుర్తింపు సంఘంగా గెలిచిన సంఘాలు పొత్తు విషయంలో స్పష్టతకు రాలేదు. అయితే జాతీయ స్థాయిలో ప్రధాన కార్మిక సంఘాల మధ్య కొంతవరకు అంగీకారం కుదుర్చుకున్నట్లు ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో గుర్తింపు సంఘం ఎన్నికల్లో కలిసి పోటీ చేసే అవకాశం ఉందన్న వాదనలు వినిపిస్తున్నాయి. ప్రధానంగా పోటీ ఇచ్చే సంఘాలు ఆచితూచి అడుగులు వేసే అవకాశాలున్నాయి.

అధికార సాధనే లక్ష్యంగా ఉద్యమం

సింగరేణీయులకు టీట్యూబ్ నేతల పిలుపు

సెంటినరీకాలనీ, న్యూస్‌టుడే: సింగరేణిలో త్వరలో జరుగనున్న గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో తెలంగాణ యూనియన్ ఫర్ బహుజన ఎంప్లాయిస్ ఆఫ్ సింగరేణి (ట్యూబ్స్) గెలుపే లక్ష్యంగా సమష్టిగా పనిచేద్దామని ఆ సంఘం నేతలు సింగరేణీయులకు పిలుపునిచ్చారు. ఆదివారం సాయంత్రం సెంటినరీకాలనీలోని తెలంగాణ కూడలిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కామని రాజేశం, ప్రధాన కార్యదర్శి ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ సింగరేణిలో గుర్తింపు, ప్రాతినిధ్య కార్మిక సంఘాలుగా కొనసాగిన యూనియన్ల నాయకులు కార్మికులకు నూతన డిమాండ్లను సాధించకపోగా ఉన్న హక్కులనైనా కాపాడలేకపోయారని పేర్కొన్నారు. ప్రభుత్వరంగ సంస్థ అయిన సింగరేణిలో ఉద్యోగ, పదోన్నతుల్లో బీసీ ఉద్యోగులకు అన్యాయం జరుగుతున్నా గుర్తింపు, ప్రాతినిధ్య కార్మిక సంఘాలు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. ప్రభుత్వరంగ సంస్థలను ప్రయివేటు పెట్టుబడిదారులకు దారదత్తం చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర పన్నుతున్నా



బహిరంగ సభలో నినాదాలు చేస్తున్న బహుజన సంఘం నేతలు

గెలిచిన సంఘాలు నోరుమెదపకపోవటం వారి బాధ్యత రాహిత్యానికి నిదర్శనమన్నారు. బహుజన ఉద్యోగుల హక్కులను పరిరక్షించాలనే ఉద్దేశంతో సింగరేణిలో టీట్యూబ్‌ను నెలకొల్పినట్లు నాయకులు తెలిపారు. రానున్న గుర్తింపు సంఘం ఎన్నికల్లో బహుజన ఉద్యోగుల సంఘాన్ని గెలిపించటం ద్వారా కార్మికులు తమ హక్కులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. విశ్రాంత కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి నూనె రాజేశం మాట్లాడుతూ చాలీచాలని పెన్షన్‌తో విశ్రాంత కార్మిక కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నా జాతీయ, గుర్తింపు కార్మిక సంఘాల నాయకులు పట్టించుకోవటం లేదని ఆరోపించారు. బహుజన ఉద్యోగుల హక్కుల పరిరక్షణే ధ్యేయంగా ఆవిర్భవించిన యూనియన్‌ను రానున్న గుర్తింపు సంఘం ఎన్నికల్లో గెలిపించాల్సిన అవసరం ఉందని కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసచారీ, కండె రాజన్న, కొయ్యడ పురుషోత్తం మాట్లాడగా నాయకులు మొండయ్య, కన్నం రాజమౌళి పాల్గొన్నారు. బహుజన ఉద్యోగులకు జరుగుతున్న అన్యాయాన్ని వివరిస్తు కళాకారులు నాస్తిక్ వెంకన్న, నూనె రాజేశం ఆలపించిన పాటలు ఆలోచింపచేశాయి.

కార్మికుల సంక్షేమమే లక్ష్యం



సమావేశంలో మాట్లాడుతున్న రియాజ్‌అహ్మద్

యైటింక్లయిన్ కాలనీ, న్యూస్‌టుడే: సింగరేణి కార్మికుల కోసం ఎన్ని ఇబ్బందులైనా ఎదుర్కొంటామని హెచ్‌ఎంఎస్ ప్రధానకార్యదర్శి రియాజ్‌అహ్మద్ అన్నారు. ఆదివారం ఆర్జీ-2 డివిజన్‌లోని ఓసీపీ-3 కృషిభవన్ ఆవరణలో నిర్వహించిన ద్వార సమావేశంలో ఆయన మాట్లాడుతూ పలు సంఘాలు స్వలాభం కోసం యాజమాన్యానికి తొత్తులుగా మారి కార్మికుల హక్కులను తాకట్టుపెట్టిన సందర్భాలు అనేకం ఉన్నాయన్నారు. సింగరేణి చరిత్రలో కేవలం హెచ్‌ఎంఎస్ మాత్రమే నాడు, నేడు యాజమాన్యానికి వ్యతిరేకంగా పని చేస్తున్న విషయం గ్రహించాలన్నారు. తమపై కక్ష సాధింపు చర్యగా ఎక్కడికి పడితే అక్కడికి బదిలీ చేశారని, అయినా కార్మికుల పక్షానే నిలిచామన్నారు. పదో వేతన సవరణలో కార్మికులకు లాభదాయకమైన ఒప్పందం చేయడంలో తమ సంఘం తీవ్రంగా కృషి చేసిందని రియాజ్‌అహ్మద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా హెచ్‌ఎంఎస్‌లో చేరిన పలువురు కార్మికులకు కండువాలు కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించారు. సమావేశంలో ఎన్.దశరథంగౌడ్, వీరస్వామి, ప్రతాప్‌రావు, జె.రామయ్య, సోమయాజులు, మామిడితిరుపతి, ఆరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

'సమాన పనికి సమాన వేతనం చెల్లించాల్సిందే'

యైటింక్లయిన్‌కాలనీ, న్యూస్‌టుడే: సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సంస్థలో పని చేస్తున్న ఒప్పంద కార్మికులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాల్సిందేనని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి సీతారామయ్య డిమాండ్ చేశారు. ఆదివారం కాలనీలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశంలోని అన్ని బొగ్గు రంగ సంస్థలో హైపవర్ కమిటీ వేతనాలు అమలవుతుండగా సంస్థలో మాత్రం భిన్న వైఖరిని అవలంబించడం సరికాదన్నారు. ఇటీవల యాజమాన్యం ఒప్పంద కార్మికుల పొట్ట కొట్టేలా వేతన ఉత్తర్వులు జారీ చేశారని, దీనివల్ల ఒప్పంద కార్మికులకు ఏమాత్రం లాభం లేదన్నారు. బొగ్గు గనుల్లో, దాని అనుబంధ రంగాల్లో పని చేస్తున్న ప్రతి ఒక్కరికీ జేబీసీసీ సూచనల ప్రకారం ఎన్‌సీడబ్ల్యుఏ కేటగిరి-1 వేతనం ఇవ్వాల్సిందేనన్నారు. పదో వేతన ఒప్పందంలో అగ్రిమెంట్ విషయంలో ఒప్పంద కకార్మికులకు ఒకటవ కేటగిరి వేతనం ఇచ్చేలా జాతీయ సంఘాలు కృషి చేయాలన్నారు. సంస్థలో పని చేస్తున్న ఒప్పంద కార్మికులకు న్యాయం జరగాలన్న ప్రధాన డిమాండ్‌తో దేశవ్యాప్తంగా ఉన్న బొగ్గుగనుల కార్మిక సంఘాలతో జాయింట్ ప్లాట్‌ఫాం ఆఫ్ కోల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్‌గా ఏర్పడి ఆందోళనలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ ఆందోళనలను ఒప్పంద కార్మికులు విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో వెంకన్న, నరేష్, బి.అశోక్, టి.రమేష్, దుర్గయ్య, రాజనర్సు, శంకర్, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌ఎంఎస్‌లో భద్రత సిబ్బంది చేరిక

గోదావరిఖని, న్యూస్‌టుడే: సింగరేణి భద్రత విభాగంలో పనిచేస్తున్న కొంత మంది సిబ్బంది ఆదివారం సాయంత్రం హెచ్‌ఎంఎస్‌లో చేరారు. ఈమేరకు గోదావరిఖనిలోని సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారికి కండువాలు కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించారు. హెచ్‌ఎంఎస్ నాయకులు రియాజ్‌అహ్మద్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, భద్రత సిబ్బందికి కేడర్‌స్కీమ్ పదోన్నతులను తప్పకుండా అమలు చేయిస్తామని వెల్లడించారు. సింగరేణి ఆస్తుల రక్షణకు నిరంతరం నిఘా విభాగంగా పని చేస్తున్న భద్రత సిబ్బందిని యాజమాన్యం నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపించారు. తమకు అవకాశం కల్పిస్తే తప్పకుండా కేడర్‌స్కీమ్ పదోన్నతులను అమలు చేయిస్తామని చెప్పారు. వెల్లడించారు. సమావేశంలో నాయకులు సత్తయ్య, ప్రతాపరావు, షబ్బీర్‌అహ్మద్, ప్రభాకర్, సత్యనారాయణ, శ్రీనివాస్, వీరస్వామి, నరేష్, రమేష్, శంకర్‌రెడ్డి, శంకరయ్య, గౌహర్‌బేగ్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యపురస్కారానికి పట్టుదలతో సాధన చేయాలి



మాట్లాడుతున్న జీఎం విజయ్‌పాల్‌రెడ్డి

గోదావరిఖని, న్యూస్‌టుడే: సింగరేణి సంస్థ స్కౌట్ ఉద్యమానికి ఎంతో తోడ్పాటునందిస్తుందని జీఎం విజయ్ పాల్‌రెడ్డి వెల్లడించారు. గోదావరిఖని బడెన్‌పావెల్ పార్కులో భారత స్కౌట్, గైడ్స్ సింగరేణి డిస్ట్రిక్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తృతీయ సోపాన్ పరీక్ష శిబిరం ఆదివారం ప్రారంభించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాలుగా స్కౌట్ ఉద్యమానికి సింగరేణి సహకారం అందిస్తుందన్నారు. సింగరేణి ప్రోత్సాహం ద్వారానే రాష్ట్రపతి అవార్డులు అందుకుంటున్నారని, ఈసారి రాజ్యపురస్కారానికి ఎంపికయ్యేందుకు పట్టుదలతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్కౌట్ మాస్టర్లు విద్యార్థులకు ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చి వారిలో నైపుణ్యం పెంచాలని, దాని ద్వారా రాష్ట్రపతి అవార్డులతో పాటు రాజ్యపురస్కారానికి ఎంపిక కావడానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. శిబిరంలో ఇల్లెందు, కొత్తగూడెం, మణుగూరు, గోలేటి, శ్రీరాంపూర్ ప్రాంతాలకు చెందిన 52 మంది స్కౌట్, 10 మంది మాస్టర్లు హాజరయ్యారు. కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ మంచాల శ్రీనివాస్, సీనియర్ పీవో సిహెచ్.గంగాధర్, సింగరేణి డిస్ట్రిక్టు స్కౌట్ ఆర్గనైజింగ్ కమిషనర్ కె.వి.రమణ, క్యాంపు నాయకులు కె.భాస్కర్, రోవర్ స్కౌట్ నాయకునిగా కె.రాంచెందర్‌రావు, స్కౌట్ మాస్టర్ పి.సాయి, నిరంజన్, సుధాకర్, రవికిరణ్‌చారీ, వేణు, శక్తికుమార్, సాజిత్, ప్రకాశరావు, కుమారస్వామి, సుగుణరాజు, రాజేశం, మల్లయ్య, చంద్రమౌళి, వెంకటస్వామి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పౌర సేవ.. నిర్లక్ష్యపు తోవ

- దస్త్రాల పరిశీలన, పరిష్కారంలో తీవ్ర జాప్యం
- ఆన్‌లైన్, ఫోన్ ఫిర్యాదులపై పట్టింపేదీ?
- మొబైల్ యాప్‌తో అనుసంధానం చేస్తే బాగు



పారదర్శకంగా పాలన అందించేందుకు, అధికారులకు.. ప్రజలకు మధ్య జవాబుదారీ పెంచేందుకు.. ప్రతి దస్త్రానికి.. ప్రతి ఫిర్యాదుకు భద్రత ఉండేందుకు పౌర సేవలను మెరుగు పరుస్తుండగా.. అమలులో నిర్లక్ష్యం కనిపిస్తోంది. ఫిర్యాదుల పరిష్కారంలో వేగం లేకపోగా.. కొత్తగా వస్తున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకునేందుకు వెనకడుగు వేస్తున్నారు.

యాప్‌తో పరిష్కారమయ్యేనా?

పౌర సేవలు, ఆన్‌లైన్‌లో వస్తున్న కొన్ని ఫిర్యాదులపై ఇప్పటికీ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు. మరోవైపు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయాలంటే కార్యాలయ సమయంలో చేయాలి. ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేసినా అదే కార్యాలయ పని వేళల్లో వీటిని పరిశీలించి.. సంబంధిత విభాగాల సిబ్బందికి చేరవేస్తున్నారు. తాజాగా కొత్త హంగులతో పురపాలక శాఖ యాప్ ప్రవేశపెట్టింది. క్షేత్రస్థాయిలో పని చేసే అధికారులకు, సిబ్బందికి సమస్య, ఫిర్యాదు వెళ్లనుంది. దీంతో నిర్ణీత గడువులోగా సమస్యలు పరిష్కారమయ్యే అవకాశం ఉంటుంది. 'సిటీజన్ బడ్డీ' అనే మొబైల్ యాప్‌ను ప్లేస్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.



సిటీజన్ బడ్డీ యాప్ ముఖచిత్రం

- శ్రీనగర్‌కాలనీకి చెందిన ఓ దరఖాస్తుదారు ఆరు నెలల కిందట పేరు మార్పిడి కోసం దరఖాస్తు చేశారు. దీనికి కొలతలు చేయడం లేదు.. మ్యూటేషన్ పత్రం ఇవ్వడం లేదు. పలుమార్లు తిరిగి ఆ దరఖాస్తుదారు అవస్థలు పడుతున్నారు.

- అలకాపురి కాలనీకి చెందిన సునీత ఎల్ఆర్ఎస్ అనుమతి కోసం దరఖాస్తు చేశారు.. ఇప్పటికి క్షేత్రస్థాయి పరిశీలన చేయడంలో నిర్లక్ష్యం చేస్తుండటంతో కార్యాలయం చుట్టూ దరఖాస్తుదారు తిరుగుతున్నారు.

- ఖాన్‌పురకు చెందిన ఓ దరఖాస్తుదారు మూడు నెలల కిందట మ్యూటేషన్ కోసం దరఖాస్తు చేశారు. ఇప్పటికీ ఆ దస్త్రం పెండింగ్‌లోనే ఉంది. పరిష్కరించాలని కోరినా ఫలితం లేకపోవడంపై మండి పడుతున్నారు.

- సప్తగిరికాలనీలోని వెంకటరమణ అనే దరఖాస్తుదారు రెండు నెలల కిందట ఇంటి నంబర్ కోసం దరఖాస్తు చేశారు. అప్పటి నుంచి దస్త్రాలు పరిశీలించకుండా ఈ దస్త్రం టౌన్‌ప్లానింగ్, రెవెన్యూ శాఖల మధ్యలో ఉండిపోయింది. పైగా దరఖాస్తు దొరకడం లేదంటూ తిప్పడం ప్రారంభించారు.

న్యూస్‌టుడే, కార్పొరేషన్(కరీంనగర్)

కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో రెండేళ్ల కిందట ప్రారంభించిన ఆచార్య జయశంకర్ పౌరసేవలు(సిటిజన్‌ఛార్టర్) అమలులో నిర్లక్ష్యం నెలకొంది. ఇంటి దగ్గరే ఉండి ఆన్‌లైన్, ఫోన్ ద్వారా ఫిర్యాదులు చేసే వీలు కల్పించగా..దశారులు.. అధికారుల చుట్టూ తిరగకుండా నిర్ణీత గడువులోగా వివిధ పనులు పూర్తి చేసుకునేందుకు వెసులుబాటు కల్పించారు. ప్రధానంగా 23 రకాల సేవలు అందుతున్నాయి. ఆరు నెలలుగా వీటిపై దృష్టిసారించకపోవడం.. దస్త్రాల పరిశీలనలో కఠిన నిబంధనలు అమలు చేస్తుండటంతో లేనిపోని



కార్యాలయంలో ఉన్న పౌరసేవా కేంద్రం

సమస్యలకు అవకాశం కల్పించినట్లయింది. పౌర సేవా కేంద్రంలోనే అన్ని రకాల దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. సింగిల్ విండో విధానం ద్వారా దరఖాస్తు ఇచ్చిన చోటనే అనుమతి పత్రాలు తీసుకునేందుకు వీలు కల్పించారు. ఇంటి అనుమతులు, జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, పారిశుద్ధ్య పనులు, వీధిదీపాలు, తాగునీటి కొళాయిలు వంటి దరఖాస్తులన్నింటిని పూరించి, అన్ని రకాల పత్రాలు జత చేసి పౌర సేవా కేంద్రంలోనే అందిస్తే సరిపోతుంది ఇక్కడి వరకు బాగానే ఉన్నా దరఖాస్తు చేసినప్పటి నుంచి అధికారుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి వస్తోంది.

అధికారుల నిర్లక్ష్యంతోనే..: పౌరసేవలను పకడ్బందీగా అమలు చేయాలంటే పౌర సేవల నిర్లక్ష్యంపై ఉద్యోగులు, అధికారులకు జరిమానా విధించాల్సిన అవసరం ఉంది. ఇప్పటికీ జరిమానా విధించికపోవడంతో జవాబుదారీతనం లేకుండా పోయిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

పెండింగ్ దస్త్రాలు

ఆస్తిపన్ను మదింపు	210
పేరు మార్పిడి	95
కొళాయి దరఖాస్తులు	101
వివిధ రకాల దరఖాస్తులు	194
పింఛన్లు	247

దస్త్రాల పరిశీలనలో జాప్యం

నగరపాలక కార్యాలయంలో పౌర సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేసినప్పటికీ దస్త్రాల పరిశీలన పూర్తిగా నిర్లక్ష్యంగా సాగుతోంది. ఆరు నెలల వ్యవధికి సంబంధించిన దస్త్రాలు, వివిధ రకాల అనుమతులు పరిశీలిస్తే సుమారు 847లకు పైగానే ఉంటాయని తెలిసింది. ఇందులో ఎక్కువ శాతం ఇంటి నంబర్ల కేటాయింపు, ఆస్తిపన్ను మదింపు, పేరు మార్పిడి, కొళాయి కనెక్షన్ల పేరు మార్పిడి, జనన, మరణ ధ్రువీకరణ పరిశీలన వంటివి ఉన్నాయి. ఈ దస్త్రాల పరిశీలనలో జాప్యం చేస్తుండటంతో రెండు రోజుల కిందట ముగ్గురు కార్పొరేటర్లు రెవిన్యూ విభాగం అధికారుల పనితీరుపై ఆగ్రహించారు.

ఎన్నిసార్లు కొలతలు?

గతంలో ఇంటినంబర్ల కేటాయింపు, ఆస్తిపన్ను మదింపు పూర్తిగా రెవెన్యూ విభాగం అధీనంలో ఉండగా, కొన్నాళ్లుగా పట్టణ ప్రణాళిక అధికారులు పరిశీలించి కొలతలు నిర్వహించాల్సి ఉంటుంది. పట్టణ ప్రణాళిక అధికారులతో పాటు మళ్లీ రెవెన్యూ పర్యవేక్షకులు వెళ్లి పరిశీలించి ఆస్తిపన్ను మదింపు వేసుకొని రావడానికి 90 రోజుల సమయం పడుతుంది. దీంతో జాప్యం ఎక్కువగా ఉంటోంది. సింగిల్‌విండో విధానం మాదిరిగా అనుమతులు ఉంటే రెవెన్యూ అధికారులు కొలతలు నిర్వహించి 24 గంటల్లోనే ఇంటినంబర్ల కేటాయింపు చేసుకునే వీలున్నా పట్టించుకోవడం లేదు.

దస్త్రాల పరిశీలన పూర్తికి ఆదేశాలు

- కె.శశాంక, కమిషనర్, నగరపాలక

దస్త్రాలు పరిశీలించి వేగంగా అనుమతులు ఇచ్చేలా ఆదేశాలు జారీ చేశాం.. సిటిజన్ ఛార్టర్ ప్రకారం దస్త్రాల పరిశీలన చేస్తాం.. సిటీజన్ బడ్డీ యాప్‌పై అవగాహన కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నాం.

ఏ దరఖాస్తు.. ఎప్పటిలోగా పరిష్కారం

- ఇంటినంబర్ కేటాయింపు, ఆస్తిపన్ను మదింపు, విధింపు 15 రోజులు
- రిజిస్ట్రేషన్ దస్తావేజులు, గిఫ్ట్‌డీడీ, పార్టీషన్ డీడీ, కోర్టు డిగ్రీ, వారసత్వ ధ్రువీకరణ పత్రాలు ఉంటే ఆస్తి మార్పిడికి 15 రోజులు.
- ఆస్తిమార్పిడి కేవలం ఎవరైనా ఒక్క దరఖాస్తుతో 45 రోజులు.. అసెస్‌మెంట్ రిజిస్టర్ సర్టిఫైడ్ 7 రోజులు
- నీటి సరఫరా పైపులైన్లు ఉన్న ప్రాంతాల్లో నల్లా కనెక్షన్ మంజూరుకు 15 రోజులు
- జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు మీసేవలో దరఖాస్తు చేసిన 5 రోజుల్లో, పాప, బాబు పేర్ల నమోదు 7 రోజులు.
- మరణ ధ్రువీకరణ పత్రం కోసం మీసేవలో దరఖాస్తు చేసుకోవాలి. దీన్ని ఏడు రోజుల్లో జారీ చేస్తారు. ఏడాదిలోపు అయితే నేరుగా మీసేవలో దరఖాస్తు చేసుకుంటే జనన ధ్రువీకరణ పత్రాలు జారీ చేయడం సులువు. ఆపై సంవత్సరాల్లో అయితే రికార్డుల ప్రకారం జారీ చేస్తారు. లేదంటే ఆర్‌డీవో ఉత్తర్వులతో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.
- ఇంటి అనుమతి కోసం 16 రకాల దస్తావేజులు జతపర్చిన 30 రోజుల్లో అనుమతి ఇవ్వాల్సి ఉంటుంది. 15 రోజుల్లో నివాస యోగత్య పత్రం, భవన నిర్మాణ అనుమతి ధ్రువీకరణ పత్రానికి 15 రోజులు
- చెత్త తొలగింపు రెండు రోజుల్లో, మురుగు కాల్వలు శుభ్రం చేసేందుకు 3 రోజులు
- చెడిపోయిన వీధి దీపాలను మరమ్మతు చేసేందుకు 5రోజులు
- తాగునీటి పైపులైన్లు పగిలిపోతే 21 రోజుల్లో మరమ్మతులు చేయాల్సి ఉంటుంది.

సేంద్రియ వ్యవసాయం భేష్

ఉత్తమ రైతును అభినందించిన పాలనాధికారి



మొక్కలకు రక్షణ కంచెలను పరిశీలిస్తున్న కలెక్టర్ శరత్

మెట్‌పల్లి గ్రామీణం, కోరుట్ల గ్రామీణం, న్యూస్‌టుడే: సేంద్రియ పద్ధతుల్లో సాగు చేయడం వల్ల పెట్టుబడి ఖర్చు తగ్గడమే కాకుండా ఆరోగ్యదాయకమైన పంటలు పండుతాయని జిల్లా పాలనాధికారి శరత్ పేర్కొన్నారు. మెట్‌పల్లి మండలం మెట్లచిట్టాపూర్‌లో గతంలో రాష్ట్ర ఉత్తమ రైతుగా పురస్కారం అందుకున్న రాజారపు భూమేశ్వర్ వ్యవసాయ క్షేత్రాన్ని ఆదివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఐదెకరాల్లో వరిని పూర్తిస్థాయిలో సేంద్రియ పద్ధతుల్లో సాగు చేస్తున్నానని ఆ రైతు పాలనాధికారికి చెప్పారు. రసాయన ఎరువులు వాడకుండా వర్మీ కంపోస్టును ఎరువుగా, ఆవు పేడ, మూత్రంతో జీవామృతం, కషాయాలు తయారు చేస్తూ పంటకు సోకిన తెగుళ్లకు పిచికారి చేస్తున్నట్లు వివరించారు. అలాగే ప్రధానమంత్రి కృషి సించాయి యోజన కింద 5 గుంటల స్థలంలో నిర్మించుకున్న నీటికుంట (ఫాంపాండ్)ను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భూమేశ్వర్ సేంద్రియ సాగు తీరు అభినందనీయమన్నారు. ఆయనను తోటి రైతులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.

10 రోజుల్లో మొక్కల లక్ష్యం పూర్తయ్యేలా చర్యలు...

జిల్లాలో వచ్చే 10 రోజుల్లోగా కోటి 32 లక్షల మొక్కలు నాటి, హరితహారం లక్ష్యం పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని జిల్లా పాలనాధికారి శరత్ పేర్కొన్నారు. మెట్‌పల్లి మండలం మెట్లచిట్టాపూర్‌లో హరితహారంలో భాగంగా గీత కార్మిక సొసైటీ స్థలంలో నాటుతున్న ఈత మొక్కలను ఆదివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఈత మొక్కలను నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో ఇప్పటివరకు 90 లక్షల మొక్కలు నాటినట్లు చెప్పారు. 11 లక్షల ఈత మొక్కలను నాటడం జరుగుతుందని, సొసైటీ సభ్యులను వాటిని సంరక్షించాలని సూచించారు. వాటికి నీటి సౌకర్యం, బోర్లు ఉన్న చోట్ల బిందుసేద్యం యూనిట్లను అందజేస్తున్నామన్నారు. జిల్లాలోని 330 గ్రామ పంచాయతీల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చెప్పారు. కాగా గ్రామంలో 60 వేల మొక్కలు నాటడమే లక్ష్యంగా పెట్టుకున్నామని, 42,500 గుంతలు తీశామని, 34500 మొక్కలు నాటినట్లు మెట్లచిట్టాపూర్ సర్పంచి సింగిరెడ్డి రాజేందర్‌రెడ్డి పాలనాధికారికి చెప్పగా, సంతోషం వ్యక్తం చేశారు.

ఇంకుడు గుంతలు నిర్మించుకున్న డబ్బులు, వేతనాలు రాలేదని పలువురు ఉపాధి కూలీలు కలెక్టర్ ఎదుట వాపోయారు. అనంతరం గ్రామ శివారులో 3 గురుకుల పాఠశాలలను నిర్మించనున్న స్థలాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం కోరుట్ల మండలం ఏఖీన్‌పూర్ గ్రామశివారులోని ఎస్సారెస్పీ ప్రధాన కాలువ గట్టుపై మొక్కలు నాటారు. మొక్కలు నాటిన ప్రతి స్థలాన్ని జీయో ట్యాగింగ్ చేస్తున్నామని జిల్లాలో ఇప్పటికే 80 శాతం జీయో ట్యాగింగ్‌తో రాష్ట్రంలోనే జగిత్యాల ముందంజలో ఉందని తెలిపారు. ప్రతి గ్రామానికి రెండు కిలో మీటర్ల ముందు, రెండు కి.మీ వెనకాల ఉన్న రోడ్లకిరువైపులా గ్రామపంచాయతీ పాలకులే మొక్కలను నాటించి, పెంచాలని లేనిపక్షంలో పంచాయతీలకు నిధులను నిలిపివేస్తామని హెచ్చరించారు. ఉపాధి కూలీలు సామూహికంగా 600 మొక్కలను నాటారు.

గొర్రెల యూనిట్లపై ఆకస్మిక తనిఖీలు...

గొర్రెల యూనిట్లపై వారం రోజుల్లో జిల్లాలోని అన్ని మండలాల్లో ఆకస్మిక తనిఖీలు చేయిస్తామని జిల్లా పాలనాధికారి శరత్ స్పష్టం చేశారు. ఇప్పటికే 5400 యూనిట్లు పంపిణీ చేసి, రాష్ట్రంలోనే జిల్లా ముందంజలో ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల నుంచి గొర్రెలను తీసుకువచ్చి, లబ్ధిదారులకు అందిస్తున్నామని, దీన్ని సద్వినియోగం చేసుకొని, గొల్ల, కుర్మలు అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. గొర్రెలను విక్రయిస్తే క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారు. డీఆర్డీఏ పీడీ అరుణశ్రీ, సర్పంచి సింగిరెడ్డి రాజేందర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు బద్దం శేఖర్‌రెడ్డి, ఏపీడీ సుందరవరదరాజన్, ఎంపీడీవో వెంకటేశ్‌జాదవ్ తదితరులున్నారు.

TENTH Mathematics

Polynomials

Lets consider the expressions that are not polynomials

i) $10\sqrt{x}+2$ ii) $5x^{1/3}+3$

iii) $4x^{-1}+\frac{1}{x^2}$ iv) $1+x^2+x^3+x^4+.....$

v) $\sqrt{-2}\,x^2+5x$

In the first three examples the powers of 'x' are not whole numbers hence these are not polynomials. In the fourth example even though the powers of the variable 'x' are whole numbers, it is the sum of infinite terms hence it is not a polynomial. Also $\sqrt{-2}\,x^2+5x$ is not a real polynomial as the coefficient of x^2 is $\sqrt{-2}$ which is not a real number.

Therefore for an expression to be called as a polynomial check for ....

i) Number of terms (must be finite)

ii) Coefficients of various powers of x (must be real numbers)

iii) Various powers of the variable x (must be whole numbers)

★ Try to write three examples for polynomials and three expressions that are not polynomials.

Degree of a polynomial

Consider $p(x) = x^2 + 2x + 1$

The highest power of x in the polynomial p(x) is called as the degree of the polynomial. In the above example it is 2. Hence, p(x) is a polynomial of degree 2 which is called as a quadratic polynomial.

★ The polynomials of degree one are called as Linear polynomials

Ex: $2x+5$, $\sqrt{3}\,y-2$

A Polynomial in variable x is an expression containing the sum of a finite number of terms of the form ax^n for any real number 'a' and any whole number 'n'.

Examples of polynomials:

i) x^2+2x+3 ii) $\sqrt{2}\,x+5$

iii) $\frac{3}{5}x^3+\frac{2}{7}x^2+\frac{1}{3}x+4$

ప్రతిభ

Write a cubic polynomial...

★ The polynomials of degree two are called as quadratic polynomials.

Ex: $\frac{1}{5}x^2-2x+3$, $5y^2-\sqrt{2}\,y$

★ The polynomials of degree three are called as cubic polynomials

Ex: $3y^3+1$, $5p^3+\frac{1}{3}p+\sqrt{2}\,p+8$

In general a polynomial in variable x of degree n where 'n' is a natural number is given by $p(x) = a_0x^n + a_1x^{n-1} + a_2x^{n-2} + ... + a_{n-1}x + a_n$ where $a_0, a_1, a_2, ...\ a_n$ are real numbers and $a_0 \neq 0$.

In general we write ....

★ Linear polynomial as $ax+b$ where a, b are real numbers and $a \neq 0$.

★ Quadratic polynomial as ax^2+bx+c where a, b and c are real number and $a \neq 0$.

★ Cubic polynomial as ax^3+bx^2+cx+d where a, b, c, d are real numbers and $a \neq 0$.

Observe that in the above general forms of writing Linear, Quadratic and Cubic polynomials the condition $a \neq 0$ is necessary.

Q: Why do you think in the polynomial of degree 5, $p(x) = ax^5+bx^4+cx^3+dx^2+ex+f$ the condition $a \neq 0$ is necessary?

★ If a = 0, the polynomial p (x) reduces to $p(x) = bx^4+cx^3+dx^2+ex+f$ which is a polynomial of degree 4 and not degree 5.

Hence, while writing the general form of the polynomial of degree 5 i.e, $p(x) = ax^5+bx^4+cx^3+dx^2+ex+f$ it is necessary to write $a \neq 0$.



Writer:
V. Padma Priya
Senior Teacher

★ Try to write general form of the polynomial in x of degree 4 value of the polynomial.

★ Let p(x) be a polynomial and k be any real number then the value of p(x) at x = k is given by p(k).

Q: If $p(x) = x^2-8x+12$ find p(2) and $p\left(\frac{1}{2}\right)$

Sol: $p(x) = x^2-8x+12$

$p(2) = 2^2-8\times2+12$

$= 4-16+12 = 0$

$p\left(\frac{1}{2}\right) = \left(\frac{1}{2}\right)^2 - 8\left(\frac{1}{2}\right) + 12$

$= \frac{1}{4}-4+12 = \frac{33}{4}$

Zeros of a polynomial

A real number 'k' is said to be the zero of the polynomial p (x) if p (k) = 0.

In the above example p (2) = 0 hence, x = 2 is the zero of the polynomial $p(x) = x^2-8x+12$.

A polynomial of degree n has atmost n zeros.

★ Linear polynomial ax+b has one zero $x = \frac{-b}{a}$

★ Quadratic polynomial has atmost 2 zeros.

Q: Write a Quadratic polynomial that has no real zeros.

Sol: Quadratic polynomials of the form ax^2+b has no real zeros.

Ex: $2x^2+5$ has no real zeros

As $x = \pm\sqrt{\frac{-5}{2}}$ are not real number.

Q: Write a Quadratic polynomial that has one zero.

Sol: A Quadartic polynomial that can be expressed as $(a+b)^2$ or $(a-b)^2$ has one zero.

Ex: x^2-4x+4 It can be written as $(x-2)^2$, has one zero, x = 2.

Ex: x^2+6x+9

It can be written as $(x+3)^2$, has one zero x = −3

★ Quadratic polynomial of the form ax^2 has one zero x = 0.

Q: Write a Quadratic polynomial with three terms that has no real zeros.

A: The Quadratic polynomial with three terms i.e, ax^2+bx+c has no real zeros if $4ac > b^2$

For ex: $2x^2+3x+5$ has no real zeroes. Here a = 2, b = 3, c = 5; $4ac = 4\times2\times5 = 40 > 9$.

★ Try to write a polynomial of degree 8 with 5 terms.

★ Try to write a cubic polynomial with 2 terms that has one zero.

★ Try to write a quadratic polynomial with two terms that has no zero.

BANK EXAMS

Quantitative Aptitude

The area of the rectangle...

Directions (Q.1 - 5): In each of the following questions, a question is followed by information given in three statements. You have to study the question along with the statements and decide, the information given in which of the statement(s) is necessary to answer the question.

1. What is the area of a right-angled triangle?

I. The base of the triangle is X cm.

II. The height of the triangle is Y cm.

III. The hypotenuse of the triangle is 2 cm.

1) Only I & II 2) Only II

3) Only II & III 4) Any two of the three

5) None of these

2. What is the average age of the six members A, B, C, D, E & F in a family?

I. Total age of D & E is 14 years.

II. Average age of A, B, C and F is 50 years.

III. Average age of A, B, D and E is 40 years.

1) Only I & II 2) Only I & III

3) Only II & III 4) All I, II & III 5) None

3. What is the rate of interest pcpa?

I. The amount doubles itself a simple interest in 10 years.

II. The difference between the compound interest and the simple interest on an amount of Rs.15,000 in two years is Rs.150.

III. The compound interest accrued in 8 years is more than the amount (principal).

1) Only I 2) Only II 3) Only II & III

4) Only I & III 5) Only either I or II

4. What are the marks scored by Abhijit in English?

I. The marks scored by Abhijit in Maths is more than his marks in science by 20.

II. Total marks scored by Abhijit in Maths, Science and English is 198.

III. The marks scored by Abhijit in Science is more than his marks in English by 12.

1) Any two of the three 2) Only II & III

3) All I, II & III

4) The question cannot be answered even with the information in all the three statements

5) None of these

5. In how many days will B alone complete the work?

I. A and B together can complete the work in 8 days.

II. B and C together can complete the work in 10 days.

III. A and C together can complete the work in 12 days.

1) Only I & II 2) Only II & III 3) All I, II & III

4) The question cannot be answered even with the information in all the three statements.

5) None of these

6. The length of a rectangle is three-fifth of the side of a square. The radius of a circle is equal to side of the square. The circumference of the circle is 132 cm. What is the area of the rectangle if the breadth of the rectangle is 8 cm?

1) 112.4 sq. cm. 2) 104.2 sq. cm.

3) 100.8 sq. cm. 4) Cannot be determined



Writer:
- Dr. G.S. Giridhar
Director, RACE Institute

5) None of these

7. Five-ninth of a number is equal to twenty five percent of second number. Second number is equal to one-fourth of third number. The value of third number is 2960. What is 30 percent of first number?

1) 88.8 2) 99.9 3) 66.6

4) Cannot be determined 5) None of these

8. Smallest side of a right angled triangle is 8 cm less than the side of a square of perimeter 56 cm. Second largest side of the right angled triangle is 4 cm less than the length of rectangle of area 96 sq. cm. and breadth 8 cm. What is the largest side of the right angled triangle?

1) 20 cm 2) 12 cm 3) 10 cm

4) 15 cm 5) None of these

Key with Solutions

1-4; Are of right-angled triangle

$= \frac{1}{2}\times l\times b\times h$ and hypotenuse

$= \sqrt{b^2+h^2}$

Combining any two of the three given statements we can find the area of the triangle

2-1; From I and II we can only find the average ages of the family.

3-5; Only either I or II.

4-3; Marks obtained by Abhijit in English → E

Marks obtained by Abhijit in Science → S

Marks obtained by Abhijit in Math → M

We got the following equations

M = S + 20, M + S + E = 198, S = E + 12

We need all the three statements to solve the equations.

5-3; We need all three equations to solve the equation.

6-3; $2\pi r = 132$

$\Rightarrow 2\times\frac{22}{7}\times r = 132$

$\Rightarrow r = \frac{132\times7}{2\times22} = 21$c m

∴ Side of square = 21 cm

∴ Length of the rectangle $= \frac{3\times21}{5}$ cm

∴ Area of the rectangle $= \frac{3\times21}{5}\times8$

= 100.8 sq.cm.

7-2; Second number $= \frac{1}{4}\times2960 = 740$

∴ First number $\times\frac{5}{9} = \frac{740\times25}{100}$

⇒ First number $= \frac{740}{4}\times\frac{9}{5} = 333$

∴ 30% of 333 $= \frac{333\times30}{100} = 99.9$

8-3; Side of a square $= \frac{\text{Perimeter}}{4} = \frac{56}{4} = 14$ cm

∴ Smallest side of the right angled triangle = 14 − 8 = 6 cm.

Length of rectangle $= \frac{\text{Area}}{\text{Breadth}} = \frac{96}{8} = 12$ cm

∴ Second side of the triangle =12 − 4 = 8 cm

∴ Hypotenuse of the right angled triangle

$= \sqrt{6^2+8^2} = \sqrt{36+64} = \sqrt{100} = 10$ cm

కరెంట్ అఫైర్స్



ఇటీవల మహిళల వన్డే ప్రపంచకప్ టోర్నీలో భాగంగా ఆస్ట్రేలియాతో జరిగిన సెమీఫైనల్ మ్యాచ్‌లో భారత క్రీడాకారిణి హర్మన్ ప్రీత్‌కౌర్ 171 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచింది.

ప్రతిభ

'ఆనంద లహరి' కార్యక్రమ ఉద్దేశం...?



రచయిత
- సీహెచ్. కృష్ణప్రసాద్
విషయ నిపుణులు

1. అయోధ్యలో వివాదాస్పద ప్రాంతంలో రామమందిరం నిర్మాణానికి తమకు అభ్యంతరం లేదని 2017 ఆగస్టు 21 న ప్రకటించిన ఉత్తర్ ప్రదేశ్ షియా సెంట్రల్ వక్ఫ్ బోర్డ్ మండలి ఛైర్మన్ ఎవరు? (దీనికి ప్రతిగా వివాదాస్పద ప్రాంతానికి దూరంగా, ముస్లింలు అత్యధికంగా ఉండే ప్రాంతంలో 'మజీద్ ఎ అమన్' పేరుతో మసీదును నిర్మించాలని కోరారు.)
ఎ) సయ్యద్ వసీం రిజ్వీ బి) మహ్మద్ అజం ఖాన్
సి) మోహ్‌సిన్ రజా డి) బుక్కల్ నవాబ్

2. 2017 ఆగస్టు 21 నుంచి రెండు వారాలపాటు దక్షిణ కొరియా ఏ దేశంతో కలిసి 'ఉల్చి ఫ్రీడం గార్డియన్' పేరిట వార్షిక సంయుక్త సైనిక విన్యాసాలను నిర్వహిస్తోంది?
ఎ) చైనా బి) అమెరికా
సి) రష్యా డి) ఉత్తర కొరియా

3. ఏ రాష్ట్రంలో సంభవించిన వరదల కారణంగా అక్కడ ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన కజిరంగా జాతీయ పార్కులో 2017 ఆగస్టులో 346 జంతువులు మృత్యువాతపడ్డాయి?
ఎ) ఉత్తర్ ప్రదేశ్ బి) బిహార్
సి) ఉత్తరాఖండ్ డి) అసోం

4. ఇటీవల వార్తల్లోకి వచ్చిన 'తల్ అఫర్' నగరం ఏ దేశంలో ఉంది? (ఉగ్రవాద సంస్థ 'ఇస్లామిక్ స్టేట్' నుంచి తల్ అఫర్ నగరాన్ని తిరిగి స్వాధీనం చేసుకునేందుకు ఈ దేశ సైనిక బలగాలు 2017 ఆగస్టులో దాడులు ప్రారంభించాయి.)
ఎ) లిబియా బి) సిరియా
సి) ఇరాక్ డి) సౌదీ అరేబియా

5. 2018 ఫిఫా ఫుట్‌బాల్ ప్రపంచకప్ పోటీలకు రష్యా చేస్తున్న ఏర్పాట్లను కళ్లకు కట్టేలా 'గో మారడోవియా' పేరుతో ఆకట్టుకునేలా డాక్యుమెంటరీని రూపొందించి, వార్తల్లో నిలిచిన విశాఖపట్నం యువకుడు?
ఎ) వేల్పుల సాకేత్‌బాబు బి) సాగి శ్రీహరి వర్మ
సి) అవ్వారు శ్రీనివాసరావు డి) చుక్కా రాజశేఖర్

6. ఇళ్లలో దొంగతనాలను అరికట్టడం, నేర నియంత్రణలో భాగంగా తాళం వేసి ఉన్న ఇళ్ల పర్యవేక్షణ విధానం (LHMS-లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్) యాప్‌ను ఇటీవల ఏ రాష్ట్ర పోలీసులు అందుబాటులోకి తెచ్చారు?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) తమిళనాడు
సి) తెలంగాణ డి) కర్ణాటక

7. రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం రామ్‌నాథ్ కోవింద్ 2017 ఆగస్టు 21 న తొలిసారిగా ఏ నగరంలో పర్యటించారు?
ఎ) లేహ్ బి) గువహటి (గౌహతి)
సి) పోఖ్రాన్ డి) అహ్మదాబాద్

8. తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో రాజ్‌భవన్‌లో ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడుకు ఏ రోజున ఘన సన్మానం జరిగింది? (ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన వెంకయ్యకు సన్మానం చేసిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది.)
ఎ) ఆగస్టు 20 బి) ఆగస్టు 21
సి) ఆగస్టు 22 డి) ఆగస్టు 23

9. ఇంటర్నేషనల్ యూనియన్ ఆఫ్ క్రిస్టలోగ్రఫీ (ఐయూసీఆర్) - 2017 సదస్సును 2017 ఆగస్టులో ఎక్కడ నిర్వహించారు? (మూడేళ్లకోసారి జరిగే ఈ సదస్సును భారత్‌లో నిర్వహించడం ఇదే తొలిసారి. ఇది 24 వ సదస్సు.)
ఎ) విశాఖపట్నం బి) దిల్లీ
సి) హైదరాబాద్ డి) బెంగళూరు


10. అమెరికా సైనిక బలగాల కమాండర్ ఇన్‌చీఫ్ హోదాలో ఆర్లింగ్టన్‌లోని ఫోర్ట్ మయర్‌లో ఏ రోజున నిర్వహించిన కార్యక్రమంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన దక్షిణాసియా విధానాన్ని ఆవిష్కరించారు?
ఎ) 2017 ఆగస్టు 20 బి) 2017 ఆగస్టు 22
సి) 2017 ఆగస్టు 24 డి) 2017 ఆగస్టు 26

11. ప్రజల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీసేలా ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలను ఏ పేరుతో నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల నిర్ణయించింది? (సామాజిక రుగ్మతలైన వరకట్నం, బాల్యవివాహాలు, లింగవివక్ష, మత్తుపదార్థాలు, కులవివక్ష లాంటి వాటిని రూపుమాపేందుకు దోహదపడేలా కార్యక్రమాలు రూపొందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలోని 110 పురపాలక పట్టణాలు, నగరాల్లో ప్రతీ వారాంతంలో 4 గంటలపాటు నిర్వహించనున్నారు.)
ఎ) సంతోష లహరి బి) నవ్వుల హరివిల్లు
సి) విజ్ఞాన వినోదం డి) ఆనంద లహరి

12. రాజా బహద్దూర్ వెంకటరామారెడ్డి జయంతి వేడుకలు, రెడ్డి హాస్టల్ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని ఏ రోజున హైదరాబాద్ శివారు బుద్వేల్‌లో విద్యాసంస్థలు, రెడ్డి హాస్టల్ భవన సముదాయానికి సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేశారు?
ఎ) 2017 ఆగస్టు 22 బి) 2017 ఆగస్టు 23
సి) 2017 ఆగస్టు 24 డి) 2017 ఆగస్టు 25

13. ఐఐటీ, ఐఐఎస్‌సీల్లోని పరిశోధక (పీహెచ్‌డీ) విద్యార్థులకు ఇకనుంచి ప్రతినెలా ఎంత మొత్తంలో ఫెలోషిప్ అందించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది? (ప్రస్తుతం ఈ విద్యార్థులకు రూ. 25 వేలు మాత్రమే ఫెలోషిప్ అందుతోంది. అయిదేళ్లపాటు వీటిని అందజేస్తారు. వీటిని పొందే సమయంలో విద్యార్థులు ఇతర ఉద్యోగాలు చేసేందుకు వీలుండదు.)
ఎ) రూ. 40 వేలు బి) రూ. 50 వేలు
సి) రూ. 60 వేలు డి) రూ. 70 వేలు

మూడుసార్లు తలాక్ చెల్లదన్న సుప్రీంకోర్టు



★ మూడుసార్లు (ట్రిపుల్) తలాక్ చెప్పి విడాకులు తీసుకునేందుకు ముస్లింలలో ఉన్న పద్ధతి చెల్లనేరదని 2017 ఆగస్టు 22 న సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. చాలా కాలం నుంచి వివాదానికి, చర్చోపచర్చలకు తావిస్తున్న ఈ విధానంపై సర్వోన్నత న్యాయస్థానం చరిత్రాత్మకమైన తీర్పునిచ్చింది. ఖురాన్ మూల సూత్రాలకూ ఇది వ్యతిరేకంగా ఉందని వ్యాఖ్యానించింది.

★ ఈ మేరకు 3-2 ఆధిక్యంతో అయిదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం 395 పేజీలతో సంచలనాత్మక తీర్పు వెలువరించింది. ఏ రకంగా చూసినా ఈ పద్ధతి సరికాదని చెబుతూ, 1400 ఏళ్లుగా ముస్లిం సమాజంలో కొనసాగుతూ వచ్చిన ఆచారానికి తెరదించింది.

★ ముమ్మారు తలాక్‌తో విడాకులు ఇవ్వడాన్ని సవాలు చేస్తూ దాఖలైన ఆరు పిటిషన్లపై ధర్మాసనం తాజా తీర్పు వెలువరించింది. సాయరా బానో, ఇష్రత్ జహాన్, గుల్షన్ పర్వీన్, అఫ్రీన్ రెహ్మాన్, అతియా సబ్రీలతో పాటు భారతీయ ముస్లిం మహిళా ఆందోళన్ అనే సంస్థ ఈ పిటిషన్లు దాఖలు చేశాయి.

★ ముమ్మారు తలాక్ పద్ధతి రాజ్యాంగ అతిక్రమణేనని, దీన్ని రద్దు చేయాల్సిందేనని జస్టిస్ కురియెన్ జోసెఫ్, జస్టిస్ ఆర్.ఎఫ్. నారీమన్, జస్టిస్ యు.యు. లలిత్ అభిప్రాయపడగా, ముమ్మారు తలాక్ అనేది మతపరమైన ఆచారమనీ, దాన్ని ఆరునెలల పాటు నిలుపు చేసి, ప్రభుత్వం ఒక చట్టం చేయడం మేలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జె.ఎస్. ఖేహర్, జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ తమ తీర్పులో అభిప్రాయపడ్డారు.

14. 2017 ఆగస్టు 19 న ఏ రాష్ట్రంలోని ఖతౌలి వద్ద పూరీ-హరిద్వార్ కళింగ ఉత్కళ్ ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పిన ఘటనలో 23 మంది మరణించారు? (ఒడిశాలోని పూరీ నుంచి ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్ మధ్య 2370 కి.మీ. దూరాన్ని కళింగ ఉత్కళ్ ఎక్స్‌ప్రెస్ 48 గంటల్లో పూర్తి చేస్తుంది).
ఎ) ఉత్తర్ ప్రదేశ్ బి) ఒడిశా
సి) ఉత్తరాఖండ్ డి) పశ్చిమ్ బంగ

15. ప్రభుత్వ, ప్రయివేట్ స్థలాల్లో వేధింపులు, గృహహింస, ఈవ్‌టీజర్ల నుంచి మహిళలను రక్షించేందుకు 2017 ఆగస్టు 19 న తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన హెల్ప్‌లైన్ నంబరును గుర్తించండి. (మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హైదరాబాద్ సచివాలయంలో ఈ హెల్ప్‌లైన్‌ను ప్రారంభించారు. మహిళలు, బాలికల అక్రమ రవాణాను నిరోధించేందుకు ప్రజల్లో అవగాహన కల్పించేలా 'స్వరక్ష' పేరిట సదస్సులు నిర్వహించనున్నట్లు ఈ సందర్భంగా మంత్రి వెల్లడించారు.)
ఎ) 161 బి) 171 సి) 181 డి) 191

16. ఏ దేశంలో కుష్ఠువ్యాధి నిర్మూలనకు కృషి చేసి, ఆ దేశ మదర్ థెరిసాగా పేరుపొందిన జర్మనీ వైద్యురాలు రూత్ ఫా 2017 ఆగస్టు 10 న మరణించారు?
ఎ) పాకిస్థాన్ బి) బంగ్లాదేశ్
సి) నేపాల్ డి) శ్రీలంక

17. ఆంధ్రప్రదేశ్ రాజధాని నిర్మాణం కోసం ఎంత అటవీ భూమి మళ్లింపునకు కేంద్ర పర్యావరణ, అటవీశాఖ 2017 ఆగస్టు 17 న ఆమోద ముద్ర వేసింది?
ఎ) 10,444.89 హెక్టార్లు బి) 11,444.89 హెక్టార్లు
సి) 12,444.89 హెక్టార్లు డి) 13,444.89 హెక్టార్లు

18. 2017 ఆగస్టు 2 న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ప్రకటించిన ద్రవ్య పరపతి విధాన సమీక్ష ప్రకారం 2017 జులై 28 నాటికి భారత విదేశీ మారక నిల్వలు ఎంత మొత్తానికి చేరాయి?
ఎ) 192.9 బిలియన్ డాలర్లు
బి) 292.9 బిలియన్ డాలర్లు
సి) 392.9 బిలియన్ డాలర్లు
డి) 492.9 బిలియన్ డాలర్లు

19. కింది అంశాల్లో సరైంది ఏది?
1) ఆవు వల్ల సమకూరే ప్రయోజనాలపై పరిశోధన చేపట్టడానికి ఇటీవల కేంద్ర ప్రభుత్వం 19 మంది సభ్యులతో శాస్త్ర సాంకేతిక మంత్రి హర్షవర్ధన్ నేతృత్వంలో ఒక సంఘాన్ని ఏర్పాటు చేసింది.
2) పంచగవ్య అని పిలిచే ఆవు పాలు, మూత్రం, పేడ, పెరుగు, నెయ్యితో వ్యవసాయం, ఆరోగ్యపరంగా, ఇతరత్రా కలిగే ప్రయోజనాలను శాస్త్రీయంగా రుజువు చేసే ప్రాజెక్టులను ఈ సంఘం ఎంపిక చేస్తుంది.
3) ఈ కార్యక్రమానికి ప్రభుత్వం 'సైంటిఫిక్ వాలిడేషన్ అండ్ రిసెర్చ్ ఆన్ పంచగవ్య (ఎస్‌వీఏఆర్‌వోపీ)గా నామకరణం చేసింది.
4) ఎస్‌వీఏఆర్‌వోపీకి మార్గదర్శకత్వం వహించే సంఘం కాలవ్యవధి మూడేళ్లుగా ప్రభుత్వం పేర్కొంది.
ఎ) 1, 2 బి) 1, 2, 3 సి) 1, 3, 4 డి) పైవన్నీ

20. 'ది ఆర్గ్యుమెంటేటివ్ ఇండియన్' అనే డాక్యుమెంటరీని దర్శకుడు సుమన్ ఘోష్ ఎవరి జీవితంపై రూపొందించారు?
ఎ) ఏపీజే అబ్దుల్ కలాం బి) ప్రణబ్ ముఖర్జీ
సి) నరేంద్ర మోదీ డి) అమర్త్యసేన్

21. ఐక్య రాజ్య సమితి ఆర్థిక సామాజిక మండలి (ECOSOC) ఆధ్వర్యంలో సుస్థిరాభివృద్ధిపై 2017 జులైలో న్యూయార్క్‌లో నిర్వహించిన అత్యున్నత రాజకీయ వేదిక (హెచ్‌ఎల్‌పీఎఫ్) సమావేశంలో మన దేశం నుంచి పాల్గొన్న ఏకైక రాష్ట్రం ఏది?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) తమిళనాడు
సి) కర్ణాటక డి) కేరళ

మూగబోయిన బిగ్ బెన్



✪ దాదాపు రూ. 240 కోట్లతో చేపడుతున్న మరమ్మతులు, ఆధునికీకరణ పనుల కారణంగా లండన్‌లోని ప్రఖ్యాత గడియారం 'బిగ్‌బెన్' 2017 ఆగస్టు 21 న మూగబోయింది.

✪ వ్యవహారికంగా బిగ్‌బెన్, ది గ్రేట్ బెల్‌గా పిలుస్తున్నప్పటికీ అధికారికంగా దీన్ని ఎలిజబెత్ టవర్‌గా పేర్కొంటారు.

✪ 13 టన్నుల బరువుండే బిగ్‌బెన్ మళ్లీ 2021 లో మోగనుంది. బిగ్‌బెన్ రోజూ ప్రతి గంటకూ ఒక్కసారి చొప్పున మోగుతుంది. దీనిచుట్టూ ఉండే నాలుగు గంటలు ప్రతి 15 నిమిషాలకు ఒకసారి మోగుతాయి.

22. కింది అంశాల్లో సరైనవి ఏవి?
1) దేశంలో పెట్టుబడులు పెట్టడానికి అనువుగా ఉండే రాష్ట్రాలతో నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లైడ్ ఎకనామిక్ రిసెర్చ్ (ఎన్‌సీఏఈఆర్) రూపొందించిన జాబితాలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వరుసగా మూడు, అయిదు స్థానాల్లో నిలిచాయి.
2) ఈ జాబితాలో గుజరాత్ అగ్రస్థానంలో ఉంది.
3) దిల్లీ (2), హరియాణా (4), తమిళనాడు (6), కేరళ (7), మహారాష్ట్ర (8), కర్ణాటక (9), మధ్యప్రదేశ్ (10) తొలి 10 స్థానాల్లో నిలిచాయి.
4) 2016 జాబితాలో కూడా గుజరాత్, దిల్లీ తొలి రెండు స్థానాల్లోనే ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ నాలుగో స్థానంలో, తెలంగాణ 13 వ స్థానంలో ఉన్నాయి.
ఎ) 1, 2 బి) 1, 2, 3 సి) 1, 2, 4 డి) పైవన్నీ

23. కింది అంశాల్లో సరైనవి గుర్తించండి.
1) తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ 2017 ఆగస్టు 19 న భారతీయ ఆహార, వ్యవసాయ మండలి (ఐసీఎఫ్ఏ - ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్) నాయకత్వ పురస్కారానికి ఎంపికయ్యారు.
2) ప్రఖ్యాత వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్ నేతృత్వంలోని నిపుణుల కమిటీ విధాన నాయకత్వ విభాగం కింద కేసీఆర్‌ను పురస్కారానికి ఎంపిక చేసింది.
3) సెప్టెంబరు 5 న దిల్లీలోని తాజ్ ప్యాలెస్‌లో జరిగే ప్రపంచ వ్యవసాయ నాయకత్వ శిఖరాగ్ర సదస్సులో కేసీఆర్ ఈ పురస్కారాన్ని అందుకుంటారు. వ్యవసాయ గ్రామీణాభివృద్ధికి కృషి చేసిన వారికి 2008 నుంచి ఈ పురస్కారాన్ని ఐసీఎఫ్ఏ అందిస్తోంది.
4) తెలంగాణలో వివిధ పథకాల ద్వారా గ్రామీణ ప్రజలు, వ్యవసాయదారుల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు విశేష కృషి చేస్తున్నందుకు కేసీఆర్‌ను ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు మండలి ఛైర్మన్ ఎంజే ఖాన్ ప్రకటించారు.
ఎ) 1, 2 బి) 1, 2, 3
సి) 1, 3, 4 డి) పైవన్నీ

జవాబులు

1–ఎ	6–ఎ	11–డి	16–ఎ	21–ఎ
2–బి	7–ఎ	12–ఎ	17–సి	22–డి
3–డి	8–బి	13–డి	18–సి	23–డి.
4–సి	9–సి	14–ఎ	19–డి	
5–బి	10–బి	15–సి	20–డి	



కష్టాల్ని ఓర్చి పనిచేసినప్పుడే మనిషికి విజయం విలువ తెలుస్తుంది
– అబ్దుల్ కలాం

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Quarter = నాలుగో భాగం
- మలయజం = చందనం

చిలిపి ప్రశ్న


సముద్రము మధ్యలో ఏముంటుంది?

అది ఎవరు?



పైనున్న గణపతిని పోలిఉన్న దేవరు?

a



b



c





ఒకే ప్రశ్న



ఇప్పటి రెండు రూపాయల నాణెం బరువెంతో తెలుసా?

చెప్పుకోండి చూద్దాం

పక్కనున్న పెద్ద కథనం మొత్తం చదివితే ఇక్కడి ఖాళీల్ని పూరించొచ్చు. ఏ రూపాయి ఎక్కడ తయారైందో గుర్తించి గడుల్లో రాయండి.



1 ________



2 ________

ఎంతెంత గొప్పంట.. రూపాయి బిళ్లంట!

కొత్తక వింత పాతొక రోత అన్నది సామెత. అందుకే మొన్నొచ్చి తళతళ మెరిసిపోతున్న కొత్త 200 నోటును మనమంతా ఆసక్తిగా చూస్తున్నాం. అది చూసి రూపాయి బిళ్ల చిన్నబోయింది. 'ఇప్పుడిప్పుడు వచ్చిందని అంతా దాన్ని చిత్రంగా చూస్తున్నారు. మరి ఎప్పటి నుంచో ఉన్న మా నాణేల్ని మాత్రం ఎప్పుడూ పట్టించుకోరేం. అసలు పిల్లాడి చేతిలో అమ్మ ఒక్క నాణెం పెట్టిందంటే వాడి ముఖంలో ఆనందం చూడాలి. అసలదీ రూపాయి మజాకా' అంటూ దాని గొప్పలేవో తనే చెప్పడం ప్రారంభించింది.



మన దేశంలో ఐదు, పది వేల నోట్లూ ఉండేవి తెల్సా. ఎప్పుడంటే 1954–1978ల మధ్య.



గ్రాఫిక్: **పార్థు**

మా చరిత్ర ఎంతో ఘనమండీ!

- ప్రపంచంలో మొదటగా డబ్బు నాణేలు వాడిన వాళ్లలో భారతీయులూ ఒకరు. క్రీస్తు పూర్వం ఆరో శతాబ్దం నుంచీ ఇక్కడ మా గలగలున్నాయి.
- 1509-1529ల మధ్య శ్రీకృష్ణదేవరాయలు పాలనలో మా నాణేలన్నీ బంగారంతోనే తయారయ్యేవి. మౌర్యుల కాలంలో వెండి నాణేలే డబ్బులు.
- ఇప్పుడంటే మా విలువ తగ్గి పెద్ద నోట్ల వాడకం పెరిగిపోయిందిగానీ.... మీ తాతలు, ముత్తాతలూ అంతా మమ్మల్నే వాడేవాళ్లు. పైసలతోనే పళ్లూ, కూరగాయల్లాంటివీ కొనుక్కునేవాళ్లు. పైసా, రెండు, మూడు పైసల్లాంటి నాణేలు ఇప్పుడు మీలో ఎంత మందికి తెలుససలు? చూద్దామన్నా కనిపించవిప్పుడు.
- ఇప్పుడు మీరు చూస్తున్న మా నాణేలు 1950 తర్వాత తయారైనవే. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్బీఐ) మమ్మల్ని తయారు చేయిస్తుంది.
- మేమంతా ఓ రకమైన ఉక్కు, నికెల్ లోహాలతో తయారవుతున్నాం.

మా పుట్టుక ఇక్కడేనండీ!

మేమూ, మా అన్నలూ ఎక్కడ నుంచి పుట్టుకొస్తామో తెలుసా? హైదరాబాద్, ముంబయి, కోల్‌కతా, ఉత్తర్‌ప్రదేశ్‌లోని నోయిడాల నుంచి. అక్కడి ప్రభుత్వ తయారీ కేంద్రాల్లో తయారవుతాం.

మేం ఎక్కడ తయారయ్యామన్న దాన్ని మీరు చిటికెలో చెప్పేయొచ్చు. నాణెంపై ఎప్పుడు తయారైందో తెలిసేలా సంవత్సరం సంఖ్య ఉంటుంది కదా. దానికి కిందవైపు చూడండి. అక్కడ గుండ్రటి చుక్క ఉంటే నోయిడా, నక్షత్రం ఉంటే హైదరాబాద్, డైమండ్ ఉంటే ముంబయి, ఏ గుర్తూ లేకపోతే కోల్‌కతాలో తయారయినట్లు అర్థమన్నమాట.

ఆశ్చర్యపోతారండీ!

- ఇంతకీ మా తయారీకి ఎంత ఖర్చవుతుందో తెలుసా? మా పెద్దన్న పది నాణెం తయారీకి ఆరు రూపాయలకు పైగా ఖర్చు పెట్టాల్సిందే.
- మా చిన్నన్న ఐదు రూపాయల నాణేన్ని చూసుంటారు. ఆ మధ్య ఓసారి దీన్ని బంగ్లాదేశ్ వాళ్లు స్మగ్లింగే చేసేసుకున్నారు. ఎందుకనుకుంటున్నారు. గడ్డం గీసుకునే బ్లేడ్ల తయారికి. దిట్టంగా ఉండే ఒక ఐదు బిళ్లని కరిగిస్తే ఆరు బ్లేడ్‌లు తయారవుతాయట. వాటిని రెండు రూపాయలకొకటి చొప్పున అమ్మేసేవారు. అంటే ఐదు బిళ్లని కరిగించి 12 రూపాయల విలువైన బ్లేడ్‌లను అమ్మేసేవారన్నమాట. తర్వాత ఈ విషయం మన ప్రభుత్వానికి తెలిసి వీటిని అక్రమ రవాణాని నిలిపేసిందిలేండి.

నవ్వుల జల్లులు!

టీచర్: రాముా! పులికీ, కోడికీ తేడా ఏంటో చెప్పు?

రాము: పులి క్రూర జంతువు, కోడి కూర జంతువు టీచర్!



టీచర్: ఒక భోజనం ప్లేటు 100 రూపాయలైతే రెండు భోజనాలు ఎంతవుతాయిరా?

కిట్టు: రెండు ప్లేట్లే రెండొందలవుతాయి. భోజనంతో కలిపైతే చాలానే ఎక్కువ అవుతాయేమో టీచర్!

- తోట తిరుపతిరావు, విశాఖపట్నం

సుడోకు

5	3				4			
		4	1					
1			9		6		8	3
9	7		3	2		6		
				4				
		3		6	9		7	2
3	5		6		7			4
					2	7		
			8				3	1

ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డు, నిలువు వరుసల్లోనూ, 3X3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.

అపాయంలో ఉపాయం!

కథ

ఒక చెరువులో ఒకే ఒక్క మొసలి ఉండేది. దానికి అహంకారం ఎక్కువ. అది చేపలతో తానే రాజుగా ప్రకటించుకుంది. చేపలు మొసలికి భయపడి అంగీకరించి, తమను కాపాడే బాధ్యత కూడా రాజుగారిదేనని మొసలితో అన్నాయి. మొసలి అందుకు అంగీకరించింది.

ఒక రోజు ఆకాశం నుంచి వచ్చిన కొంగ నీటిపైనున్న ఒక చేపను తన్నుకుపోయింది. అప్పుడు మిగతా చేపలు మొసలిని తప్పు పట్టాయి. మొసలికి కోపం వచ్చి 'మీకు ఇష్టం లేకపోతే ఈ చెరువు విడిచి, భూమిపైకి వెళ్లిపొండి' అని అంది. చేపలు మారుమాట్లాడకుండా కుక్కిన పేనుల్లా ఉండిపోయాయి. భూమిపైకి వెళ్తే అవి బతకవు గదా!

అప్పుడు చేపల్లోని ఒక తెలివిగల చేప మొసలితోనే కొంగల పని పట్టాలనుకుంది. దాని దగ్గరకు వెళ్లి 'మొసలి మామా! నీవు మమ్మల్ని కాపాడాలి. నీవు నీటికి రాజువు. కాబట్టి మాకు కూడా నీవే రాజువు. అంటే నీవే మా దిక్కు. మాకు నీవు దేవునితో సమానం' అని అంది.

మొసలి పరమానందం చెందింది. ఆ చేపతో 'నేనేం చెయ్యాలి. ఆ కొంగపై నుంచి ఎగిరివచ్చి చేపను తన్నుకుపోయింది. నీటిలో అడుగుపెట్టనీ దాని సంగతి చెబుతా' అని అంది.



అప్పుడు మేధావి చేప 'మొసలి మామా! నీవు పైకి నీ ముఖం కొద్దిగా కనిపించేటట్లు ఉండి చేపలా నటించు, ఆ కొంగ రాగానే దాన్ని నీ నోటితో లాగు' అంటూ సలహా ఇచ్చింది.

కొద్దిసేపటికే పైన ఎగురుతూ వచ్చిన కొంగ మొసలిని చేపగా భ్రమించి, నీటిపైన కనబడి, కనబడనట్లున్న మొసలిని తన ముక్కుతో అందుకోబోయింది. అదే అదనుగా మొసలి దాన్ని నోటితో పట్టి లాగి చంపేసింది. ఇది గమనించిన మిగతా కొంగలు తుర్రుమన్నాయి. చేపలు ఆనందపడ్డాయి. తెలివిగల చేప ఉపాయంతో చేపలకు కొంగ బాధ తప్పి హాయిగా జీవించాయి.

- సంగనబట్ల రామకిష్టయ్య

జవాబులు: **ఒకే ప్రశ్న:** 5.62 గ్రాములు

చిలిపి ప్రశ్న: 'ముద్ర'

చెప్పుకోండి చూద్దాం: 1. నోయిడా 2. ముంబయి

అది ఎవరు: a

సుడోకు

5	3	8	2	7	4	9	1	6
6	9	4	1	8	3	5	2	7
1	2	7	9	5	6	4	8	3
9	7	5	3	2	1	6	4	8
2	6	1	7	4	8	3	5	9
4	8	3	5	6	9	1	7	2
3	5	2	6	1	7	8	9	4
8	1	9	4	3	2	7	6	5
7	4	6	8	9	5	2	3	1



మద్దుల చెరువులో మత్తడి పారుతున్న దృశ్యం

కోరుట్లలో చెరువులకు జల కళ

కోరుట్ల, న్యూస్‌టుడే: కోరుట్లలో శుక్రవారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి చెరువులు జల కళ సంతరించుకున్నాయి. కొన్నాళ్లుగా పట్టణంలోని తాళ్ల చెరవు, పాలమాకుల చెరవు, ఫుల్‌వాగు వట్టిపోవడంతో నీటి ఎద్దడి ఏర్పడింది. రికార్డు స్థాయిలో 14.6 మి.మీ. వర్షం కురవడంతో పట్టణంలోని తాళ్ల చెరువు, ముద్దల చెరువు, ఫుల్‌వాగు నీటితో నిండిపోయాయి. ఫుల్‌వాగు పరీవాహక ప్రాంతం నీటితో నిండుకుండలా కనిపిస్తోంది. మద్దుల చెరువు మత్తడి పారుతోంది. ఆదర్శనగర్, గోవిందగిరినగర్, బిలాల్‌పుర, రథాలపంపు, ఆనంద్‌నగర్ శివారు ప్రాంతాల్లో నీరు నిలిచిపోయింది. ఆయా ప్రాంతాలు, నాలాల వద్ద నీళ్లు వెళ్లేలా మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు చర్యలు చేపట్టారు. భీమునిదుబ్బ, శివారు ప్రాంతాల్లో నీటి ఎద్దడి తొలగిపోయింది.

వృద్ధుడి ఆత్మహత్య

వీణవంక, న్యూస్‌టుడే: వీణవంక మండలం ఎలబాక గ్రామానికి చెందిన నల్ల ఆగవరెడ్డి(82) అనే వృద్ధుడు వ్యవసాయ బావిలో పడి ఆత్మహత్యకు పాల్పడ్డట్లు గ్రామస్థులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. ఎలబాక గ్రామానికి చెందిన ఆగవరెడ్డి ఆదివారం సాయంత్రం అదే గ్రామానికి చెందిన జూనుతుల మల్లారెడ్డికి చెందిన వ్యవసాయ బావిలో పడి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. పోలీసులకు సమాచారం అందించగా ఎస్సై దామోదర్‌రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించారు. మృతుడికి ముగ్గురు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. ఆయన ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు. మృతుని కుటుంబీకులు ఫిర్యాదు చేయలేదని, విచారణ జరుపుతున్నట్లు ఎస్సై దామోదర్‌రెడ్డి తెలిపారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: మానసిక ఒత్తిడి తగ్గడానికి సోమవారం చేయాల్సిన దానాలు? ధూమ్ర వర్ణ గణపతిని పూజిస్తే వాస్తుదోషాలు పోతాయా? 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: బలరామకృష్ణులు (రాజశేఖర్, రమ్యకృష్ణ).

మధ్యాహ్నం

12-00: స్పెషల్ అభి'రుచి': ఘుమఘుమలు 'టమేటో పలావు', మీచేతివంట 'బజ్జీమిర్చికూర', 'వంకాయపల్లీకుర్మా', జస్ట్ ఎమినిట్ 'మిరియాలగారెలు' తయారు చేసే విధానం. ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00:వసంతం(డైలీ సీరియల్), 04-30: ఢీ 10 (రిపీట్), 06-00: శ్రీభాగవతం (భక్తిరసాత్మక దృశ్యకావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతి చినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఆలీతో సరదాగా: నటి సితార, నటుడు రాజారవీంద్రలతో.., 10-30: సినీవారం: (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం 12:00జబర్దస్త్ రిమిక్స్

01:00 మైకేల్ మదన్ కామరాజు రిపీట్

01:15 ది బ్రేకప్ కన్సల్టంట్ రిపీట్

01:30 పటాస్ రిపీట్

02:00 అల్లరే అల్లరి రిపీట్

02:30 సరదాగా కాసేపు రిపీట్

03:00 తారక్ మామా అయ్యో రామ రిపీట్

03:30 హంగామా రిపీట్

సాయంత్రం

04:30 నా షో నా ఇష్టం

05:00 జిల్ జిల్ జిగా

06:00 అమృతం రిపీట్

06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి

07:30 తారక్ మామా అయ్యోరామ

08:00 ఈ-జంక్షన్

09:00 పటాస్

09:30 అల్లరే అల్లరి

10:00 సరదాగా కాసేపు

10:30 నా షో నా ఇష్టం రిపీట్

11:00 పటాస్ రిపీట్

11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ. 6:00, సా. 6.00, రా. 11.00)

★ డా.ఈటీవీ – (ఉ. 6:30, 11:00, మ. 3:30, సా. 7:30)

★ యోగమంత్ర (ఉ. 7:00, సా .5:30, రా. 11:30)

★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)

★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)

★ హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)

★ ఆరోగ్యమస్తు (ఉ. 9:00, మ. 03:00, సా. 4:00, రా. 9:00)

★ ఆయుష్ (ఉ. 9:30)

★ లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (ఉ. 10:00)

★ అందరికి ఆరోగ్యం (ఉ .10:30)

★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)

★ హెల్దీ డయాబెటిక్ - (మ. 1:30)

★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (మ. 2:00, రా. 7:00)

★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (మ. 2:30, రా. 9:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: మాయా మోహిని (నరసింహరాజు, స్మిత), 10-00: మార్నింగ్ షో: మాయదారి మరిది (సుమన్, మహాలక్ష్మి), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: అల్లుడుగారు (మోహన్‌బాబు, శోభన), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: కడపరెడ్డెమ్మ (శారద), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: సతీసావిత్రి (ఏఎన్నార్, ఎస్. వరలక్ష్మి), 10-00: సెకండ్‌షో: బంగారుకాపురం (కృష్ణ, జయప్రద).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - స్పినాచ్ బేసిల్ క్రీప్స్ & సొరకాయ తెలగపిండి రైస్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – ష్రింప్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ అండ్ చికెన్ పాస్తా సలాడ్, ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు – తమిళ్ మసాలా వడ & గుమ్మడిపండు లడ్డు, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – బనానా చీజ్ పొర్రిడ్జ్, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ (డయాబెటిక్ రెసిపీ) – గ్రీన్ స్మూతీ, ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్" - అటుకుల ఉప్మా & ఆలూ చిప్స్, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా (తమిళనాడు క్యూసైన్) - కారమణి సుండల్ ఊతప్పం, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – షెజ్వాన్ టోఫు పరోటా, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - ఆపిల్ స్వీట్ బూందీ, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - అవకాడో ఓట్స్ ఛాట్, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (మెక్సికన్ స్పెషల్) – మెక్సికన్ ఫ్రైడ్ ఫిష్ & మెక్సికన్ చికెన్ బురిటో, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - పైనాపిల్ రసం, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ – యాపిల్ క్రంబుల్స్ కేక్ & స్పెషల్ ఎగ్ నూడిల్స్, మ.2.15, రా.10.30: ఛెఫ్స్ స్పెషల్ – చిల్లి గార్లిక్ పొటాటోస్, మ.2.30: చోటా షెఫ్ – ఎగ్ సలాడ్, మ.3.30: అతిథి – మీ ఇంటింటి నేస్తం, మ.5.15: స్నాక్స్ - బొబ్బర్ల కుడుములు.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360౦, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతీ, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360౦ 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: సిద్ధి వినాయక ఆలయం, ఆస్టిన్ అమెరికా 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360౦ 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360౦, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతీ!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360౦ 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ గణపతి పంచాయతన మందిరం, సాంగ్లీ, మహారాష్ట్ర, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360౦ 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం,10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 28-08-2017

SVBC: **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణు సహస్రనామ స్తోత్రం, 07-30 శ్రీవారిసేవలు (తోమాలసేవ), 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయే - శివుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 పంచారామాలు, 03-30 విష్ణుపురాణం, **సాయంత్రం:** 04-30 క్షేత్ర దర్శిని, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + శివపంచాక్షరి + లింగాష్టకం, 08-00 భక్తిచైతన్యం, 08-30 ధర్మసోపానాలు - శ్రీ చాగంటి, 09-00 ఆలయ దర్శనం - మహారాష్ట్ర, 09-30 దేవిసప్తసతి - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనికపర్వం.

భక్తి TV: **ఉదయం:** 06-00 శ్రీ శివ సహస్రం, 06-30 నమకంచమకం, 07-00 అర్చన, 07-30 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 08-00 గణపతి దర్శనం, 08-30 జై..జై గణేశా (లైవ్), 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 గణపతి దర్శనం, 05-00 శివస్తోత్రం, 05-30 శ్రీశివసహస్రం, 06-00 నమకంచమకం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 జై..జై గణేశా (లైవ్), 08-30 రామాయణ తరంగిణి, 09-00 మహాగణపతిం, 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

జీ తెలుగు: **ఉదయం:** 07-30 ఓంకారం, 08-00 సినిమా: బుజ్జిగాడు, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్‌రష్, 01-00 బతుకు జట్కాబండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: బలుపు.

మా: **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: ఇంట్లో ఇల్లాలు వంటింట్లో ప్రియురాలు, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమపువ్వు, 01-30 బిగ్‌బాస్, 02-30 బిగ్‌బాస్ రిపీట్, **సాయంత్రం:** 04-00 బిగ్‌బాస్ రిపీట్, 05-30 ఓకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్‌బాస్, 10-30 బిగ్‌బాస్ రిపీట్.

జెమిని: **ఉదయం:** 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: జానకి వెడ్స్ శ్రీరామ్, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావు (రిపీట్) 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: జేమ్స్ బాండ్, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వునాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 సినిమా: నువ్వొస్తానంటే నేనొద్దంటానా.

HBO: **ఉదయం:** 06-00 జోనా హెక్స్, 07-03 స్పై కిడ్స్2: ఐలాండ్ ఆఫ్ లాస్ట్ డ్రీమ్స్, 08-55 చార్లీ అండ్ ది చాకొలెట్ ఫ్యాక్టరీ, 10-52 ది డార్క్‌నైట్, **మధ్యాహ్నం:** 01-23 ఐరన్ మ్యాన్ 3, 3-13 డీప్ బ్లూ సీ, **సాయంత్రం:** 05-00 ది ఎకౌంటెంట్, 06-56 జాక్ ది జియంట్ స్లేయర్, **రాత్రి:** 9-00 షావొలిన్ సాకర్, 10-49 ది హ్యాంగ్ ఓవర్ పార్ట్ 2.

పత్తిలో గులాబి రంగు పురుగు నివారణ

ప్రస్తుతం పత్తి 50నుంచి 65రోజుల దశలో ఉంది. కొన్ని జిల్లాల్లో అక్కడక్కడ గులాబి రంగు పురుగు (రెక్కల పురుగు) ఉనికిని గమనించటం జరిగింది. ఈ పురుగు గత రెండు సంవత్సరాలుగా బీటీ పత్తినికూడా ఆశించి నష్టపరుస్తోంది. కాబట్టి ఈ పురుగు ఉధృతిని తెలుసుకొని సమగ్ర సస్య రక్షణ చర్యలు చేపట్టి పురుగులను నివారించాల్సిన అవసరం ఉందని ఖమ్మం డాట్‌సెంటర్ సమన్వయకర్త డాక్టర్ ఆర్.శ్రీనివాసరావు తెలిపారు.



పత్తిని ఆశించిన గులాబి రంగు పురుగులు

గులాబిరంగు పురుగు: తల్లి పురుగులు లేత ఆకుల అడుగు భాగాన, లేత కొమ్మల పైన, పూమొగ్గల పైన, లేత కాయల పైన, రక్షక పత్రాల పైన గుడ్లను గుంపులుగా లేదా విడివిడిగా పెడతాయి. ఈ గుడ్ల నుంచి బయటకు వచ్చిన కంటికి కనిపించని చిన్న లార్వాలు పూమొగ్గ లోనికి తొలుచుకుపోయి లోపల పదార్థం తిని వాటిని గుడ్డిపూలుగా మార్చుతాయి. పురుగు కాయ లోనే ఉండి గింజలను తినటం ద్వారా దూది రంగు, నాణ్యత పూర్తిగా దెబ్బ తింటాయి. పురుగు లార్వా దశ మొత్తం కాయ లోనే గడపటం వల్ల కాయ పగిలిన తర్వాత మాత్రమే నష్టాన్ని గుర్తించగలం. ఈ పురుగు నష్టాన్ని గుర్తించటానికి పొలం లోని గుడ్డి పూలను, కాయలను తెరిచి లోపలి భాగాన్ని చూస్తే లోపల గులాబిరంగు గొంగళి పురుగును గమనించవచ్చు.

చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులు: పత్తి విత్తిన 45 రోజుల నుంచి గులాబి రంగు పురుగు ఉనికిని గమనించటానికి ఎకరాకు 4-5 లింగాకర్షక బుట్టలను అమర్చి బుట్టలో వరుసగా మూడు రోజులు 7-8 తల్లి రెక్కల పురుగులు పడటం గమనించితే లేదా 10 శాతం గుడ్డిపూలు గమనిస్తే వెంటనే సస్యరక్షణ చర్యలు చేపట్టాలి. ఎకరాకు 8 లింగాకర్షణ బుట్టలు పెట్టుకుంటే పురుగుల ఉధృతిని నియంత్రించవచ్చు. పురుగు నష్టపరిమితి స్థాయి దాటిన వెంటనే 5 మి.లీ. వేపనూనె లీటరు నీటికి కలిపి పిచికారీ చెయ్యాలి. అవసరమయితే క్వినాల్‌ఫాస్ 2 మి.లీ. లేదా థయోడికార్బ్ 1.5 గ్రా. లేదా ప్రొఫెనోఫాస్ 2 మి.లీ. లేదా క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. లీటరు నీటికి చొప్పున కలిపి పైరుపై పిచికారీ చేయాలి. పంట కాలంలో ఒకటి రెండుసార్లు మాత్రమే సింథటిక్ పైరిత్రాయిడ్స్ మందులైన సైఫర్‌మెత్రిన్ 25 శాతం 1 మి.లీ లేదా లామ్డాసైహాలోత్రిన్ 5 శాతం 1 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారీ చెయ్యాలి. పంట మార్పిడి పద్ధతిని ప్రతి రెండు మూడేళ్లకోసారి విధిగా పాటించాలి. తక్కువ కాలపరిమితి గల రకాలను ఎంపిక చేసుకొని సకాలంలో విత్తుకోవటం ద్వారా గులాబిరంగు పురుగు ఉధృతిని తగ్గించుకోవచ్చు. పత్తి పంట దగ్గర్లో బెండ పంట లేకుండా చూసుకోవాలి. గట్ల మీద, చుట్టూ కలుపు మొక్కలు లేకుండా తీసెయ్యాలి. నీటి వసతి ఉన్నప్పటికీ పత్తిని ఏడు నెలలకు మించి సాగు పొడిగించ కూడదు. నీటి వసతి ఉన్న చోట రెండో పంటగా ఇతర ఆరుతడి పంటలను సాగు చేయటం ఉత్తమం. పత్తి మోళ్లను చేలో నిల్వ చేయకూడదు.

–న్యూస్‌టుడే, ఖమ్మం (వ్యవసాయం)

అపరాలలో పల్లాకు తెగులు

ఖరీఫ్‌లో ప్రస్తుతం అపరాల పంట పూతదశలో ఉంది. ఈ సమయంలో అధిక ఉష్ణోగ్రత, వర్షభావ పరిస్థితుల వలన పెసర పంటను రసంపీల్చే తెల్లదోమ ఆశించిందని, ఈ పురుగుల వలన అక్కడక్కడ పల్లాకు తెగులు కనిపిస్తుంది.



పల్లాకు తెగులు సోకిన పైరు

తెల్లదోమ: తల్లి, పిల్ల పురుగులు ఆకులు అడుగు భాగాన చేరి రసం పీల్చడం వలన మొక్క ఎదుగుదల తగ్గిపోతుంది. ఇది మొక్క తొలిదశలో అధిక నష్టం కలుగచేస్తాయి. ఈ తెల్లదోమ పల్లాకు తెగులు వ్యాప్తిలో కీలకపాత్ర పోషిస్తాయి. దీని వలన మొక్కల ఆకులు పసుపురంగుకు మారి, ఎదుగుదల లేక పూత, కాత మందగిస్తుంది. పొలమంతా పసుపు రంగుకు మారుతుంది.

నివారణ: పల్లాకు తెగులు సోకిన మొక్కలను పీకి పొలం బయటికి చేర్చి తగులబెట్టడం ద్వారా ఈ తెగులు వ్యాప్తిని అరికట్టవచ్చు. పసుపు రంగు జిగురు డబ్బాలను పొలంలో ఉంచి పురుగు ఉధృతి గమనించి తగిన చర్యలు చేపట్టాలి. పురుగు తక్కువ స్థాయిలో ఉన్నప్పుడు వేప కషాయం 5 శాతం ద్రావణం పిచికారి చేయాలి. పురుగు ఉధృతి అధికంగా ఉన్నపుడు 300 మి.లీ. క్వినాల్‌ఫాస్ లేదా 400 మి.లీ. ట్రైజోఫాస్ 200 లీటర్ల నీటికి కలిపి ఎకరా విస్తీర్ణంలో పిచికారి చేయాలి. పొలంలోనూ గట్ల పైన కలుపు లేకుండా చూడాలి. మెట్ట పెసరలో నేల తేమ తగ్గిన వెంటనే అంతరకృషి చేయాలి.

పాయింట్లు పడతాయ్.. జాగ్రత్త!



శిరస్త్రాణం లేకుండా వాహన చోదకం

- చోదకులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సిందే
- 12 పాయింట్లు దాటితే లైసెన్సు నిలిపివేత
- కమిషనరేట్ పరిధిలో త్వరలో రాజధాని తరహా విధానం

న్యూస్‌టుడే, జ్యోతినగర్

రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో వాహనదారులు ఇకపై జాగ్రత్తగా నడపాల్సి ఉంటుంది. ట్రాఫిక్ నిబంధనలు ఏ మాత్రం ఉల్లంఘించినా పోలీసులు కఠిన చర్యలు తీసుకోనున్నారు. శిరస్త్రాణం ధరించకున్నా, రహదారి నిబంధనలు పాటించకున్నా ఇకపై చోదకుడి ఖాతాలో ఉల్లంఘన కింద జరిమానా పాయింట్లు పడనున్నాయి. పూర్తి సాంకేతిక సహకారంతో ఈ విధానం అమలు చేయనున్నారు.

ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడే వారికి జరిమానా పాయింట్లు విధించే ప్రక్రియ రాష్ట్ర వ్యాప్తంగా త్వరలో అమలు కానుంది. ఈ విధానంలో పూర్తిగా కంప్యూటర్, సాఫ్ట్‌వేర్, సర్వర్ ఆధారంగా, సాంకేతిక పరిజ్ఞానం వినియోగించుకోనున్నారు. ఎలాంటి పొరపాట్లు, అవకతవకలకు ఆస్కారం లేకుండా ట్రాఫిక్, ఆర్టీఏ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. రవాణా శాఖ కొత్త నిబంధనలపై నంబరు 45-ఎ(1) నుంచి 45-ఎ(6) వరకు ఈ ఏడాది ఏప్రిల్ 24న ఉత్తర్వులు విడుదల చేసింది. రెండేళ్లలో 12 పాయింట్లు దాటిన వాహన చోదకుని లైసెన్సును ఏడాది పాటు నిలిపి వేయనున్నట్లు అందులో పేర్కొంది.

రెండేళ్ల గడువు

జరిమానా పాయింట్లకు రెండేళ్ల కాలాన్ని గడువుగా నిర్దేశించారు. 24 నెలలను బేరీజు వేసుకుని పాయింట్లు లెక్కిస్తారు. ఈ కాలంలో 12 పాయింట్లకు చేరితే డ్రైవింగ్ లైసెన్స్ ఏడాది పాటు రద్దవుతుంది. మళ్లీ కొత్త లెక్కింపు ప్రారంభమవుతుంది. మళ్లీ 24 నెలల్లో 12 పాయింట్లు వస్తే రెండేళ్ల పాటు, మరోసారి పునరావృతమైతే మూడేళ్లపాటు లైసెన్స్ రద్దు చేస్తారు. ఈ ప్రక్రియ మొత్తం ఆటోమేటిక్‌గా జరుగుతుంది. ఇక లర్నింగ్ లైసెన్స్ మాత్రమే పొందిన వారికి ఈ పాయింట్లు 5 వస్తే లైసెన్స్ రద్దవుతుంది.

ఉపశమన మార్గం

వచ్చిన పాయింట్లను తగ్గించుకునేందుకు ఉపశమన మార్గాన్ని కూడా పొందుపరిచారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థల్లో రహదారి నిబంధనలు, ప్రమాదాల నివారణ అంశాలపై నిర్వహించే తరగతులకు హాజరైతే అప్పటివరకు వారి ఖాతాలో ఉన్న పాయింట్ల నుంచి మూడు తగ్గిస్తారు. 24 నెలల కాలంలో రెండు సార్లు మాత్రమే ఇలాంటి ఆస్కారం ఉంది. నిర్ణీత కాలంలో పరిమితికి మించి జరిమానా పాయింట్లు పొందిన వాహన చోదకుడి డ్రైవింగ్ లైసెన్సును పోలీసు విభాగం సిఫార్సుల ఆధారంగా ఆర్టీఏ విభాగం నుంచి రద్దవుతాయి.





ట్రాఫిక్ చిహ్నాలు

చోదకుడి ఖాతాలో నమోదు

దేశంలోనే మొదటిసారిగా ప్రాథమికంగా హైదరాబాద్‌లో ఆగస్టు 1 నుంచి కొత్త నిబంధనలు అమలులోకి వచ్చాయి. వాహనదారుల్లో క్రమశిక్షణ పెంపొందించేందుకు ఈ విధానం అమలు చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ విధానాన్ని త్వరలో ప్రవేశపెట్టనున్నారు. రామగుండం పోలీసు కమిషనరేట్ పరిధిలో కూడా త్వరలో అమలు చేయనున్నట్లు పోలీసు అధికారులు తెలిపారు. ఉల్లంఘన పాయింట్ల విధానం వాహన చోదకుడి డ్రైవింగ్ లైసెన్స్ ఆధారంగా జరుగుతుంది. పోలీసులు పట్టుకున్న సమయంలో లైసెన్స్ నెంబరును సేకరించి ఈ పాయింట్లు నమోదు చేస్తారు. జరిమానా పాయింట్లు పడిన ప్రతిసారీ చరవాణికి సంక్షిప్త సందేశంతో సమాచారం వచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఉల్లంఘన కింద జరిమానా చలానా రూపంలో విధించినా, వాటి లెక్కన పాయింట్లు కూడా వాహన చోదకునికి నమోదవుతాయి. భవిష్యత్తులో ఈ విధానంలో పలు మార్పులు చేసి వాహన యజమానికీ పాయింట్లు విధించే అవకాశాలున్నాయి. ఈ క్రమంలో వాహనాల్ని అమ్మిన ప్రతి ఒక్కరూ రిజిస్ట్రేషన్ మారేలా చూసుకోవాలి.

ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

- పి.రంగారావు, మోటారు వాహనాల తనిఖీ అధికారి



కమిషనర్ ఆదేశాల మేరకు త్వరలోనే కమిషనరేట్ పరిధిలో జరిమానా పాయింట్ల విధానం రానుంది. 24 నెలల్లో 12 పాయింట్లు దాటితే ఆటోమేటిక్‌గా లైసెన్స్ ఏడాదిపాటు పని చేయదు. మద్యం తాగి వాహనాలు నడిపే వారికి ఎక్కువ పాయింట్లు జమ అవుతాయి. జరిమానాతోపాటు ఆన్‌లైన్‌లో పాయింట్లు కూడా నమోదవుతాయి. తప్పకుండా శిరస్త్రాణం ధరించాలి. వాహనాలు విక్రయించిన వారు తప్పకుండా కొనుగోలు చేసిన వారికి పత్రాలు మార్పిడి చేయించాలి.



ఆటోలో ముందు సీటులో కూర్చుని ప్రయాణిస్తున్న దృశ్యం

ఉల్లంఘన పాయింట్లు ఇలా..

ఉల్లంఘన	పాయింట్లు
ఆటో డ్రైవర్ సీటులో అదనంగా ప్రయాణికులను ఎక్కించుకుంటే	1
సరకు రవాణా వాహనాల్లో ప్రయాణికులను తరలిస్తే	2
నిర్దేశిత వేగాన్ని మించి వెళితే	2
నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేసి ఎదుటి వారి మృతికి కారణమైతే	5
సరైన బీమా పత్రం లేకుండా వాహనం నడిపితే	2
అనుమతి పత్రం లేకుండా ప్రమాదకర వస్తువులు తరలిస్తే	2
ఎదుటి వారి భద్రతకు ప్రమాదం వాటిల్లేలా/గాయపడేలా నడిపితే	2
వాహనం నడుపుతూ గొలుసు చోరీ, దోపిడీలకు పాల్పడితే	5
మద్యం తాగి ద్విచక్రవాహనం నడిపితే	3
మద్యం తాగి ఆటో/బస్సులు నడిపితే	5
మద్యం తాగి నాలుగు చక్రాల వాహనం/లారీ/సరుకు రవాణా వాహనం నడిపితే	4
దూకుడుగా డ్రైవింగ్/సెల్ ఫోన్ డ్రైవింగ్/సిగ్నల్ జంపింగ్	2
రాంగ్ రూట్‌లో వాహనం నడిపితే	2
శిరస్త్రాణం/సీట్‌బెల్ట్ లేకుండా వాహనం నడిపితే	2

ప్రమాదాల నివారణకు లఘుచిత్రం



ప్రమాద దృశ్యాలను చిత్రీకరిస్తున్న దృశ్యం

పెద్దపల్లిపట్టణం, న్యూస్‌టుడే: రక్తదానం, అవయవ దానంపై యువతకు అవగాహన కల్పించేందుకు పెద్దపల్లి బ్లెడ్ డోనర్స్ సభ్యులు నిర్వహించిన షార్ట్‌ఫిలీం చిత్రీకరణ అందరినీ ఆకట్టుకుంది. ప్రమాదాలు సంభవించిన సమయంలో తీసుకోవాల్సిన చర్యలు, క్షతగాత్రుల పట్ల వ్యవహరించాల్సిన సేవాభావంపై పలు అంశాలను చిత్రీకరించారు. ఈ సందర్భంగా ఆదివారం పెద్దపల్లి మండలం పెద్దబొంకూర్ గ్రామంలో చిరంజీవి యువత జిల్లా అధ్యక్షుడు చొప్పరి సంపత్ షార్ట్ ఫిలీం చిత్రీకరణను ప్రారంభించారు. రోడ్డు ప్రమాదాల బారినపడ్డ వారికి రక్తదానం చేయడం, అవసరమైతే అవయవదానం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యతను ఈ చిత్రం తెలియజేస్తుందని సినిమా చిత్రీకరణ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో నిర్వాహకులు సాగర్, సతీశ్, నరేశ్, శ్రీకాంత్, అరున్, తరుణ్, విక్రం, అజయ్, ప్రణయ్‌లు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి

పెద్దపల్లి కలెక్టరేట్: ఉపాధ్యాయ సమస్యల పరిష్కరించడంలో ముందుంటున్నామని పీఆర్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెన్నకేశవరెడ్డి పేర్కొన్నారు. సెప్టెంబర్ 1న నిర్వహించనున్న సీపీఎస్ రద్దులో భాగస్వాములుకావాలని పిలుపునిచ్చారు. స్థానిక ట్రినిటి డిగ్రీ కళశాలలో ఆదివారం నిర్వహించిన జిల్లా సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీపీఎస్ రద్దుపై గత ఏడాది జంతర్‌మంతర్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపట్టి తమ గళాన్ని వినిపించినట్లు వెల్లడించారు. ఉపాధ్యాయ, ఉద్యోగుల భవిష్యత్తుకు విఘాతం కల్గించే సీపీఎస్ రద్దుపై విరామ సమయంలో నల్ల బ్యాడ్జిలతో నిరసన చేపట్టాలని సూచించారు. రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులకు పీఆర్టీయూ ఆధ్వర్యంలో కల్పించిన సౌకర్యాలను వివరించారు. పత్రిక ప్రధాన సంపాదకుడు సత్యనారాయణ పాల్గొని ఉపాధ్యాయ కోసం తీసుకువచ్చిన పలు ఉత్తర్వులను సభలో తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎం. నారాయణ, శ్రీనివాస్, రవినందన్‌రావు, కరీంనగర్, రంగారెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.